వెబ్, డిజిటల్ & ప్రింటింగ్ న్యూస్ పేపర్

THE MOST Sensational TELUGU DAILY IN TELUGU STATES

www.kakatiyadaily@gmail.com



ఎడిటర్
ఇన్ చీఫ్
బెనర్జీనాథ్ చౌదరి

POSTAL REGD.NO.AP/VJ/GTR/58/2005

RNI.REGD.No.APTEL/2003/14530

"ప్రజాపక్షం- ప్రత్యక్షర సాక్ష్యం"

Estd: 2003

కాకతీయ®

దినపత్రిక

03-10-2026 మంగళవారం గుంటూరు రూ - 1-00 పేజీలు : 8 సంపుటి - 23 సంచిక - 176

Epaper: kakatiyadaily.com | facebook: Kakatiya Daily | twitter.com: kakatiya | instragram.com : Kakatiya Daily

Editor in Chief
Benarji Naddh
7729995277, 9989320577

Published From : GUNTUR, KHAMMAM, ANANTAPUR & KAKINADA

Legal affairs
All Legal Affairs About kakatiya Should be filed in Guntur Courts only

కాకతీయ ఈ పేపర్ కొరకు kakatiyadaily.com లాగిన్ అవ్వండి.. 7729995277 వాట్సప్‌కు జాయిన్ అవ్వండి..

ఎన్నికల సంఘం అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణం: జగన్



రాష్ట్ర ఎన్నికల సంఘం ముఖ్యమంత్రి చంద్రబాబుకు తొత్తుగా మారిందని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌లో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన అక్రమాలే ఇందుకు నిదర్శనమని ఆయన 'ఎక్స్' వేదికగా విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన వ్యవస్థే అధికార పార్టీకి కొమ్ముకాయడం దారుణమని ఆయన మండిపడ్డారు. పులివెందులలో 80 పోలింగ్ బూత్‌లకు గాను 70 చోట్ల తమ పార్టీ ఏజెంట్లను టీడీపీ గూండాలు అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. పోలీసుల సహకారంతోనే బయట ప్రాంతాల నుంచి వచ్చిన వారు దాడులకు పాల్పడి, తమ ఏజెంట్లను బూత్‌ల నుంచి బయటకు లాగేశారని తెలిపారు. ఓటర్ల స్లిప్పులు లాక్కొని, బూత్‌లను ఆక్రమించి రిగ్గింగ్, సైక్లింగ్‌కు పాల్పడ్డారని, వీటికి స్పష్టమైన వీడియో ఆధారాలున్నాయని పేర్కొన్నారు.

రీపోలింగ్ అన్ని కేంద్రాల్లో నిర్వహించాలి: షర్మిల డిమాండ్



ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో అధికార కూటమి భారీ ఎత్తున రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడిందని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. "రిగ్గింగ్ అనే పదానికి కూటమి ప్రభుత్వం కొత్త నిర్వచనం ఇచ్చింది. రిగ్గింగ్ చేయడంలో చంద్రబాబు సౌత్ బీహార్‌ను మరిపించారు. ప్రజల్లో మద్దతు లేక, ఓటమి భయంతోనే బూత్ క్యాప్చరింగ్, దొంగ ఓట్లతో గెలవాలని చూడటం సిగ్గుచేటు" అని షర్మిల విమర్శించారు. ఎన్నికల సంఘాన్ని బానిసగా చేసి, ప్రజల తీర్పును అపహాస్యం చేశారని, ఇది దేశ ఎన్నికల చరిత్రలోనే ఒక చీకటి అధ్యాయమని ఆమె అభివర్ణించారు. ఒకవైపు పారదర్శకత అని నీతులు చెబుతూ, మరోవైపు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎన్నికల వ్యవస్థను శాసించడం ఎలాంటి ప్రజాస్వామ్యమని షర్మిల ప్రశ్నించారు. ప్రశాంత వాతావరణంలో కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా భయానక పరిస్థితుల్లో, దాడులు, దౌర్జన్యాల మధ్య ఎన్నికలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే స్పందించాలని షర్మిల డిమాండ్ చేశారు. బూత్ క్యాప్చరింగ్, దొంగ ఓట్లు, దౌర్జన్యాలు జరిగినట్లు వీడియో ఆధారాలు ఉన్న ప్రతి పోలింగ్ కేంద్రంలో వెంటనే పోలింగ్ రద్దు చేసి, రీ-పోలింగ్ నిర్వహించాలని కోరారు.

ప్రతి మండలంలో కూటమి జెండాలు రెపరెపలాడాలి: జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలపై చంద్రబాబు దిశానిర్దేశం



- రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ స్థానాలనూ కైవసం చేసుకోవాలని లక్ష్యం నిర్దేశం
- కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచన
- పట్టణ స్థానిక ఎన్నికల కౌంటింగ్‌లో అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం
- తుఫాన్ల సమయంలోనూ ఎన్నికలు, పాలనపై ఏకకాలంలో దృష్టి సారించామన్న సీఎం

రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి జెండాలు రెపరెపలాడాలని, ఆ దిశగా ఎంపీటీసీ స్థానాల్లో పైచేయి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కూటమి పార్టీల ముఖ్యనేతలతో ఆయన సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్‌తో పాటు పలువురు ముఖ్య నేతలు పాల్గొన్నారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు అత్యంత కీలకమని చంద్రబాబు నొక్కిచెప్పారు. రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాలనూ కూటమి పార్టీలే కైవసం చేసుకోవాలని, అందుకు అనుగుణంగా జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవాలని లక్ష్యం నిర్దేశించారు.



'మురసు'

తీరం దాటనున్న తీవ్ర తుపాను.. దక్షిణ కోస్తాకు భారీ వర్షసూచన

- 120 కి.మీ వేగంతో ఈదురుగాలులు.. ఆరు ఎన్డీఆర్ఎఫ్, ఏడు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం
- ఇప్పటికే పంట నష్టాలతో కుదేలైన రైతులకు మరో దెబ్బ..
- భోగాపురం నుంచి విమాన సర్వీసులు రద్దు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌పై మరో తుపాను పంజా విసరనుంది. అర్నబ్ తుపాను సృష్టించిన నష్టం నుంచి ఇంకా కోలుకోకముందే 'మురసు' తీవ్ర తుపానుగా బలపడి తీరంవైపు దూసుకొస్తోంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ తుపాను ప్రభావంతో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇప్పటికే వర్షాలు ప్రారంభమయ్యాయి. సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము మధ్య నెల్లూరు-నరసాపురం మధ్య ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశముందని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్లు, గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే ప్రమాదం ఉండటంతో తీరప్రాంత జిల్లాల్లో ఆందోళన నెలకొంది.

తీరం వైపు వేగంగా కదలిక

గత ఆరు గంటల్లో గంటకు 22 కిలోమీటర్ల వేగంతో కదిలిన మురసు తుపాను ప్రస్తుతం తీవ్ర తుపానుగా బలపడింది. చెన్నైకి 180 కిలోమీటర్లు, నెల్లూరుకు 160 కిలోమీటర్లు, కావలికి 180 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 240 కిలోమీటర్లు, ఒంగోలుకు 210 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉన్నట్లు వాతావరణశాఖ వెల్లడించింది. తుపాను తీరం దాటే సమయంలో సముద్రం అల్లకల్లోలంగా మారడంతోపాటు భారీ ఈదురుగాలులు వీచే అవకాశముంది. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు.

పలు జిల్లాలకు భారీ వర్షసూచన

మురసు ప్రభావంతో సోమ, మంగళవారాల్లో దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలతోపాటు అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఏలూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, పల్నాడు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో అతిభారీ వర్షాలు, అల్లూరి, పోలవరం, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని తెలిపారు. నంద్యాల, వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల్లోనూ వర్ష ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. ముందస్తు సహాయక చర్యల కోసం ఆరు ఎన్డీఆర్ఎఫ్, ఏడు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా మొదలైన వర్షాలు

తుపాను తీరం చేరకముందే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం రాత్రి నుంచి నెల్లూరు, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. కాకినాడ నగరంలో వర్షాలతో వీధులు జలమయమయ్యాయి. తునిలో సోమవారం తెల్లవారుజాము నుంచే వర్షం పడుతోంది. అమలాపురం, అంబాజీపేట ప్రాంతాల్లోనూ వర్షాలు నమోదయ్యాయి. కృష్ణా జిల్లాలో చిరుజల్లులు కురుస్తున్నాయి. ఉత్తరాంధ్రలోనూ తుపాను ప్రభావం కనిపిస్తోంది. శ్రీకాకుళం జిల్లాలోని నరసన్నపేట, జి.సిగడాం, సారవకోట, జలుమూరు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. పార్వతీపురం మన్యం జిల్లాలో పాలకొండ, విజయనగరం జిల్లాలో చీపురుపల్లి, వేపాడ మండలాల్లో వర్షం పడింది. దీంతో తుపాను ప్రభావంపై ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల్లోనూ అప్రమత్తత పెరిగింది.

యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రి

తుపాను నేపథ్యంలో శ్రీకాకుళం జిల్లా యంత్రాంగాన్ని మంత్రి అచ్చెన్నాయుడు అప్రమత్తం చేశారు. మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, తాగునీరు, వైద్య సేవలకు అంతరాయం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.

రైతుల్లో మళ్లీ కలవరం

తుపాను ప్రభావం కంటే రైతులను ఎక్కువగా కలవరపెడుతున్నది పంటల పరిస్థితి. ఇటీవల అర్నబ్ తుపాను కారణంగా ఇప్పటికే పలు ప్రాంతాల్లో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. కృష్ణా జిల్లాలో వరితోపాటు మినుము, వేరుశనగ, పత్తి, చెరకు, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. నీట మునిగిన పొలాల నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతున్న రైతులకు మరోసారి భారీ వర్షాల హెచ్చరిక ఆందోళన కలిగిస్తోంది. పొలాల్లో నిలిచిన నీరు పూర్తిగా తొలగకముందే మళ్లీ వర్షాలు కురిస్తే మిగిలిన పంట కూడా చేతికి అందకుండా పోతుందనే భయం వారిని వెంటాడుతోంది. తుపాను ప్రభావం తగ్గే వరకు పంటలను ఎలా కాపాడుకోవాలన్నది రైతులకు ప్రశ్నార్థకంగా మారింది.

భోగాపురంలో విమాన సర్వీసుల రద్దు.. మూడో ప్రమాద హెచ్చరిక

మురసు తుపాను ప్రభావంతో భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంలో విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ముందస్తు చర్యల్లో భాగంగా సోమవారం విజయవాడ, తిరుపతి, హైదరాబాద్ వెళ్లాల్సిన పలు విమాన సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేశారు. వాతావరణం అనుకూలించే వరకు ప్రయాణికులు విమాన సంస్థల నుంచి తాజా సమాచారం తెలుసుకోవాలని విమానాశ్రయ అధికారులు సూచించారు. మరోవైపు కృష్ణపట్నం పోర్టులో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. నెల్లూరు జిల్లాలో సోమవారం విద్యాసంస్థలకు కలెక్టర్ సెలవు ప్రకటించారు.


విద్యుత్ అంతరాయాలపై ప్రత్యేక ఏర్పాట్లు

తుపాను కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ఏపీసీపీడీసీఎల్ పలు జిల్లాల్లో ప్రత్యేక నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసింది. విద్యుత్ సంబంధిత సమస్యలు, అత్యవసర సహాయం కోసం 1912 టోల్‌ఫ్రీ నంబరును అందుబాటులో ఉంచింది. తెగిపడిన విద్యుత్ తీగలు, నేలకొరిగిన స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకవద్దని ప్రజలను హెచ్చరించింది. మొత్తంగా మురసు తుపాను తీరం దాటే సమయం సమీపిస్తుండటంతో తీరప్రాంత ప్రజల్లో ఆందోళన నెలకొంది. ఒకవైపు భారీ వర్షాలు, మరోవైపు బలమైన ఈదురుగాలుల హెచ్చరికలు.. ఇంకోవైపు ఇప్పటికే దెబ్బతిన్న పంటలు.. వెరసి రాష్ట్రానికి మరో ప్రకృతి పరీక్ష ఎదురవుతోంది. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా ముందస్తు చర్యలు ఎంత సమర్థంగా అమలవుతాయన్నదే కీలకం.

త్రివర్ణ పతాకం చేతబూని హైదరాబాద్‌లో అమిత్ షా పాదయాత్ర.. కదంతొక్కిన కాషాయ శ్రేణులు

- 'ఇండియా' కూటమికి వ్యతిరేకంగా హైదరాబాద్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా మహా పాదయాత్ర
- 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి' నినాదంతో బీజేపీ ర్యాలీ
- బషీర్‌బాగ్ నుంచి మొజాంజాహీ మార్కెట్ వరకు 1.5 కిలోమీటర్ల మేర పాదయాత్ర
- పాదయాత్రకు ముందు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో అమిత్ షా ప్రత్యేక పూజలు
- కాంగ్రెస్ తీరుపై సోషల్ మీడియా వేదికగా అమిత్ షా తీవ్ర విమర్శలు

కేంద్ర హోంమంత్రి అమిత్ షా సోమవారం హైదరాబాద్‌లో మహా పాదయాత్ర చేపట్టారు. 'ఇండియా' కూటమి చేపట్టిన ప్రచారాన్ని తిప్పికొట్టే లక్ష్యంతో బీజేపీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ పాదయాత్ర సాగింది. 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి' అనే నినాదంతో ఈ ర్యాలీని నిర్వహించారు. నగరంలోని బషీర్‌బాగ్‌లో ఉన్న బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఈ పాదయాత్ర ప్రారంభమైంది. జాతీయ జెండా చేతబూని అమిత్ షా ముందుకు సాగగా, ఆయనతో పాటు కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



2
03 మంగళవారం
నవంబరు
2026

కాకతీయ ప్రాంతీయం

తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి: అమిత్ షా

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదని, రాష్ట్రాన్ని ఏటీఎంగా మార్చుకుని 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీకి ఈ ట్యాక్స్ వెళుతోందని వ్యాఖ్యానించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక రాష్ట్రాల్లో అధికారం కోల్పోయిందని, ఆ పార్టీ వెంటిలేటర్‌పై ఉందని విమర్శించారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్‌ను కాపాడలేరని అన్నారు. తెలంగాణ నుంచి కూడా కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన బీజేపీ మహా పాదయాత్ర ముగింపు సభలో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. 'లోకతంత్ర బచావో - అరాచకత హటావో' నినాదంతో తెలంగాణ బీజేపీ ఈ పాదయాత్రను నిర్వహించింది. బషీర్‌బాగ్‌లోని నిజాం కాలేజీ ఎదురుగా ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి ప్రారంభమైన యాత్ర అబిడ్స్ మీదుగా మోజంజాహీ మార్కెట్ వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఓటరు జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న విమర్శలకు బీజేపీ ఇచ్చిన ప్రతివ్యూహంలో భాగంగా జరిగింది. ఈవీఎంలపై రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలపైనా అమిత్ షా స్పందించారు. ఈవీఎంల వల్లే ఎన్నికల్లో అక్రమాలు జరుగుతున్నాయన్నది కాంగ్రెస్ వాదన అయితే, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ప్రశ్నించారు.

మోదీ, షా తప్పించుకోలేరు

న్యూఢిల్లీ : ఓట్ చోరీ ఆరోపణల నేపథ్యంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్‌ను గద్దె దించాలని విపక్ష ఇండియా కూటమి పిలుపునిచ్చింది. ఆదివారం ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో జరిగిన బహిరంగ సభలో ఓటుచోరీపై విపక్షాలు గళమెత్తాయి. కేంద్రంతో కుమ్మక్కైన సీఈసీ జ్ఞానేశ్ కుమార్ పౌరుల ఓట్లను అపహరించారని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి తాము పోరాటం చేస్తామని నేతలు ప్రతిజ్ఞ చేశారు. భవిష్యత్‌లో సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి దేశద్రోహం కేసుల్లో జైలుకు పంపుతామని, అలాగే ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షాలు కూడా ఈ కేసు నుంచి తప్పించుకోలేరని కార్య క్రమంలో ప్రసంగించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొ న్నారు. ప్రజా తీర్పు దొంగిలించి కేంద్రంలోనూ, పలు రాష్ట్రాల్లో బీజేపీ అధికారాన్ని చేపట్టిందని విమర్శించారు. 'నరేంద్ర మోదీ, అమిత్ షా ఒక విషయాన్ని గుర్తుంచుకోండి. మీరు చేసిన ఓట్ల చోరీకి సంబంధించి మీపై చర్యలుంటాయన్న సంగతిని మరువొద్దు. జ్ఞానేశ్ కుమార్ తర్వాత మీపైనే మా గురి' అని ఆయన అన్నారు.

రాబోయే మార్పునకు సూచిక : అశేష ప్రజానీకంతో రామ్ లీలా మైదానం ప్రజాస్వామ్యానికి సంబంధించిన 'హల్దీఘాటీ యుద్ధభూమి'గా మారిందని, ఇది రాబోయే మార్పునకు సూచిక అని ఎస్పీ అధినేత అఖిలేశ్ పేర్కొన్నారు. సీజేపీ నాయకత్వానికి, జెన్‌జీ ఆందోళనకు తాను మద్దతు ఇస్తున్నట్లు మాజీ సీఎం మమతా బెనర్జీ తెలిపారు. బెంగాల్‌లో ఎన్నికలను అపహరిం చారని ఆరోపించారు.

బీజేపీ కౌంటర్ ర్యాలీలు

న్యూఢిల్లీ: రాజధాని ఢిల్లీలో ఇండియా కూటమి నిర్వహించిన ర్యాలీకి పోటీగా బీజేపీ దేశవ్యాప్తంగా 'ప్రజా స్వామ్యాన్ని కాపాడండి.. అరాచకాన్ని తరిమికొట్టండి' పేరుతో నిరసన ప్రదర్శనలు చేపట్టింది. ఢిల్లీలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి నేతృత్వంలో హరి నగర్ నుంచి తిలక్ నగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. దీనిలో 1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల బాధిత కుటుంబాలు సహా సుమారు ఐదు వేల మంది పాల్గొన్నారు. నవంబర్ ఒకటిన రాజకీయ ర్యాలీ నిర్వహించడం ద్వారా కాంగ్రెస్ సిక్కుల గాయాలను మళ్లీ గుర్తు చేస్తున్నదని బీజేపీ నేతలు విమర్శించారు. బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ హర్యానాలోని రోహ్‌తక్ ర్యాలీకి నాయకత్వం వహించారు. 1984 అల్లర్ల బాధితులకు రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జేపీ నడ్డా మాట్లాడుతూ సిక్కు బాధితులను గుర్తు చేసుకోవాల్సిన రోజున రాహుల్ గాంధీ రాజకీయ ప్రయోజనాల కోసం ర్యాలీని నిర్వహిస్తున్నారని ఆరోపించారు.

నకిలీ రూ. 20 నాణేల ముఠా గుట్టురట్టు

న్యూఢిల్లీ: నకిలీ రూ.20 నాణేల తయారీ, సరఫరా చేస్తున్న ముఠాను ఢిల్లీ పోలీసులు ఛేదించారు. సూత్రధారి సహా నలుగురిని అరెస్టు చేశారు. సుమారు లక్ష రూపాయల విలువైన నకిలీ రూ.20 నాణేలను స్వాధీనం చేసుకున్నారురు. ముండ్కా ఇండ్రస్టియల్ ఏరియా మెట్రో స్టేషన్ సమీపంలో నాణేల పంపిణీ సమాచారం మేరకు ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఆపరేషన్ నిర్వహించారు. ఒక కారును అడ్డగించిన పోలీసులు వెనుక సీటులోని బ్యాగ్‌లో 50 పాలిథీన్ సంచుల్లో ప్యాక్ చేసిన రూ.5,000 విలువైన నకిలీ రూ.20 నాణేలను స్వాధీనం చేసుకున్నారు. వాహనం నడుపుతున్న పారస్ జైన్‌ను అరెస్టు చేశారు. సోనిపట్‌లో తయారీ యూనిట్ నిర్వహిస్తున్న ఉప్‌కార్ లూథ్రా అలియాస్ అభయ్ ప్రతాప్ సింగ్ నుంచి రూ.లక్ష విలువైన నాణేలను రూ.70వేలకు కొనుగోలు చేసినట్లు జైన్ వెల్లడించారు. విచారణ అనంతరం, లూథ్రాతోపాటు అనురాగ్ పాల్ అలియాస్ లంకేష్, జనార్దన్ కుమార్ చౌరాసియా అలి యాస్ సంతోష్ లను పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు ప్రస్తుతం జ్యుడిషియల్ కస్టడీలో ఉన్నారు. ఈ నెట్‌వర్క్‌లోని ఇతర సభ్యులను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది.

ఆధారాల్లేకుండా రీ పోలింగ్‌కు ఎలా ఆదేశిస్తాం?



అమరావతి: 'ఎన్నికల సంఘం ఎప్పుడూ తటస్థంగానే ఉంటుంది. రీ పోలింగ్ కోసం ఆదేశాలివ్వాలంటే తగిన ఆధారాలు, కలెక్టర్, ఎస్పీల నుంచి నివేదికలు ఉండాలి కదా? ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా ఎవరైనా హైకోర్టు, సుప్రీంకోర్టుకు వెళ్తే ఏం సమాధానం చెప్పాలి? ఆధారాల్లేకుండా రీ పోలింగ్‌పై ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేం' అని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా స్పష్టం చేశారు. 'అనంతపురం, పల్నాడు జిల్లాల్లో జరిగిన కొన్ని ఘటనలపైనా ప్రిసైడింగ్ ఆఫీసర్ (పీఓ) నివేదికలు, వెబ్‌కాస్టింగ్ ఆధారంగా తదుపరి నిర్ణయం తీసుకుంటాం. తటస్థంగా వ్యవహరిస్తున్నందునే మాకు వ్యతిరేకంగా పార్టీలు ఫిర్యాదులు చేస్తున్నాయి. వాటిలో తెదేపా కూడా ఉంది కదా?' అని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం సాయంత్రం పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ముగిశాక కార్యదర్శి మల్లికార్జున, ఐజీ రాజకుమారితో కలిసి ఎస్ఈసీ పునేఠా విలేకర్లతో మాట్లాడారు. 'పట్టణ స్థానిక సంస్థల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కొన్ని జిల్లాల్లో చిన్న గొడవలపై ఫిర్యాదులొచ్చినా, చాలా జిల్లాల్లో ఎలాంటి గొడవల్లేకుండాపోలింగ్ సాఫీగా సాగింది. 12 జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి పరిస్థితులపై సమీక్షించాను. కొన్ని జిల్లాల్లో స్వల్ప స్థాయిలో ఫిర్యాదులొచ్చినట్లు వివరించారు. శ్రీకాకుళం నుంచి గుంటూరు వరకు ఎలాంటి సమస్యలు లేవు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల వరకు 48.3% పోలింగ్ నమోదైంది' అని వివరించారు. 'అన్నమయ్య జిల్లాలో చాలా ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. గత మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా అక్కడే జరిగిందో తెలుసు కదా?' అని ఎస్ఈసీ ప్రశ్నించారు. 'ఆదివారం నాటి పోలింగ్ సందర్భంగా మదనపల్లెలో మూడు ఫిర్యాదులపైనా కలెక్టర్‌తో మాట్లాడాను. ప్రకాశం జిల్లాలో మరో ఫిర్యాదుపై కలెక్టర్‌తో మాట్లాడితే అందులో సరైన ఆధారం లేదని తెలిపారు. పులివెందులలో 70 పోలింగ్ కేంద్రాల్లో వైకాపా ఏజెంట్లు లేరన్న సమాచారంపై ఎస్పీతో మాట్లాడాను. ఏజెంట్ల వివరాలిస్తే పోలీసు భద్రతతో పంపుతానని ఫిర్యాదుదారులకు చెప్పాను. విజయవాడలోని 55వ డివిజన్‌లో పోలింగ్‌ను సాయంత్రం 7.30 వరకు పొడిగించాం. బ్యాలట్ పేపర్లలో గుర్తులు తేడా రావడంతో ఉదయం గంటన్నరపాటు పోలింగ్ నిలిచిపోయింది. అధికారులు మళ్లీ బ్యాలట్ పత్రాలు ముద్రించి పోలింగ్ తిరిగి ప్రారంభించారు' అని పునేఠా తెలిపారు. 'నామినేషన్ల ప్రక్రియ మొదలుకుని ఇప్పటివరకు 275 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి 107 మందిని అరెస్టుచేశాం. ఆది వారం నాటి పోలింగ్ సందర్భంగా 40 ఘటనలు చోటు చేసుకున్నాయి. కేసులు నమోదు చేయదగ్గ పరిస్థితులు ఉంటే తప్పక చర్యలు తీసుకుంటాం' అని ఐజీ రాజకుమారి అన్నారు.



పట్టణ పోరులో ఓటరు జోరు!

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ ముగిసింది. ఆదివారం ఉదయం మందకొడిగా ప్రారంభమైన ఓటింగ్ ప్రక్రియ మధ్యాహ్నానికి ఊపందుకుని సాయంత్రానికి పలు ప్రాంతాల్లో జోరందుకుంది. 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 73 మున్సిపాలిటీలు, 6 నగర పంచాయతీలు.. మొత్తం 92 పట్టణ స్థానిక సంస్థల్లో జరిగిన ఎన్నికల్లో ఓటర్లు తమ తీర్పును బ్యాలెట్ పెట్టెల్లో భద్రపరిచారు. సోమవారం నుంచి అభ్యర్థుల గెలుపోటములపై రాజకీయ వర్గాల్లో లెక్కలు మొదలు కానున్నాయి.ఆదివారం సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా ప్రకటించారు. నిర్ణీత సమయానికి పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న వారందరికీ ఓటు వేసే అవకాశం కల్పించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో పోలింగ్ ప్రశాంతంగా సాగినప్పటికీ పులివెందుల సహా కొన్ని చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని వెల్లడించారు. పోలింగ్ ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా నిరంతరం పర్యవేక్షించినట్లు చెప్పారు.

- 83.6 శాతంతో గూడూరుకు అగ్రస్థానం..
- జీవీఎంసీలో అత్యల్పంగా 39.7 శాతం నమోదు
- పులివెందుల, జమ్మలమడుగు ఘటనలపై నివేదికలు కోరిన ఎస్ఈసీ

గూడూరులో అత్యధికం.. జీవీఎంసీలో అత్యల్పం

పోలింగ్ శాతంలో పట్టణాల మధ్య స్పష్టమైన వ్యత్యాసం కనిపించింది. కర్నూలు జిల్లా గూడూరు నగర పంచాయతీలో అత్యధికంగా 83.6 శాతం ఓటింగ్ నమోదైంది. మరోవైపు జీవీఎంసీ కార్పొరేషన్ పరిధిలో అత్యల్పంగా 39.7 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. జిల్లాల వారీగా, రాష్ట్రవ్యాప్తంగా నమోదైన తుది పోలింగ్ శాతాన్ని సోమవారం ప్రకటిస్తామని ఎస్ఈసీ స్పష్టం చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 63 శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి అంతకంటే ఎక్కువ శాతం ఓట్లు పోలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని ఎన్నికల సంఘం అంచనా వేస్తోంది. ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ చివరి గంటల్లో ఊపందుకోవడం ఈ అంచనాలకు బలం చేకూరుస్తోంది.

కొన్ని చోట్ల ఉద్రిక్తతలు.. నివేదికలకు ఆదేశం

పోలింగ్ సందర్భంగా పులివెందుల, జమ్మలమడుగు ప్రాంతాల్లో చోటుచేసుకున్న ఘటనలు ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లాయి. ఈ వ్యవహారాలపై కడప కలెక్టర్‌తో మాట్లాడినట్లు అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. జమ్మలమడుగు ఘటనపై నివేదిక కోరినట్లు వెల్లడించారు. కలెక్టర్లు, ఎస్పీల నుంచి అందే నివేదికలను పరిశీలించిన అనంతరం అవసరమైన చోట రీపోలింగ్ నిర్వహణపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. సుమారు 70 ప్రాంతాల్లో తమకు పోలింగ్ ఏజెంట్లు లేరని వైసీపీ ఫిర్యాదు చేసిన అంశంపైనా స్పందించారు. అవసరమైతే ఏజెంట్లను ఎస్కార్ట్‌తో పోలింగ్ కేంద్రాలకు పంపిస్తామని చెప్పినట్లు తెలిపారు. కొన్ని జిల్లాల నుంచి ఫిర్యాదులు అందాయని, జిల్లా ఎన్నికల పరిశీలకులతో ఎప్పటి కప్పుడు మాట్లాడి పరిస్థితిని సమీక్షించామని వివరించారు. ఆధారాలు లేకుండా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేమని స్పష్టం చేశారు.

విజయవాడలో అదనపు సమయం

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 55వ డివిజన్‌లో బ్యాలెట్ పత్రాలపై రాజకీయ పార్టీల గుర్తులు తారుమారు కావడంతో పోలింగ్ ప్రారంభం ఆలస్యమైంది. దీంతో ఎన్నికల సంఘం ఇక్కడ పోలింగ్ సమయాన్ని పొడిగించింది. రాత్రి 7.30 గంటల వరకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించినట్లు అధికారులు తెలిపారు.

రేపే అభ్యర్థుల భవితవ్యం

పట్టణ ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 3న నిర్వహించనున్నారు. అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. దీంతో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం మరికొద్ది గంటల్లో తేలనుంది. పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు శాంతిభద్రతలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని పేర్కొన్న ఎస్ఈసీ.. ఇదే తరహాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలను కూడా నిర్వహిస్తామని తెలిపారు. మొత్తానికి పట్టణ ఎన్నికల పోలింగ్ ముగియడంతో రాజకీయ పార్టీల దృష్టి ఇప్పుడు ఓట్ల లెక్కింపుపై పడింది. ఎక్కడ ఎవరికి ఆధిక్యం లభించింది? ఎవరికి ఓటరు పట్టం కట్టాడు? అన్నది తేలాలంటే నవంబర్ 3 వరకు వేచి చూడాల్సిందే.

వర్షంలోనూ చెక్కుచెదరని అభిమానం.. ఎర్రన్నాయుడు స్మృతికి జోహార్లు!



- నిమ్మాడలో భావోద్వేగాల నడుమ 14వ వర్ధంతి
- ఆధునికీకరించిన స్మృతివనం వేదికగా కుటుంబ సభ్యులు, అభిమానుల ఘన నివాళులు
- అచ్చెన్నాయుడు, రామ్మోహన్ నాయుడు సహా ప్రముఖుల పుష్పాంజలి



కోటబొమ్మాళి: ప్రజా జీవితంలో చెరగని ముద్ర వేసిన దివంగత దిగ్గజ నేత, మాజీ కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 14వ వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామం నిమ్మాడ మరోసారి అభిమాన జనసంద్రమైంది. రాజకీయ ప్రస్థానంలో ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, రాజకీయ ప్రముఖులు, అభిమానులు అశ్రు నివాళులర్పించారు. ఆధునికీకరించిన ఎర్రన్నాయుడు స్మృతివనం వేదికగా సోమవారం నిర్వహించిన వర్ధంతి కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో సాగింది.

అగ్రనేతల నివాళులు.. కుటుంబ సభ్యుల సమక్షంలో..

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి స్మృతివనం వద్ద పుష్పాంజలి ఘటించారు. ఎర్రన్నాయుడు సతీమణి విజయమ్మతో పాటు కింజరాపు హరివరప్రసాద్, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కింజరాపు ప్రభాకర్ తదితర కుటుంబ సభ్యులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎర్రన్నాయుడితో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన ప్రజాసేవ, రాజకీయ ప్రస్థానం, ప్రజలతో మమేకమైన తీరును స్మరించుకున్నారు.

వర్షాన్ని లెక్కచేయని అభిమానం!

ఒకవైపు వర్షం కురుస్తున్నా మరోవైపు అభిమానుల రాక మాత్రం ఆగలేదు. వాతావరణ పరిస్థితులను సైతం లెక్కచేయకుండా నిమ్మాడకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు, పార్టీ శ్రేణులు తమ అభిమాన నేతకు నివాళులర్పించారు. 14 ఏళ్లు గడిచినా ఎర్రన్నాయుడిపై ప్రజల్లో ఉన్న అభిమానానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది. స్మృతివనం వద్ద పుష్పాంజలి ఘటించిన అనంతరం కుటుంబ సభ్యులను పలువురు ఆత్మీయంగా పలకరించి తమ అనుబంధాన్ని పంచుకున్నారు.

ప్రజాసేవే చిరస్మరణీయం..

రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన ఎర్రన్నాయుడు ప్రజలకు చేసిన సేవలు, ఆయన అనుసరించిన ప్రజా సంబంధాల విధానం నేటికీ స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు అంకితమవుతామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు మామిడి గోవిందరావు, పార్టీ సీనియర్ నాయకులు బోయిన గోవిందరాజులు, అరవల రవీంద్ర, వెలమల కామేశ్వరరావు, శ్రీనివాస్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వేటకు వెళ్లి సముద్రంలో చిక్కుకున్న మత్స్యకారులు

సర్వేపల్లి: 'మురసు' తుపాను ప్రభావంతో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో తీరప్రాంతం అల్లకల్లోలంగా మారింది. సముద్రంలో వేటకు వెళ్లిన మత్స్యకారులు ఒడ్డవలదిన్నె తీరంలో చిక్కుకున్నారు. అలల తాకిడి ఎక్కువగా ఉండటంతో తీరానికి 5 కి.మీ. దూరంలో లంగరు వేసుకుని ఉండిపోయారు. బోటులో ఏడుగురు మత్స్యకారులు చిక్కుకుపోయిన విషయంపై స్థానికులు అధికారులకు సమాచారం ఇచ్చారు. వారిని ఒడ్డుకు చేర్చేందుకు స్థానిక మత్స్యకారుల సహకారంతో అధికారులు చర్యలు చేపట్టారు. అనంతరం వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. బోటును సురక్షితంగా ఒడ్డుకు చేర్చడంలో అప్రమత్తంగా వ్యవహరించిన మత్స్యశాఖ అధికారులతో పాటు మత్స్యకారులను జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లా అభినందించారు.

కాకతీయ ప్రకాశం

3

03 మంగళవారం నవంబరు 2026

సంపాదకీయమ్

అమెరికా ఎన్నికలతో భారత్‌కు కొత్త పరీక్ష.. ట్రంప్ ఓడితే భారత్ కు లాభమా? నష్టమా?

ప్రపంచ రాజకీయాల్లో జరిగే ప్రతి చిన్న చలనం అంతర్జాతీయంగా పెద్ద అలలనే సృష్టిస్తుంది. ముఖ్యంగా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్.. అత్యంత శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశమైన అమెరికా మధ్య ఉన్న వ్యూహాత్మక సంబంధాలు ఎంతో విడదీయరానివి. ప్రస్తుతం అమెరికాలో చోటుచేసు కుంటున్న రాజకీయ పరిణామాలు.. అక్కడ జరగబోయే ఎన్నికలు కేవలం ఆ దేశానికే పరిమితం కాకుండా.. భారతదేశ ఆర్థిక వ్యవస్థ, దౌత్య వ్యూహాలు, లక్షలాది మంది నిపుణుల భవిష్యత్తును ప్రభావితం చేసే అత్యంత కీలక ఘట్టంగా మారాయి.

డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని రిపబ్లికన్ల నిర్ణయాలు.. ఒకవేళ డెమోక్రాట్ల ఆధిపత్యం పెరిగితే వచ్చే మార్పులు.. ఇలా ప్రతి పరిణామం భారత్‌పై సానుకూల.. సవాలుతో కూడిన ద్వంద్వ ప్రభావాన్ని చూపే అవకాశం ఉంది. ఈ ఎన్నికల తుది ఫలితాలు ఏ విధంగా ఉన్నా భారతదేశం తనదైన దౌత్య పటిమతో ఈ మార్పులను అధిగమిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

భారతీయ ఐటీ రంగానికి అమెరికా ఒక ప్రధాన వేదిక. గత కొంతకాలంగా హెచ్-1బీ వీసా విధానాలపై వస్తున్న ఆంక్షలు.. నిబంధనలు మన టెక్ నిపుణులను ఆందోళనకు గురిచేసిన మాట వాస్తవమే. అయితే అమెరికా కాంగ్రెస్‌లో రాజకీయ సమీకరణాలు మారితే వీసా విధానాల్లో కొంత నిలకడ, సానుకూల పారదర్శకత వచ్చే అవకాశం ఉంది. విదేశీ ప్రతిభకు గుర్తింపు లభిస్తే మన టెక్ దిగ్గజాలైన టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి సంస్థలకు నూతన ఉత్తేజం లభించడమే కాకుండా వేలాది మంది భారతీయ యువ నిపుణులకు అమెరికాలో సరికొత్త అవకాశాల ద్వారాలు తెరుచుకుంటాయి.

అమెరికా భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. భారతీయ ఔషధాలు, వస్త్రాలు, ఆభరణాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులకు అక్కడ మంచి డిమాండ్ ఉంది. అమెరికా అంతర్గత రాజకీయాల్లో వాణిజ్య విధానాలపై పునరాలోచన జరిగితే భారత ఎగుమతులపై విధించే సుంకాల భారం తగ్గి మన ఎగుమతిదారులకు ఊరట లభించవచ్చు. పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికన కుదిరే వాణిజ్య ఒప్పందాలు ఇరు దేశాల ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయి.

ట్రంప్‌తో ప్రధాని నరేంద్ర మోదీకి ఉన్న వ్యక్తిగత సంబంధాలు ద్వైపాక్షిక చర్చల్లో ప్రాధాన్యం సంతరించు కున్నాయి. అయితే అమెరికాలో డెమోక్రాట్లు అధికారంలో ఎక్కువ ప్రభావం సంపాదిస్తే మానవ హక్కులు, వాణిజ్య పారదర్శకత, పర్యావరణ విధానాలు వంటి అంశాలకు ప్రాధాన్యం పెరిగే అవకాశం ఉంది. అదే సమయంలో రక్షణ, సాంకేతిక రంగాల్లో భారత్‌తో సహకారం కొనసాగించాల్సిన వ్యూహాత్మక అవసరం అమెరికాకు కూడా ఉంది.

అమెరికా మధ్యంతర ఎన్నికల్లో ఎవరు గెలుస్తారన్నది మాత్రమే భారత్‌కు ముఖ్యం కాదు. గెలిచిన పార్టీ ఎలాంటి విధానాలను ముందుకు తీసుకెళ్తుందన్నదే అసలు ప్రశ్న. రిపబ్లికన్లు తమ ఆధిక్యాన్ని నిలబెట్టుకుంటే ట్రంప్ విధానాలకు మరింత రాజకీయ బలం లభించవచ్చు. డెమోక్రాట్లు ప్రతినిధుల సభను కైవసం చేసుకుంటే ట్రంప్ నిర్ణయాలపై నియంత్రణ, పర్యవేక్షణ పెరగవచ్చు.

అధికారంలో ఎవరున్నా నాయకులు మారినా భారత్-అమెరికా మధ్య ఉన్న రక్షణ, ఇండో-పసిఫిక్ వ్యూహం, సాంకేతిక సహకారం , ఇంధన రంగాల బంధం బలమైన పునాదులపై నిర్మితమైంది. చైనా సవాళ్లను ఎదుర్కొనే క్రమంలో భారత్ అమెరికాకు ఒక విడదీయరాని వ్యూహాత్మక భాగస్వామి. ఈ నేపథ్యంలో దౌత్యపరమైన అంశాల్లో సవాళ్లు ఎదురైనా భారతదేశం తన స్వావలంబన శక్తితో.. స్పష్టమైన విదేశాంగ విధానంతో ముందుకు సాగుతోంది. అమెరికా మధ్యంతర ఎన్నికలు భారతీయులకు ఒకేసారి ఆశలు, ఆందోళనలు కలిగిస్తున్నాయి. హెచ్-1బీ వీసాదారులకు కొంత ఊరట దక్కుతుందా? భారత ఎగుమతులపై సుంకాల భారం తగ్గుతుందా? భారత్-అమెరికా మెగా వాణిజ్య ఒప్పందం ముందుకు సాగుతుందా? అన్న ప్రశ్నలకు ఎన్నికల ఫలితాల తర్వాతే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఈ ఎన్నికలు భారత్‌కు కేవలం ఒక పరీక్ష మాత్రమే కాదు.. కొత్త అవకాశాలను పసిగట్టి అంతర్జాతీయ వేదికపై మన బలాన్ని మరింతగా నిరూపించుకునే గొప్ప సందర్భంగా చెప్పొచ్చు.

అభ్యసనమే లక్ష్యం-సమగ్ర అభివృద్ధే ధ్యేయం

విద్యా ప్రమాణాల పెంపుకు ఉపాధ్యాయులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

జిల్లా అకడమిక్ పరిశీలకులు విజయ్ కృష్ణ



ఉలవపాడు(కాకతీయ ప్రతినిధి) నవంబర్ 2: జిల్లా అకడమిక్ మానిటరింగ్ పరిశీలకులు, ప్రభుత్వ డైట్ మైనంపాడు సీనియర్ లెక్చరర్ పి విజయకృష్ణ, ఎంఈఓ-2 రమణయ్య లు సోమవారం మండలంలోని మన్నేటికోట గ్రామ పరిధిలోని శంకర్ నగర్ పాఠశాలను సందర్శించారు. బోధనాభ్యసన ప్రక్రియ,విద్యార్థుల ప్రగతి, పాఠశాల రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని,నిర్దేశిత అభ్యసన ఫలితాల సాధనతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ప్రతి రోజూ విద్యార్థులకు చేతిరాత సాధన నిర్వహించాలని తెలిపారు.పెండింగ్‌లో ఉన్నహోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు, విద్యార్థుల అసెస్మెంట్ బుక్ లెట్స్ నమోదు ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు.పాఠశాల ప్రొఫైల్ వివరాలు, తరగతుల టైమ్‌టేబుల్స్‌ను ప్రధానోపాధ్యాయుల గదిలో తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు.సిలబస్‌ను సకాలంలో పూర్తి చేసినందుకు ఉపాధ్యాయులను అభినందించారు.సిబ్బంది, విద్యార్థుల హాజరు సంతృప్తికరంగా ఉందని పేర్కొన్నారు.మధ్యాహ్న భోజనం రుచి,నాణ్యత, పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.మరుగుదొడ్ల నిర్వహణ బాగుందని ప్రశంసించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిల పెంపుదలనే ప్రధాన ప్రాధాన్యంగా తీసుకొని, బోధనలో నాణ్యత, నిరంతర మూల్యాంకనం, సమర్థవంతమైన పర్యవేక్షణతో పాఠశాల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని విజయకృష్ణ ఉపాధ్యాయులకు సూచించారు.

టి.ఆర్.ఆర్‌లో సేవ్ ఎనర్జీపై అవగాహన కార్యక్రమం



కందుకూరు(కాకతీయ డివిజన్ ప్రతినిధి) నవంబర్ 2: రాష్ట్ర కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్, మంగళగిరి వారి ఆదేశాల మేరకు టి.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం బ్రిక్స్ సస్టైనబుల్ లైఫ్ స్టైల్ వీక్ 2026 ను నవంబర్ 1 నుండి 7 వరకు పాటిస్తున్నారు.ప్రజల భాగస్వామ్యం,పౌర నిమగ్నత మరియు కార్యాచరణ కార్యక్రమాల ద్వారా పర్యావరణ అనుకూల,సుస్థిర జీవనశైలిని ప్రోత్సహించడం ఈ వారోత్సవ లక్ష్యం అన్నారు.సూత్రాల ఆధారంగా వ్యక్తులు, సంఘాలు,యువత తమ దైనందిన జీవితంలో సుస్థిర పద్ధతులను అలవరచుకోవాలని ఈ కార్యక్రమం ద్వారా తెలియజేశారు.ఈ వారం ఏడు అంశాలపై దృష్టి సారించినట్లు తెలిపారు.ఆరోగ్యకరమైన జీవనశైలి,ఇంధన పొదుపు, నీటి పొదుపు,సుస్థిర ఆహార వ్యవస్థలు,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ, ఈ-వ్యర్థాల తగ్గింపు మరియు వ్యర్థాల కనిష్టీకరణ.ఇందులో భాగంగా రెండవ రోజున సేవ్ ఎనర్జీ కార్యక్రమాన్ని 2 నిర్వహించారు. ఇంధన పొదుపుకు ప్రతీకగా కళాశాలలో గంటపాటు విద్యుత్ నిలిపివేసి సహజ వెలుతురులో కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రెడ్ లైట్లు, రైల్వే క్రాసింగ్ ల వద్ద ఇంజన్లు ఆపేయడం, ఎల్ ఈ డి బల్బులు వాడడం, ప్రజా రవాణా వినియోగించడం,స్మార్ట్ స్విచ్ లు వాడడం,దగ్గర ప్రయాణాలకు సైకిళ్ళు వాడడం, మంచినీటిని చల్లబరచడానికి మట్టి కుండలు ఏర్పాటు చేయడం,బయోగ్యాస్ వాడడం,సి యన్ జి ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి పద్ధతులను వివరించారు.ఈ కార్యక్రమంలో డా. కె.వి. పద్మావతి, డా.పుష్పమ్మ, డా. జయ ప్రశాంతి,సరళ, కరుణ రత్న కుమార్, రాఘవరావు,ఖాదర్ బాషా, డా.మల్లికార్జున,నాగ మల్లేశ్వరి,గౌరీ శంకర్ కుమార్,మోషే,హరీష్, జీవన్ మరియు కార్యాలయ సూపరింటెండెంట్ ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.మొత్తం 154 మంది విద్యార్థులు, 16 మంది సిబ్బంది పాల్గొని ఇంధన పొదుపు అలవాట్లను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

ఏకల్ గ్రామోత్థాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కంప్యూటర్ ట్రైనింగ్ ల్యాబ్ ప్రారంభం...



మార్కాపురం: ఏకల్ గ్రామోత్థాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దాతలు విజయ్ చిపా, వెంకటేశ్వర్లు, అల్క వీరిశెట్టి గార్ల సహకారంతో మార్కాపురంలో నీ ఆర్ అండ్ బి బంగ్లా వెనుక ఏకల్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన సీటీఎల్ (కంప్యూటర్ ట్రైనింగ్ ల్యాబ్)ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధి, శిక్షణ అధికారినీ కుమారి ఇందిరాదేవి హాజరయ్యారు. సెంటర్ ప్రముఖులు రామకృష్ణతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి, భరతమాత, సరస్వతీ మాత చిత్రపటాలకు పూజలు నిర్వహించి ప్రార్థనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిథిల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. కేంద్రంలో కల్పించిన వసతులను పరిశీలించిన ముఖ్య అతిథులు, శిక్షణ పొందేందుకు వచ్చిన విద్యార్థులతో మాట్లాడి శిక్షణా కార్యక్రమాలు, ఏకల్ ఫౌండేషన్ అందిస్తున్న సేవల, శిక్షణ గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధి, శిక్షణ అధికారి కుమారి ఇందిరాదేవి మాట్లాడుతూ, ఏకల్ గ్రామోత్థాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు, గ్రామీణ మహిళలకు స్వయం ఉపాధి దిశగా ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో యువతకు కంప్యూటర్ పరిజ్ఞానం, వృత్తి నైపుణ్యాలు ఎంతో అవసరమని, ఇటువంటి శిక్షణా కేంద్రాలు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఏకల్ ఫౌండేషన్ ద్వారా బ్యూటీషియన్, టైలరింగ్, కంప్యూటర్ వంటి కోర్సుల్లో ఉచిత శిక్షణ అందించడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. కేంద్రంలోని సదుపాయాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. ప్రభుత్వ ఉపాధి విభాగం ద్వారా శిక్షణార్థులకు ఎంప్లాయ్‌మెంట్ రిజిస్ట్రేషన్ చేయించి, భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందేందుకు తన వంతు సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించి వారిలో నైపుణ్యాభివృద్ధి, ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా దాతలు వెంకటేశ్వర్లు, విజయ్ చిపా, అల్క వీరిశెట్టి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పేద మహిళలు, పురుషులు, నిరుద్యోగ యువతకు కంప్యూటర్ ఆధారిత నైపుణ్య శిక్షణ అందించి వారి జీవనోపాధిని మెరుగుపరచాలనే లక్ష్యంతో మార్కాపురంలో ఈ కంప్యూటర్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి ఏకల్ గ్రామోత్థాన్ ఫౌండేషన్ ప్రాజెక్ట్ హెడ్ హిమాన్ష మెహరా, సీటీఎల్ కోఆర్డినేటర్ రాహుల్, కోఆర్డినేటర్ అయోధ్య, పి-9 ట్రెజరర్ శ్రీధర్ రెడ్డి వర్చువల్‌గా హాజరై కార్యక్రమాన్ని వీక్షించి తమ అభినందన సందేశాలను తెలియజేశారు. అలాగే సెంట్రల్ కోఆర్డినేటర్ వినయ్ పాండే, స్టేట్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, సెంటర్ కోఆర్డినేటర్ సాయి సుబ్బారావు, ట్రైనర్లు హారతి, సుజాత, సుష్మా, మాజీ ఆర్మీ, సోషల్ వర్కర్లు, విద్యార్థినులు, మహిళలు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

వైసీపీ అభ్యర్థి డాక్టరమ్మకు "స్ట్రాంగ్" కౌంటర్ ఇచ్చిన టీడీపీ నాయకులు




మార్కాపురం, కాకతీయ : మార్కాపురం మున్సిపాలిటీ వై ఎస్ ఆర్ సీ పీ అభ్యర్థి గా పోటీ చేయుచున్న డా. కనకదుర్గ ఎన్నికల ముందు ప్రజలకు సోషల్ మీడియా ద్వారా కొన్ని విషయాలను తెలియజేశారు. ముఖ్యంగా తాను ప్రజలకు డబ్బు ఇచ్చి ఓట్లు కొనుగోలు చేయలేనని ఇందుకు తన అంతరాత్మ అంగీకరించటం లేదని ఒక విద్యావంతురాలిగా, ఒక డాక్టరుగా ప్రజాస్వామ్య విలువను కాపాడే పౌరురాలిగా ఓట్లు కొనుగోలు చేయటం తదుపరి కోట్లను కూడ బెట్టు కోవడం మంచి పద్ధతి కాదని అది తన అభిమతం కాదని ప్రజలకు విన్నవించుకున్నారు. దీనికి సమాధానంగా పలువురు తెలుగుదేశం నాయకులు కాకతీయ తో ప్రసంగిస్తూ పలు ఆసక్తికర విషయాలు తెలిపారు. వారు డాక్టరమ్మ ను ఉద్దేశించి పలు వాక్యాలను సంధించారు. రాజకీయ నాయకులకు అప్పుడప్పుడు ప్రజాస్వామ్యం, నైతిక విలువలు, అక్రమార్జనలు లాంటి పద జాలాలు గుర్తుకు వస్తాయని వీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రమే ఈ శ్రీరంగ నీతులు, సూక్తులు గుర్తుకు వస్తాయన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఈ సూక్తులన్నీ పట్టించుకోరు. తాము ఎలాగైనా గెలవాలన్నదే ప్రధాన ధ్యేయం. గౌతమ బుద్ధునికి జ్ఞానోదయం అయినట్టు అప్పుడప్పుడు రాజకీయ నాయకులకు కూడా రాజకీయ జ్ఞానోదయం అవుతుంది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇప్పటికే కోట్లాది రూపాయలు ఖర్చుచేసి, ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఊహించి భంగపడ్డది మీరు కాదా, ప్రధానంగా అయోధ్య నుంచి రాముడు ధనరాసులతో వచ్చి ఆశీర్వదిస్తాడని భావించి, బంగ పడింది మీరు కాదా, ఆదుకుంటామని హామీలు ఇచ్చిన వ్యక్తులు సకాలంలో మీకు ఆర్థికపరమైన సహాయం చేయకపోవటంతో జ్ఞానోదయం పొందినట్టు, ఓట్లు కొనుగోలు చేస్తున్నట్టు ప్రకటించటం మీ ఆలోచన విధానానికే వదిలి పెడుతున్నాము. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మీరు 4 వార్డు ఓటర్లకు ఎన్ని ప్రలోభాలకు గురి చేశారో ఆ వార్డు ప్రజలందరికీ తెలుసు. ప్రలోభాలద్వారే వార్డు కౌన్సిలర్ గా ఎన్నిక అయిన సంగతి మీకు గుర్తుండే ఉంటుంది. అప్పుడు మీరు విద్యావంతురాలు కాదా, డాక్టరు గా మీ అంతరాత్మ ప్రలోభాలను అంగీకరించిందా? అని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు ఎన్నికలలో ఖర్చు పెట్టడం తదుపరి సంపాదించుకోవటం సహజమైన విషయమే. కనుక దయచేసి తమరు వై ఎస్ ఆర్ పార్టీ తరపున పోటీ చేస్తూ కౌన్సిలర్ లకు ఆర్థిక సహాయం చేస్తానంటూ పోలింగ్ 24 గంటల ముందు నీతి సూత్రాలను వల్లిస్తూ పరోక్షంగా వారి ఓటమికి బాధ్యులు మీరు కాదా అని ప్రశ్నించారు. ఇప్పటి కైనా చేసిన రాజకీయ తప్పును అంగీకరిస్తూ పార్టీకి, ప్రజలకు క్షమాపణ చెప్పటం మంచిదేమో ఆలోచించుకోండి. ఎప్పటి కైన ప్రజలే ఆరాధ్య దైవాలు ఓటు అనేది చాలా శక్తివంతమైనది అన్న విషయం విద్యావంతురలైన మీకు చెప్పదగ్గ విషయం కాదు. కాకతీయ విలేకరి ని కలిసిన వారిలో పలువురు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులతో పాటు పట్టణ కార్యదర్శి రంగ స్వామి తదితరులు పాల్గొన్నారు

మార్కాపురం లో అనూహ్య రాజకీయ, నాటకీయ, పరిణామాలు

మార్కాపురం, కాకతీయ : గత 2 రోజుల క్రితం కాకతీయ లో ప్రచురితమైన మాయాజాలంలో మార్కాపురం మున్సిపాలిటీ అన్న వార్త ప్రస్తుత పరిస్థితిలో నూటికి నూరు పాళ్లు నిజమేనన్న పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మార్కాపురం పట్టణంలో వై సీ పీ పార్టీ తరపున పోటీ చేయుచున్న డా. కనకదుర్గ అనూహ్యంగా ఆధ్యాత్మిక పరంగా మరియు ప్రజా స్వామ్య పరంగా మాట్లాడటం కొందరికి ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. ముఖ్యంగా ఆ పార్టీ తరపున పోటీ చేస్తున్న కౌన్సిలర్ లు మరియు కొందరు కార్యకర్తలతో పాటు కొందరు ప్రజలు కూడా ఆమె నుంచి ఏదో ఆర్థికపరమైన సహాయ, సహకారాలు అందుతాయని భావించారు. అయితే అందుకు విరుద్ధంగా ఒక మెసేజ్ ను విడుదల చేయటం ఆశ్చర్యకరం. అందులో సారాంశం ప్రకారం ప్రజాస్వామ్యాన్ని కాపాడాలంటూ తాను ఓట్లను డబ్బు రూపంతో కొనుగోలు చేయలేనని వ్యాఖ్యానించటం కొందరిని తీవ్ర సంభ్రమాశ్చర్యాలతో గురిచేసింది. మరికొందరు వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను తీవ్ర నిరాశ పరచింది. గెలుపు బాటలో వక్కలగడ్డ ఉన్నాడంటే అశ్చర్యము తో పాటు అతిశయోక్తి కాదేమో. కొందరు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఈ పరిణామంతో తమ అభ్యర్థి అయిన "వక్కలగడ్డ" కు తిరుగులేని మెజారిటీ తథ్యమన్న ధీమాను వ్యక్తపరుస్తున్నారు. గతంలో డాక్టరమ్మ గట్టి పోటీ ఇస్తుందని భావించిన వ్యక్తులకు కొంత మేర తీవ్ర నిరాశ కలిగించిందనటం వాస్తవం.

మార్కాపురం లో సైబర్ చేతి వాటం...



స్టేట్ బ్యాంకులో 70000 డిపాజిట్ చేసిన మరుక్షణమే విత్ డ్రా అయిపోయిన వైనం లబోదిబో అంటున్న లబ్ధిదారుడు. బ్యాంకు అధికారులకు కలిసి గోడు వినిపించుకోగా సైబర్ నేరంగా నిర్ధారణ.. సైబర్ పోలీసులకు ఫిర్యాదు.

నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలంటే వైసిపీని గెలిపించండి

ఓటర్లకు ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ విజ్ఞప్తి







ఉలవపాడు(కాకతీయ డివిజన్ ప్రతినిధి) నవంబర్ 2: నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలంటే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మాజీ శాసనసభ్యులు,కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జడ్పీటీసీ,ఎంపీటీసీ ఎన్నికలలో వైయస్ఆర్ సీపీ అభ్యర్థులకు ప్రజలు పట్టం కట్టాలని కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పెద్ద పట్టపుపాలెం, కరేడు గ్రామలలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు.ఈ బుర్రా మాట్లాడుతూ సందర్భంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కందుకూరు నియోజకవర్గంలో పరిస్థితి ఎలా ఉందో ప్రజలు ఆలోచించాలని కోరారు.మరోసారి పొరపాటు చేస్తే కందుకూరు నియోజకవర్గం అవినీతి పరుల చేతుల్లోకి వెళ్లిపోతుందని అన్నారు. గత ఎన్నికల సమయంలో వైయస్ జగన్ కంటే ఎక్కువగా సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చాక ఉన్న పథకాలను కూడా నిలిపివేశారన్నారు. రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరిలా అయిందని అన్నారు. ప్రస్తుతం ఎన్నికల ప్రక్రియ నిరంకుశంగా జరుగుతోందని మండిపడ్డారు.పోలింగ్ నుంచి కౌంటింగ్ వరకు అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజలు ధైర్యంగా వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

కాకతీయ గుంటూరు



దేశంలో పెరుగుతున్న హెలికాప్టర్ ప్రమాదాలు.. ప్రధాని మోదీ జోక్యం చేసుకోవాలంటున్న పైలట్ల సమాఖ్య

దేశంలో, ముఖ్యంగా హిమాలయ పర్వత ప్రాంతాల్లో వరుసగా జరుగుతున్న హెలికాప్టర్ ప్రమాదాలపై ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ పైలట్స్ (ఎఫ్ఐపీ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ప్రమాదకరమైన ధోరణిని అరికట్టేందుకు ప్రధాని నరేంద్ర మోదీ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరుతూ ఒక లేఖ రాసింది. ఇటీవల ఉత్తరాఖండ్‌లోని జోషిమఠ్ వద్ద జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది. గత కొన్నేళ్లుగా ఉత్తరాఖండ్ సహా ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కావడం ఆందోళన కలిగిస్తోందని ఎఫ్ఐపీ తన లేఖలో పేర్కొంది. ప్రస్తుతం అమల్లో ఉన్న కార్యాచరణ విధానాలు, పైలట్లకు శిక్షణ, వాతావరణ అంచనాలు, హెలిప్యాడ్ల మౌలిక సదుపాయాలు, భద్రతా నిర్వహణ వ్యవస్థల పనితీరుపై ఈ ప్రమాదాలు తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని తెలిపింది. ముఖ్యంగా కొండ ప్రాంతాల్లోని హెలికాప్టర్ కార్యకలాపాలపై పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏ సమగ్ర సమీక్ష జరపాల్సిన సమయం ఆసన్నమైందని నొక్కి చెప్పింది. చార్‌ధామ్ యాత్రలో జరుగుతున్న ప్రమాదాలపై 2025 ఆగస్టులో పార్లమెంటరీ కమిటీ కూడా తన 380వ నివేదికలో హెచ్చరించిన విషయాన్ని గుర్తుచేసింది.

పెదకాకాని దేవస్థానం ఈవోగా పి. శ్రీనివాసులు రెడ్డి బాధ్యతలు స్వీకరణ.



కాకతీయ ..గుంటూరు సిటీ నవంబర్ 2.: పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థాన నూతన కార్యనిర్వహణ అధికారిగా పి. శ్రీనివాసులు రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఈవోగా పనిచే స్తున్న గోగినేని లీలాకుమార్ 2 మాసములు వ్యక్తిగత కారణాలతో సెలవుపై వెళ్లడంతో దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు దేవదాయ శాఖ ఉప కమిషనర్ పి. శ్రీనివాసులు రెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ముందుగా ఆయన శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చ కులు వేద పండితులు ఆశీర్వచనం చేశారు.

మధుమేహ నియంత్రణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలి

ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ వి.బి. కాశ్యప జన్నాభట్ల



కాకతీయ ..గుంటూరు సిటీ నవంబర్ 2: మనదేశంలో మధుమేహం చాప కింద నీరులావేగంగా వ్యాప్తి చెందుతుందని, ప్రజలందరూ మధుమేహ వ్యాప్తి చెందే విధానాలపై శాస్త్రియఅవగాహన ఏర్పరచుకొని నిరోధంలో భాగస్వాములు కావాలని ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ వి.బి .కాశ్యప జన్నాభట్ల పిలుపునిచ్చారు .ఆదివారం ఉదయం స్థానిక బ్రాడీపేటలోని ఎస్ హెచ్ ఓ సమావేశ మందిరంలో మధుమేహం నిరోధక మాసం సందర్భంగా ఎస్ హెచ్ ఓ హైపర్ టెన్షన్ అండ్ దయాబెటిక్ క్లబ్ ,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా "మధుమేహం- కారణాలు- నిర్ధారణ పరీక్షలు- చికిత్స- నిరోధక మార్గాలు "అనే అంశంపై నిర్వహించిన శాస్త్రీయ అవగాహన సభ, ఉచిత వైద్య సలహా శిబిరంలో డాక్టర్ కాశ్యప ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు ఎస్ హెచ్ ఓ వ్యవస్థాపకులు డాక్టర్ టి సేవ కుమార్ అధ్యక్షత వహించారు. డాక్టర్ కాశ్యప ప్రసంగాన్ని కొనసాగిస్తూ నేడు ప్రతి వందమందిలో 11 మంది గుర్తించిన మధుమేహ బాధితులు ఉంటే... మరో 12 మంది గుర్తించని మధుమేహ బాధితులు ఉన్నారన్నారు .ఈ విధంగా ప్రతి కుటుంబంలో ఒకరైన మధుమేహ బాధితులు ఉంటున్నారన్నారు. మధుమేహం బారిన పడకుండా ప్రతి ఒక్కరు ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఇప్పుడు అత్యవసరమైందన్నారు. ఇప్పటికే మధుమేహ బారిన పడినవారు ఆహారం, వ్యాయామం ,మందుల ద్వారా పూర్తిగా అదుపులో ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని రక్షించుకోవాలన్నారు. అంతేగాక గుండె ,కిడ్నీ, కళ్ళు వంటి అవయవాలు.. మధుమేహం కాంప్లికేషన్లకు గురికాకుండా కాపాడుకోవాలన్నారు. ఆహారంలో జావలు ,జ్యూస్ లు తగ్గించి ముడి పదార్థాల రూపంలో తీసుకోవడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. వ్యాయామం విషయంలో ...నడకతో పాటు కండరాలు ఎక్కువగా వృద్ధి చెందే ,శక్తిని వినియోగించే వ్యాయామాలు అవసరమన్నారు. వ్యాయామం ,ఆహారంతో పాటు మందులు క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా మధుమేహాన్ని అదుపులో ఉంచుకోవాలన్నారు. ఇటీవల మధుమేహం కు సెమా గ్లోటైడ్ వంటి మందులు ఊబకాయంతో పాటు మధుమేహం నియంత్రణలో ఎంతగానో తోడ్పడుతున్నాయి అన్నారు. అలానే ఇన్సులిన్ లో కూడా వారానికి ఒకసారి మాత్రమే తీసుకుని ఇన్సులిన్ ,ఇన్సులిన్ ఇన్ హేలర్ రూపంలో తీసుకునే అవకాశం వచ్చిందన్నారు. ఇవి అందరికీ ప్రస్తుతానికి అందుబాటులో లేకపోయినా ,కొద్దికాలంలోనే అందరికీ అందుబాటులోకి రావచ్చును అన్నారు. వీటన్నిటికీ అన్న అసలు మధుమేహం బారిన పడకుండా ముందు జాగ్రత్తలు పడటం ఎంతో ఉత్తమమన్నారు. మధుమేహం బారిన పడ్డాక పరీక్షలు -వైద్యుల సలహాలు- మందులు -మళ్ళీ పరీక్షలు ఇలా ఒక విషయంలో చిక్కుకోవడం జరుగుతుందన్నారు .ప్రజలు మధుమేహం పట్ల అప్రమత్తం వ్యవహరించాల్సిన సమయం వచ్చిందన్నారు. సభాధ్యక్షులు డాక్టర్ టి సేవా కుమార్ మాట్లాడుతూ మధుమేహ నిరోధకమాసం సందర్భంగా ప్రజల్లో శాస్త్రీయ అవగాహన కలిగించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈనెలపాటు అతి తక్కువ ఖర్చుకే 86 పరీక్షల కంప్లీట్ హెల్త్ చెకప్ అందిస్తున్నామన్నారు. ఈ పరీక్షలలో విటమిన్ డి, విటమిన్ బి12, లివర్ ప్రొఫైల్, లిపిడ్ ప్రొఫైల్ ,కిడ్నీ ప్రొఫైల్, హెచ్ బి ఏ 1సి వంటి పరీక్షలు కూడా ఉంటాయన్నారు. ప్రజలందరూ మధుమేహంపై శాస్త్రీయ అవగాహన పెంచుకొని నిరోధంకు జాగ్రత్తగా తీసుకోవాలన్నారు. ఇప్పటికే డయాబెటిక్ బారిన పడినవారు కాంప్లికేషన్ బారిన పడకుండా కాపాడుకొని ఆ సాధారణ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలన్నారు. సభలో పాల్గొన్న మానవతా సచ్ఛందసేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి. ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ నెల అంతా వివిధ మధుమేహ కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఆదివారం ఒక సూపర్ స్పెషలిస్ట్ తో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు ఈ సదుపాయాలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో దంత వైద్య నిపుణులు డాక్టర్ చల్లా చైతన్య, ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి .నిర్మల రాణి ,మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వి. నాగిరెడ్డి ,మేకల రామారావు ఎం సాంబశివరావు , ఎం రాధికా రాణి తదితరులు పాల్గొన్నారు .సభానంతరం డాక్టర్ కాశ్యప మధుమేహ బాధితులను పరీక్షించి ఉచిత వైద్య సలహాలు అందజేశారు.

ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్ వన్ సైడ్ అవుతుంది

ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు

- **ప్రత్తిపాడు మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రచార జోరు.. ప్రజల్లో అభ్యర్థనల హోరు!**
- **ప్రత్తిపాడు మండలంలో నిర్విరామంగా కొనసాగుతున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం.. కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రజల్లోకి ఎమ్మెల్యే రామాంజనేయులు**



కాకతీయ,.. గుంటూరు సిటీ నవంబర్ 2: ప్రత్తిపాడు మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం నిర్విరామంగా కొనసాగుతోంది. గొట్టిపాడు మరియు ప్రత్తిపాడు గ్రామంలో కూటమి నేతలు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు కూటమి నాయకులతో కలిసి గ్రామంలో పర్యటిస్తూ కూటమి బలపరిచిన జడ్పీటీసీ అభ్యర్థి అమర్తలూరి బసవ బాబు ఎంపీటీసీ అభ్యర్థులు గుంటుపల్లి రాజేశ్వరరావు , జొన్నలగడ్డ నాగరత్నం నూతలపాటి నర్మద తాడిపోయిన కోమలి ఎమ్.లక్ష్మీ రాణి కు మద్దతుగా ఓటర్లను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో మమేకమవుతూ కూటమి అభ్యర్థులకు తమ మద్దతు తెలియజేయాలని, ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని కోరారు. కూటమి తరపున పోటీ చేస్తున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గంలో 2 వేల కోట్లకు పైగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టగా ఆ అభివృద్ధి పనులే మా కార్యాచరణకు నిదర్శనం అని, అభివృద్ధి పనులు చేపట్టిన తర్వాతే ప్రజల ముందుకు వచ్చి ఓటు అడుగుతున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూనే, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు.ప్రజల అవసరాలు, గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని, అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ పరిశీలకురాలు శ్రీమతి ఆచంట సునీత గారు, ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీ కొర్రపాటి నాగేశ్వరరావు ,రాష్ట్ర రైతు మీడియా కో ఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి శివరామ్ ప్రసాద్ , కూటమి బలపరిచిన జడ్పిటిసి మరియు ఎంపీటీసీ అభ్యర్థులు,అభిమానులు, కార్యకర్తలు,మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో టీడీపీకి పెరుగుతున్న ప్రజాదరణ.. వైసీపీకి మరో షాక్!

- **గొట్టిపాడు గ్రామంలో 30 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరిక..**
- **ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామాంజనేయులు చేస్తున్న అభివృద్ధిని మెచ్చి టీడీపీలోకి చేరికలు**



కాకతీయ.. గుంటూరు సిటీ నవంబర్ 2. ప్రత్తిపాడు మండలం , గొట్టిపాడు గ్రామంలో గుంటుపల్లి దేవేంద్రబాబు గారి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మొత్తం 30 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు పార్టీ కండువాలు కప్పి వారిని తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే రామాంజనేయులు నాయకత్వంలో జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనే సంకల్పంతో పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి ప్రజాదరణ రోజురోజుకూ పెరుగుతోందని, కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసం బలపడుతోందని,తెలుగుదేశం పార్టీ ప్రజల విశ్వాసంతో ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గుర్తింపు ఉంటుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ పరిశీలకురాలు ఆచంట సునీత , రాష్ట్ర రైతు మీడియా కో ఆర్డినేటర్ గింజుపల్లి వెంకటేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు గింజుపల్లి శివరామ్ ప్రసాద్ గ్రామ నాయకులు, గుంటుపల్లి దేవేంద్ర బాబు , ఆలపాటి పాండురంగారావు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు అభిమానులు, కార్యకర్తలు,మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

గొప్ప మానవతా మూర్తి - కీర్తిశేషులు డాక్టర్ పులిపాటి కోటేశ్వరరావు సొంతం

కె ఆర్ అండ్ డాక్టర్ పి కే ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కన్నా మాస్టర్



కాకతీయ.. గుంటూరు సిటీ నవంబర్ 2: ఐదు దశాబ్దాలు పాటు ఫిజీషియన్ గా పేద మధ్యతరగతి ప్రజలకు విశేష సేవలు అందించడంతోపాటు తాను ఆర్జించిన ధనంతో లక్షలాది రూపాయలు విద్య, ధార్మిక, సమాజ హిత కార్యక్రమాలకు అందించిన మహోన్నత వ్యక్తిత్వం డాక్టర్ పులిపాటి కోటేశ్వరరావు స్వంతమని కేఆర్ అండ్ డాక్టర్ పి కే ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కన్నా మాస్టర్ పేర్కొన్నారు. కే ర్ అండ్ డాక్టర్ పి కే ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు పులిపాటి కోటేశ్వరరావు ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక బ్రాడీపేట శిరిడి సాయి దీనజన సేవా సమితి వసతి గృహ విద్యార్థులకు నోటు, పుస్తకాలు, పెన్నులు, చేతి రుమాళ్ళు, మధ్యాహ్నం భోజనం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షులు కన్నా మాస్టర్ మాట్లాడుతూ డాక్టర్ కోటేశ్వరరావు ఏర్పాటు చేసిన కేఆర్ అండ్ డాక్టర్ పి కే ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత వసతి గృహాలు, ప్రకాశం జిల్లా గంగవరం లో వృద్ధుల వసతి గృహం, వారణాసి, తిరుపతి పుణ్యక్షేత్రాలలో పద్మశాలి సత్రాల నిర్మాణంలో భారీ విరాళాలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్టు కార్యవర్గ సభ్యులు కోట సత్యం, గుర్రం వీరయ్య, కారంపూడి వాసుదేవరావు, సిహెచ్ వి సుబ్బారావు, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, సేవాసమితి మేనేజర్ రవి, రాధా రాణి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

తుఫాను దెబ్బకు కొట్టుకుపోయిన రహదారి!

» సముద్ర కోతతో మత్స్యకారుల ఇళ్లకు ముప్పు » కోనపైపేటలో భయాందోళనలో తీర ప్రాంత ప్రజలు

కాకినాడ : ఉప్పాడ కొత్తపల్లి: తుఫాను ప్రభావంతో సముద్రం ఉగ్రరూపం దాల్చడంతో కాకినాడ జిల్లా ఉప్పాడ కొత్తపల్లి మండలం కోనపైపేట గ్రామంలో సముద్ర కోత బీభత్సం సృష్టిస్తోంది. అలల తీవ్రతకు తీర ప్రాంత రహదారి కొంతమేర కొట్టుకుపోగా, సముద్రం ముందుకు చొచ్చుకురావడంతో మత్స్యకారుల నివాస గృహాలు సైతం సముద్ర గర్భంలో కలిసిపోతున్నాయి. దీంతో తీర ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

అలల ఉద్ధృతికి ధ్వంసమైన రహదారి.. తుఫాను ప్రభావంతో భారీ అలలు ఎగసిపడుతూ తీరాన్ని తాకుతున్నాయి. సముద్రపు నీరు గ్రామం వైపు చొచ్చుకు రావడంతో తీరానికి ఆనుకుని ఉన్న రహ దారి కోతకు గురై కొంతమేర ధ్వంసమైంది. దీంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడే ప్రమాదం నెలకొంది. సముద్రం క్రమంగా భూభాగంలోకి చొచ్చుకురావడంతో తీర ప్రాంతంలో పరిస్థితి మరింత ఆందోళన కరంగా మారుతోంది.

సముద్రంలో కలుస్తున్న నివాసాలు





సముద్ర కోత ప్రభావం రహదారికే పరిమితం కాకుండా మత్స్యకారుల నివాసా లకూ విస్తరించింది. తీరానికి సమీపంలో ఉన్న ఇళ్లు అలల తాకిడికి దెబ్బతింటుం డగా, ఇప్పటికే కొన్ని గృహాలు సముద్రంలో కలిసిపోయాయి. దీంతో బాధిత కుటుంబాలు నిలువ నీడ కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచు కొస్తుందోనని స్థానికులు బిక్కుబిక్కు మంటూ కాలం గడుపుతున్నారు.

శాశ్వత రక్షణ చర్యల కోసం విజ్ఞప్తి.. తరతరాలుగా సముద్రాన్నే నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలకు సముద్ర కోత పెను సమస్యగా మారింది. ఒకవైపు నివాసాలు కోల్పోతుండగా, మరోవైపు రహదారి ధ్వంసం కావడంతో వారి జీవనాధారానికి సైతం ముప్పు ఏర్పడుతోంది. అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి, ప్రమాదకర ప్రాంతాల్లోని కుటుంబాలకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. సముద్ర కోతను అరికట్టేందుకు రక్షణ గోడలు, బలమైన తీర రక్షణ నిర్మాణాలు చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

రాహుల్.. మీరెప్పటికీ ప్రధాని కాలేరు

ఢిల్లీ : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఎప్పటికీ ప్రధాన మంత్రి కాలేరని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఒకవేళ ఆయన ప్రధాని కావాలనుకుంటే.. అది మాక్ పార్లమెంటులోనే సాధ్యమవుతుందని ఎద్దేవా చేశారు. చండీగఢ్‌లో రూ.258 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు షా ఆదివారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రసంగిస్తూ.. సిక్కులపై హత్యాకాండ (1984లో) జరిగిన నవంబరు 1వ తేదీన రాహుల్ 'చలో దిల్లీ' పేరుతో 'జల్సా' ఏర్పాటు చేశారని విమర్శించారు. దీన్ని దేశం ఎన్నటికీ మర్చిపోదని పేర్కొన్నారు. అబద్ధాలు చెప్పడం, అరాచకత్వాన్ని వ్యాప్తి చేయడం, పార్లమెంటు పని చేయకుండా అడ్డుకోవడం.. ఇవే విపక్ష పార్టీల అసలు స్వభావాలంటూ మండిపడ్డారు. "తన కుమారుణ్ని ప్రధాన మంత్రి పీఠంపై కూర్చోబెట్టాలన్న కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా కల నెరవేరడం లేదు. అందుకే వాళ్లు.. మాక్ పార్లమెంటు అనే ఓ కొత్త మార్గాన్ని కనుగొన్నారు. రాహుల్‌కు నేనొక విషయం చెప్పాలనుకుంటున్నా. మీరు ప్రధాని కావాలనుకుంటే జీవితాంతం మాక్ పార్లమెంటులోనే ఉండండి. మీరు ఎప్పటికీ భారత ప్రధానమంత్రి కాలేరు" అని స్పష్టం చేశారు. 'చలో దిల్లీ'ని దీపావళి ముగిసేవరకూ వాయిదా వేసుకోవాలంటూ దిల్లీ వర్తకులు చేసిన విజ్ఞప్తిని విపక్ష ఇండియా కూటమి నేతలు పట్టించుకోకపోవడాన్ని షా తప్పుబట్టారు. దీనివల్ల వచ్చే 3 ఎన్నికల్లో విపక్షాలు దేశ రాజధానిలో ఖాతా తెరవబోవని వ్యాఖ్యానించారు. ఇండియా కూటమి ఆదివారం చేపట్టిన 'చలో దిల్లీ' ర్యాలీని 'మూర్ఖ నాటకం'గా కేంద్ర మంత్రి జె.పి.నడ్డా పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలవలేక.. ఆ అసహనం తోనే రాజ్యాంగబద్ధ సంస్థలను కాంగ్రెస్ లక్ష్యంగా చేసుకుం టోందని భాజపా అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శించారు. కాంగ్రెస్ 'ఓటు చోరీ' ఆరోపణలపై ఎదురు దాడిలా.. కమల దళం దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి.. అరాచకత్వాన్ని తొలగించండి' పేరుతో ఆదివారం నిరసన ర్యాలీలు నిర్వహించింది. హరియాణాలోని రోహ్‌తక్‌లో ర్యాలీకి నబీన్ నేతృత్వం వహించారు. 1984 నాటి సిక్కు అల్లర్లకు కాంగ్రెస్, ఆ పార్టీ నేత రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలని డిమాండు చేస్తూ పశ్చిమ దిల్లీలోని హరినగర్‌లో భాజపా నిరసన ప్రదర్శన నిర్వహించింది. ఇండియా కూటమి చేపట్టిన 'చలో దిల్లీ' ర్యాలీని అస్తవ్యస్త ప్రదర్శనగా భాజపా పేర్కొంది. 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అక్రమమంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టింది.

ప్రభుత్వ తప్పిదాల వల్లే రాప్తాడు ఘోరం

బెంగళూరు: రాష్ట్రంలో విరివిగా పెరిగిపోయిన మత్తు పదార్థాలే అనంతపురం జిల్లా రాప్తాడు బాలిక ఘటనకు కారణమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన బాలికను బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రిలో వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ క్రమంలోనే డాక్టర్లతో మాట్లాడిన వైఎస్ జగన్.. బాలిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమెకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైఎస్ జగన్ తెలుసుకున్నారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి, వారికి ఆయన ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ... "ఏకంగా రంపం తీసుకుని స్కూల్లోకి వచ్చి ఇష్టం వచ్చినట్లు ఆడపిల్లల మీద దాడి చేశాడు. స్కూల్లో చదివే పిల్లల పరిస్థితి ఏంటి? ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో విచ్చల విడిగా గంజాయి, బెల్టు షాపులు వెలిశాయి. పిల్లలకు వీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. ప్రతి ఊరిలోనూ అవి విస??తృతంగా వ్యాపించాయి. వీటిని అరికట్టే విషయంలో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయినందుకు తలదించుకోవాలి. స్కూల్లోకి తెలియని వ్యక్తి రావడం.. రంపంతో కోయడం.. అతడు వచ్చినా కూడా ఎవరూ ఆపలేని పరిస్థితిని చూశాం" అని తెలిపారు.

కూటమి ప్రభుత్వం ఆ బాలిక కుటుంబానికి 50 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు వైఎస్ జగన్. "వైద్యానికి పూర్తిగా సాయం అందించాలి. ప్రభుత్వం నుంచి సాయం రాకుంటే వైఎస్సార్‌సీపీ వైద్యం చేయిస్తుంది. అన్ని రకాలుగా తోడుగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం ఇవ్వకపోతే మా ప్రభుత్వం వచ్చాక ఆ బాలిక కుటుంబానికి రూ.50 లక్షలు ఇస్తుంది. వైఎస్సార్‌సీపీ పార్టీకి సంబంధించిన ఆ బాలిక చిన్నాన్న.. మండల కన్వీనర్‌గా ఉన్నారు. ఇంత దారుణంగా రెడ్ బుక్‌ను అమలు చేస్తున్నారు.. కాబట్టే అరాచకాలు జరుగుతున్నాయి. 15-16 నెలల్లో ఇది తొమ్మిదో ఘటన.. కేవలం రాప్తాడులో జరిగింది. ప్రతి గ్రామంలో మద్యం, గంజాయి విచ్చలవిడిగా అందుబాటులో ఉంచుతూ రెడ్‌బుక్ రాజ్యాంగం నడుపుతున్నారు. దేవుడి దయతో పాప రికవరీ అవుతుందని వైద్యులు చెప్పారు. మనసును కుదుటపర్చే విషయం ఇది" అని వైఎస్ జగన్ తెలిపారు.

'ఓట్ బచావో... దేశ్ బచావో' ర్యాలీ..

న్యూఢిల్లీ: కేంద్రం ఎన్నికల సంఘం నిర్ణయాలు, ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష ఇండియా కూటమి 'ఓట్ బచావో... దేశ్ బచావో' ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ ర్యాలీ కారణంగా తమకు రూ. 11వేల కోట్ల మేర భారీగా వ్యాపార నష్టం వాటిల్లినట్లు ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ ఆరోపణలు చేసింది. ఈ నష్టానికి బాధ్యత ఎవరు వహిస్తారని, నష్ట పరిహారం ఎవరు చెల్లిస్తారని సీటీఐ ప్రశ్నించింది. ధన్‌తేరాస్, దీపావళి పండుగలను పురస్కరించుకుని ఢిల్లీలోని మార్కెట్లు అన్నీ కొనుగోలుదారులతో కళకళలాడాల్సిన కీలక సమయం ఇది. సరిగ్గా ఇదే తరుణంలో కూటమి ఆధ్వర్యంలో ఎన్నికల జాబితాలు, ఈసీఐ విధానాలకు వ్యతిరేకంగా రామ్‌లీలా మైదాన్‌లో భారీ బహిరంగ సభ జరిగింది. ఈ సభ కారణంగా చాందినీ చౌక్, కరోల్ బాగ్ వంటి ప్రముఖ హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లతో కలిపి సుమారు 2.5 లక్షల దుకాణాలు మూతపడ్డాయని సిటిఐ వెల్లడించింది.తద్వారా ఈ భారీ నష్టం వాటిల్లింది. ఈ భారీ నష్టంపై సీటీఐ చైర్మన్ బ్రిజేష్ గోయెల్ మాట్లాడుతూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పండుగ సీజన్ వ్యాపారాలపై భారీ ప్రభావం పడుతుందని ముందే ఊహించి.. ఈ ర్యాలీని దీపావళి తర్వాత నిర్వహించాలని మేము ప్రతిపక్ష నాయకులను కోరాము. కానీ మా విజ్ఞప్తిని పట్టించుకోలేదు. ఇప్పుడు ఈ భారీ నష్టానికి ఎవరు బాధ్యత వహిస్తారు? ఈ లోటును ఎవరు పూడుస్తారు? ర్యాలీ నిర్వహించిన నిర్వాహకులు నష్టపరిహారం చెల్లిస్తారా? అని సూటిగా ప్రశ్నించారు. మేము బీజేపీకి తొత్తులం కామని, కేవలం వ్యాపారుల సంక్షేమం కోసమే మాట్లాడుతున్నామని స్పష్టం చేశారు. ఢిల్లీకి రావాల్సిన సుమారు 3 నుండి 4 లక్షల మంది కస్టమర్లు, డీలర్లు, సరఫరాదారులు రాలేకపోవడం వల్ల వ్యాపారం పూర్తిగా స్తంభించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, వ్యాపారుల ఆందోళనలు,ఆరోపణలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందిస్తూ అధికార బీజేపీపై విరుచుకుపడ్డారు. తమ ర్యాలీకి వచ్చే ప్రజలు స్థానికంగా కొనుగోళ్లు చేసుకోవాలని తాము ముందే చెప్పామని, అయితే కన్నాట్ ప్లేస్ ప్రాంతంలో బీజేపీ శ్రేణులే కావాలి బలవంతంగా దుకాణాలను మూయించేశాయని ఆయన ఆరోపించారు.

కాకతీయ అమరావతి

మంగళవారం నవంబర్ 3 -11- 2026





నేడు మున్సిపల్

ఎన్నికల ఓట్ల లెక్కింపు!

నాగార్జున యూనివర్సిటీలో కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

అభ్యర్థుల్లో ఉత్కంఠ.. రాజకీయ పార్టీల్లో గెలుపుపై ధీమా!



గుంటూరు నవంబర్ 2 (కాకతీయ) నవంబర్ 1వ తేదీన జరిగిన మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు రంగం సిద్ధమైంది. నేడు (నవంబర్ 3) మంగళవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.ఎన్నికల పోలింగ్ ముగిసినప్పటి నుంచి అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తల్లో ఫలితాలపై తీవ్ర ఆసక్తి నెలకొంది. తమకు అనుకూలంగా ఓటింగ్ జరిగిందన్న ధీమాతో కొందరు అభ్యర్థులు ఉండగా, ప్రత్యర్థుల బలాబలాలపై మరికొందరు అంచనాలు వేసుకుంటున్నారు. పోలింగ్ సరళి, ఓటర్ల స్పందన, తమకు లభించిన మద్దతుపై ప్రధాన పార్టీల నాయకులు లెక్కలు వేసుకుంటున్నారు .గెలుపోటములపై సాగుతున్న రాజకీయ విశ్లేషణలు, అభ్యర్థుల మధ్య నెలకొన్న పోటీ నేపథ్యంలో నేటి కౌంటింగ్ ప్రక్రియ మరింత ఉత్కంఠభరితంగా మారనుంది. ఓట్ల లెక్కింపు ప్రారంభమైన తర్వాత రౌండ్ల వారీగా వెలువడే ఆధిక్యాలు అభ్యర్థుల్లో ఉత్కంఠను పెంచనున్నాయి. చివరి రౌండ్ ముగిసే వరకు ఎవరి విజయం ఖాయమవుతుందన్నది ఆసక్తికరంగా మారనుంది.కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు భద్రతా ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల భవితవ్యం నేడు తేలిపోనుండటంతో గుంటూరు రాజకీయ వర్గాల్లో ఎక్కడ చూసినా ఫలితాల చర్చే ప్రధానాంశంగా మారింది.ఎవరి అంచనాలు నిజమవుతాయి? ఎవరు విజయకేతనం ఎగురవేస్తారు? ప్రజల తీర్పు ఎవరికి అనుకూలంగా ఉండబోతోంది? అన్నది నేటి ఓట్ల లెక్కింపుతో తేలిపోనుంది.

కిరాతకుడు హేమంత్ పై కాల్పులు -- సంబరాల్లో ప్రజలు


అనంతపురం జిల్లా రాప్తాడు ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి విద్యార్థినిపై రంపంతో దాడి చేసిన ఘటన యావత్ రాష్ట్రాన్ని కలవరపాటుకు గురించేసింది. ఈ కేసుకు సంబంధించి నిందితుడు హేమంత్ పై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ సమాచారం ఇప్పుడు కొంతమందిని సంతోషానికి గురి చేసింది. ముఖ్యంగా రాప్తాడు ప్రజలు సంబరాలు చేసుకుంటున్నారు.రాప్తాడు మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన గోపిక రాప్తాడు ప్రభుత్వ పాఠశాలలో 10 వ తరగతి చదువుకుంటుంది. ఆమెకు బాబాయ్ వరసయ్యే హేమంత్ కొన్ని రోజులుగా పెళ్లి చేసుకుంటానంటూ వెంట పడుతున్నాడు. దానికి ఆ బాలిక తిరస్కరించింది. ఇది మనసులో పెట్టుకున్న హేమంత్ శనివారం తరగతి గదిలో చదువుంటుండగా చొరబడిన హేమంత్ ఎలక్ట్రిక్ రంపంతో దాడి చేసి విచక్షణారహితంగా గాయపరిచాడు. రక్తం మడుగులో పడిన గోపికను చూసి పరారయ్యాడు.రెండు రోజులుగా అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నంద్యాల జిల్లా ఆత్మకూరు అటవీ ప్రాంతంలో హేమంత్ వున్నట్లు పోలీసులకు సమాచారం వచ్చింది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసులపై దాడి చేసిన హేమంత్ పారిపోతుండగా ఆరు రౌండ్ల కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన హేమంత్ ను ఆసుపత్రికి తరలించారు.అయితే ఈ విషయం నిముషాల్లోనే రాష్ట్రం మొత్తం వ్యాపించింది. హేమంత్ పై కాల్పులు జరిపిన పోలీసులపై ప్రజలు అభినందనలతో ముంచెత్తుతున్నారు. రాప్తాడు ప్రజలైతే రాక్షసుడి పీడ విరగడవ్వాలని కోరుకుంటూ బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తం చేశారు. . రాష్ట్రంలోని ఇతరా ప్రాంతాల్లో కూడా ఇదే విధమైన స్పందన కనిపిస్తుంది. కిరాతకుడు హేమంత్ ను విడిచి పెట్ట కూడదని ప్రజలు కోరుకుంటున్నారు.


తుఫాన్ల నెల నవంబర్

అసలు కారణాలు ఏంటి?



ఒకదాని తర్వాత ఒకటిగా ఏపీని తాకుతున్న తుఫాన్లు రైతులకు తీవ్ర నష్టం చేస్తున్నాయి. ముఖ్యంగా పంట చేతికొచ్చే నవంబరు నెలలో ఏర్పడుతున్న తుఫాన్ల వల్ల రైతులు ఆర్థికంగా కోలుకోలేని విధంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా ఏపీని తాకుతున్న ఎక్కువ తుఫాన్లు అక్టోబరు, నవంబరు నెలల్లోనే నమోదు అవుతున్నాయి. మరీ ముఖ్యంగా నవంబరులో వస్తున్న తుఫాన్లు రాష్ట్రాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. దాదాపు 50 ఏళ్ల క్రితం 1977 నవంబరులో ఏపీని తాకిన పెను తుఫాన్ సుమారు పది వేల మంది ప్రాణాలు తీసింది. కోట్లాది రూపాయల ఆస్తి నష్టాన్ని మిగిల్చింది. అప్పటి నుంచి పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ లో తుఫాన్లు, వరదలు లేని సంవత్సరం అంటూ ఉండటం లేదని నివేదికలు చెబుతున్నాయి.రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ లెక్కల ప్రకారం ఏపీలో సుమారు 44 శాతం ప్రాంతం ఉష్ణమండల తుఫానులను ఎదుర్కొంటోంది. సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న ఆంధ్రప్రదేశ్ ఎప్పుడూ తుఫాన్లు, ప్రకృతి విపత్తుల వల్ల తీవ్రంగా ప్రభావితం అవుతూనే ఉంటోంది. గుంటూరు జిల్లాలో ఉన్న నిజాంపట్నం నుంచి కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నం మధ్య తీరప్రాంతం ఎక్కువగా తుఫాన్ ఉప్పెనల ముంపు ఎదుర్కొంటోందని రికార్డులు చెబుతున్నాయి. అదేవిధంగా బలమైన గాలులు, కుండపోత వర్షాల కారణంగా విస్తారమైన పంట పొలాలు ఉండే గోదావరి జిల్లాలు అధికంగా నష్టపోతున్నాయి. తూర్పు తీరమే శాపమా?మన దేశానికి తూర్పున ఉన్న బంగాళాఖాతం, అండమాన్ సముద్రంలో ఏర్పడుతున్న తుఫాన్ లు సాధారణంగా తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరా ప్రాంతాలను చేరుకుంటాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. దీంతో ఏటా ఈ రాష్ట్రాలు ఎక్కువగా నష్టపోతుంటాయి. అయితే అక్టోబరు, నవంబరు నెలల్లో ఏర్పడుతున్న తుఫాన్ల వల్ల ఎక్కువగా ఏపీ ప్రభావితమవుతోందని లెక్కలు చెబుతున్నాయి. గత 50 ఏళ్లలలో ఏర్పడిన సుమారు 30కిపైగా తుఫాన్లు ఏపీ తీరాన్ని తాకినట్లు చెబుతున్నారు. తాజాగా ఏర్పడిన మురసు నుంచి వెనక్కి లెక్కిస్తే అనేక ప్రకృతి విపత్తులు నవంబరులో ఏపీని నాశనం చేశాయని గణాంకాలు చెబుతున్నాయి.రెండు రకాల తుఫాన్లు సాధారణంగా తుఫాన్లు రెండు సందర్భాలలో ఏర్పడుతుంటాయని అంటున్నారు. రుతుపవనాలకు ముందు, రుతుపవనాల తర్వాత సముద్రంలో తుఫాన్లు ఏర్పడుతుంటాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. అంటే ఏప్రిల్, మే, అక్టోబరు, నవంబరు నెలల్లో తుఫాన్లు ఏర్పడేందుకు వాతావరణం అనుకూలంగా ఉంటుందని అంటున్నారు. ఏప్రిల్, మే నెలల్లో తుఫాన్ల వల్ల పెద్దగా నష్టం ఉండదని, కానీ పంట సీజన్ ముగింపునకు వచ్చే అక్టోబరు, నంబరు నెలల్లోనే ఎక్కువ నష్టం వాటిల్లుతోందని వివరిస్తున్నారు.ఇప్పుడే ఎందుకు?సాధారణంగా అక్టోబరు, నవంబరు నెలలో బంగాళాఖాతంలో ఎక్కువ తుఫాన్లు ఏర్పడటానికి ప్రధానంగా అనుకూలమైన సముద్ర ఉష్ణోగ్రతలు, రుతుపవనాల తిరోగమనం, వాతావరణ పరిస్థితులు కారణంగా చెబుతున్నారు. నైరుతి రుతుపవనాల కాలమంతా సముద్రం సూర్యుడి వేడిని పీల్చుకుని ఉంటుందని, దీనివల్ల నవంబర్ నాటికి సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు 26.5 సెల్సియస్ డిగ్రీల కంటె ఎక్కువగా ఉండి, తుఫాన్లకు కావలసిన ఉష్ణశక్తిని, తేమను అందిస్తాయని వివరిస్తున్నారు. అంతేకాకుండా నైరుతి రుతుపవనాలు వెనక్కి వెళ్లి, ఈశాన్య రుతుపవనాలు ప్రారంభమయ్యే సమయం కూడా కావడంతో ఈ సమయంలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటాయని అంటున్నారు. ఫలితంగా ఉపరితల గాలుల మధ్య తేడాలు తగ్గి, వాతావరణంలో అల్పపీడన ద్రోణులు బలపడి తుఫానుగా మారడానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని చెబుతున్నారు.బంగాళాఖాతంలోకి నదుల ద్వారా మంచి నీరు చేరడం వల్ల పైభాగంలో ఉండే తేలికపాటి నీటి పొర కింద ఉండే చల్లటి నీరు పైకి రాకుండా అడ్డుకుంటుందని, ఫలితంగా సముద్ర ఉపరితలం వేడెక్కి ఉంటుందని చెబుతున్నారు. ఇదే సమయంలో పసిఫిక్ మహాసముద్రం నుండి వచ్చే తుఫాను అవశేషాలు లేదా తూర్పు దిశ నుండి వచ్చే అలలు బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనాలుగా మారడానికి ప్రేరేపిస్తాయని చెబుతున్నారు. ఈ కారణాల వల్ల అక్టోబరు, నవంబరు నెలల్లో తుఫాన్లు ఏర్పడేందుకు వాతావరణం అనుకూలిస్తుందని విశ్లేషిస్తున్నారు. ఇదే కాకుండా అరేబియా సముద్రంతో పోలిస్తే బంగాళాఖాతంలో ఎక్కువ తుఫాన్లు వస్తుంటాయని, దీనికి కారణంగా ఇక్కడి భూభాగమే అంటున్నారు. బంగాళాఖాతం చుట్టూ భూమి ఉండటం, లోతు తక్కువగా ఉండటం వల్ల వాతావరణంలో వేగంగా మార్పులు సంభవిస్తున్నట్లు వాతావరణ నిపుణులు చెబుతున్నారు.









6
03 మంగళవారం
నవంబరు
2026

కాకతీయ బాపట్ల

రిలయన్స్ దూకుడుతో మార్కెట్ల పరుగులు.. 1,233 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

దేశీయ స్టాక్ మార్కెట్లు ఈ వారాన్ని భారీ లాభాలతో ప్రారంభించాయి. సోమవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి బీఎస్ఈ సెన్సెక్స్ 1,233.25 పాయింట్లు (1.66 శాతం) పెరిగి 75,692.78 వద్ద స్థిరపడింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 387.70 పాయింట్లు (1.68 శాతం) లాభపడి 23,440.80 వద్ద ముగిసింది. రెండు సూచీలూ రోజులో గరిష్ఠ స్థాయిల వద్దే ముగియడం విశేషం. రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు భారీగా పుంజుకోవడం, ముడి చమురు ధరలు తగ్గడం మార్కెట్లకు ప్రధానంగా కలిసొచ్చాయి. సెన్సెక్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ షేరు 11.64 శాతం దూసుకెళ్లింది. టాటా స్టీల్ 5.64 శాతం, అల్ట్రాటెక్ సిమెంట్ 2.75 శాతం, ఎస్‌బీఐ 2.71 శాతం, ఎన్‌టీపీసీ 2.37 శాతం, మారుతి సుజుకి 2.16 శాతం చొప్పున లాభపడ్డాయి. బజాజ్ ఫైనాన్స్, ఎల్‌అండ్‌టీ, భారత్ ఎలక్ట్రానిక్స్, హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్ షేర్లలోనూ కొనుగోళ్లు కనిపించాయి. మరోవైపు ఐటీ షేర్లలో కొంత అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ఇన్ఫోసిస్ 1.61 శాతం నష్టపోయి ప్రధాన సూచీల్లో అత్యధికంగా పడిపోయిన షేరుగా నిలిచింది.



వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం...



నవంబర్ 2 కాకతీయ జిల్లా ఇంచార్జ్: బాపట్ల నియోజకవర్గంలోని బాపట్ల మండలంగుడిపూడి, పూండ్ల, మరిపూడి, భర్తిపూడి, గోపాపురం, ఈతేరు, చుండూరుపల్లి గ్రామంలో వైసీపీ ప్రచారం జోరుగా ఊపు అందుకుంది. మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి అభ్యర్థులతో కలిసివైయస్ జగన్ గారు చేసిన మంచి ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని వివరిస్తున్న బాపట్ల నియోజకవర్గంలో ఎన్నికల ప్రచార నిర్వహించారు. వైఎస్ఆర్సిపి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతూ ఓటర్లను ఓట్ల అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి అభ్యర్థులు వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తాసిల్దార్ సలీమా



నవంబర్ 2 కాకతీయ జిల్లా ఇంచార్జ్: ప్రజలందరూ తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండాలని బాపట్ల తాసిల్దార్ సలీమా తెలిపారు. సోమవారం మురుసు తుపాను ముప్పు నేపథ్యంలో బాపట్ల మండలం పూండ్ల గ్రామంలోని లోతట్టు ప్రాంతంలో ఉన్న ఎస్టీ కాలనీ, తుపాను పునరావాస కేంద్రాన్ని తహసీల్దార్ షేక్ సలీమా పరిశీలించారు. తుపాను ప్రభావం ఎదుర్కొనేందుకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు తుపాను సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మేమందరం మీ వెంటే ఉన్నామని అధైర్య పడాల్సిన పనిలేదని ఆమె తెలిపారు.

మురసు తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు



బాపట్ల కాకతీయ (నవంబర్-2); ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొనసాగుతున్నటువంటి మురసు తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నందున విద్యుత్ సరఫరా వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యుత్ అంతరాయాలు ఏర్పడినప్పుడు వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరించేలా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి ఆదేశించారు.ప్రజలకు విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైనప్పుడు, అలాగే విద్యుత్ ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే సమాచారం అందించేందుకు బాపట్ల సర్కిల్ పరిధిలో కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. బాపట్ల సర్కిల్ కంట్రోల్ రూం నంబర్ -బాపట్ల డివిజన్- 9491052945,చీరాల డివిజన్ - 9440817597.ప్రజలకు విజ్ఞప్తి:తుఫాన్ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తెగిపడిన విద్యుత్ తీగలు, నేలకొరిగిన విద్యుత్ స్తంభాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తాకవద్దని సీఎండీ విజ్ఞప్తి చేశారు. విద్యుత్ ప్రమాదాలు సంభవించే ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు.విద్యుత్ సరఫరా అంతరాయాలు, విద్యుత్ ప్రమాదాలు లేదా ఇతర విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1912 లేదా సంబంధిత కంట్రోల్ రూమ్ నంబర్లకు సమాచారం అందించాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి. పుల్లారెడ్డి ప్రజలను కోరారు.

బెంగళూరు ఆసుపత్రికి జగన్.. రాప్తాడు బాధితురాలికి పరామర్శ

- రాప్తాడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిపై ఉన్మాది దాడి
- ఎలక్ట్రిక్ రంపంతో చేసిన దాడిలో తీవ్రంగా గాయపడ్డ బాలిక
- బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో కొనసాగుతున్న చికిత్స

అనంతపురం జిల్లా రాప్తాడులో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థినిని వైసీపీ అధినేత జగన్ పరామర్శించారు. బాధితురాలు ప్రస్తుతం బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. బాలిక ఆరోగ్య పరిస్థితి, ఆమెకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం, బాధితురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు. పార్టీ తరఫున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అక్టోబర్ 31న రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతి గదిలోనే బాధితురాలిపై ఓ ఉన్మాది (రంపపు మిషన్)తో దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ దారుణ ఘటనలో బాలిక తీవ్రంగా గాయపడింది. మెరుగైన చికిత్స కోసం ఆమెను బెంగళూరులోని మణిపాల్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమెకు నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స కొనసాగుతోంది.

జోరుగా కూటమి ఎన్నికల ప్రచారం

నవంబర్ 2 కాకతీయ జిల్లా ఇంచార్జ్: మంచి ఊపందుకున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు కర్లపాలెం మండలం చింతాయపాలెం, గాంధీనగర్, నక్కలవారిపాలెం, గణపవరం, పెదపులుగువారిపాలెం, కట్టావాద, నర్రావారిపాలెం గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలన్న ,మౌలిక వసతులు పూర్తిస్థాయిలో ప్రజల వద్దకు చేరాలన్న, ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో పని చేస్తున్న కూటమి ప్రభుత్వం ద్వారానే సాధ్యమని బూటకపు మాటలు చెప్పే వైసిపి పాలన మనకు అవసరం లేదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మెన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు ,బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు,బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు ,బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ , జెడ్పిటీసి కూటమి అభ్యర్థి నక్కల లక్ష్మీ ,ఎంపిటీసి,ఎంపిపి అభ్యర్థి చీరాల శ్రీనావాస రెడ్డి ,చింతాయపాలెం ఎంపిటీసి సెగ్మెంట్ కూటమి అభ్యర్థి కోనేటి సుందరమ్మ , గణపవరం ఎంపిటీసి సెగ్మెంట్ కూటమి అభ్యర్థి యాజలి



బుల్లెమ్మ ,పెదగొల్లపాలెం ఎంపిటీసి సెగ్మెంట్ కూటమి అభ్యర్థి బోయిన వెంకట స్వామి ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

బాపట్ల మున్సిపల్ పోరులో మేము సైతం అంటున్న మీడియా మిత్రులు

- ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అడుగులు!
- నూతన మార్పుకు శ్రీకారం అంటున్న విశ్లేషకులు

నవంబర్ 2 కాకతీయ జిల్లా ఇన్చార్జి: రాబోయే బాపట్ల మున్సిపాలిటీ ఎన్నికలలో ఎన్నడూ లేని విధంగా ఒక కొత్త వాతావరణశీ సంతరించుకుంది. ప్రజా సమస్యలపై నిత్యం గళమెత్తే మీడియా ప్రతినిధులు మేము సైతం అంటూ ఈసారి నేరుగా ఎన్నికల బరిలో నిలిచేందుకు ఉత్సాహం చూపుతున్నారు. ప్రభుత్వానికి ప్రజలకి వారధిగా ఉండే మీడియా మిత్రులుఈ విధంగా రాజకీయ ప్రవేశం చేయటం శుభసూచకం బాపట్లలోని పలు వార్డుల నుండి కౌన్సిలర్లుగా పోటీ చేసేందుకు పలువురు మీడియా మిత్రులు సిద్ధమవుతుండడం స్థానికంగా పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది.ప్రజా సమస్యలను నిత్యం వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు ప్రజా ప్రతినిధులుగా ఎన్నికైతే సమస్యలు పరిష్కారానికి మరింత సమర్థవంతంగా కృషి చేసే అవకాశం ఉంటుందని జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పాలకులు మరియు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తారని అలాంటి జర్నలిస్టులు ప్రజాప్రతినిధిగా ఉంటే వార్డులు ఇంకా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.?నిత్యం ప్రజల మధ్య ఉంటూ వార్డుల్లో ఉన్న మౌలిక వసతుల తాగునీరు, డ్రైనేజీ, రహదారులు మరియు విద్యుత్ వంటి సమస్యలపై మీడియా మిత్రులకు పూర్తి స్థాయి అవగాహన ఉంటుంది.?సమస్య ఏంటి...? దానిని అధికారుల దృష్టికి ఎలా తీసుకెళ్లాలి...? పరిష్కారం ఎలా రాబట్టాలి...? అనే అంశాలపై జర్నలిస్టులకు ఉన్న అనుభవం, మున్సిపల్ వ్యవస్థపై ఉన్న పట్టు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతగానో ఉపయోగపడతాయి.

- ప్రజా సంక్షేమమే ధ్యేయం కేవలం వార్తలు రాయడానికే పరిమితం కాకుండా, వార్డు కౌన్సిలర్లుగా ఎన్నికై ప్రజలకు ప్రత్యక్షంగా సేవ చేయాలనే తపనతోనే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని



ఆశావాహులైన జర్నలిస్టులు స్పష్టం చేస్తున్నారు.

- గతంలో ప్రజల కష్టాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వార్తల ద్వారా న్యాయం చేకూర్చిన తాము, ఇప్పుడు ప్రత్యక్ష ప్రజాప్రతినిధులుగా మారితే వార్డులను మోడల్ వార్డులుగా తీర్చిదిద్దుతామని ఆశావాహులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

ఏ సింబల్ తో వస్తారనేది ప్రశ్నార్థకం???

ఎన్నికల బరిలో పోటీ చేసే మీడియా మిత్రులు ఏ సింబల్ తో వస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది?? సింబల్ తో వస్తారా రెబల్ అభ్యర్థులుగా వస్తారా అనేది కాలమే నిర్ణయిస్తుంది ఏది ఏమైనప్పటికీ గెలుపు సునాయాసంగా ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

సూతన మార్పుకు శ్రీకారం

ఏది ఏమైనా, నిత్యం ప్రజల గొంతుకగా నిలిచే వార్తా సేకరణదారులు ఈసారి వార్డు కౌన్సిలర్లుగా పోటీకి రావడం బాపట్ల పట్టణ రాజకీయాల్లో కొత్త మార్పుకు శ్రీకారం చుట్టబోతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

చీరాల మున్సిపల్ పీఠంపై ఉత్కంఠ!

- ముగ్గురు మహిళా అభ్యర్థుల మధ్య హోరాహోరీ పోరు
- హనీ స్పందన, దివ్య సుధాకర్, షైర్లి మధ్య ఆసక్తికర పోటీ
- 44 వార్డుల్లో 72.54 శాతం పోలింగ్.. మహిళా ఓటర్లదే పైచేయి
- ఇద్దరు వైద్యులు.. ఒక విద్యావంతురాలు.. నేడు ఓట్ల లెక్కింపుపై సర్వత్రా ఆసక్తి

చీరాల, నవంబరు 2, కాకతీయ: చీరాల మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగియడంతో రాజకీయ పార్టీల్లో ఫలితాలపై ఉత్కంఠ నెలకొంది. మున్సిపాలిటీలోని 44 వార్డులకు జరిగిన ఎన్నికల్లో ఏ పార్టీ ఆధిపత్యం సాధించనుంది? మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ఏ పార్టీ కైవసం చేసుకోనుంది? అన్న అంశాలపై రాజకీయ వర్గాలతో పాటు పట్టణ ప్రజల్లోనూ ఆసక్తి నెలకొంది. ఈ ఎన్నికల్లో మొత్తం 72.54 శాతం పోలింగ్ నమోదైంది. పురుష ఓటర్లు 24,154 మంది, మహిళా ఓటర్లు 26,304 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్లు 2,150 మంది అధికంగా ఓటు వేయడం ఈ ఎన్నికల్లో ప్రత్యేకతగా నిలిచింది. మొత్తం 50,458 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. 44 వార్డులకు జరిగిన ఈ ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాల ద్వారా పోలింగ్ నిర్వహించారు. ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థులకు బ్యాలెట్ పత్రాలపై రబ్బరు ముద్ర వేసి ఓట్లు వేశారు. పోలింగ్ ముగియడంతో బ్యాలెట్ పత్రాలను ఎన్నికల అధికారులు భద్రపరిచారు. నవంబరు 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరగనుండటంతో అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు ఫలితాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



పదవి రాజకీయంగా ప్రతిష్టాత్మకంగా మారింది.

మూడు పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారిన చైర్మన్ పోరు

చీరాల మున్సిపల్ చైర్మన్ పదవికి మూడు ప్రధాన పార్టీల నుంచి ముగ్గురు మహిళా అభ్యర్థులు పోటీలో ఉండటంతో ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. తెలుగుదేశం పార్టీ తరఫున యరిచర్ల హనీ స్పందన, కాంగ్రెస్ పార్టీ తరఫున మేడిద దివ్య సుధాకర్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఇస్తర్ల షైర్లి బరిలో నిలిచారు.

ఈ ముగ్గురు అభ్యర్థులు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడం మరో విశేషం. వీరిలో ఇద్దరు వైద్యులు కాగా, మరొకరు విద్యావంతురాలు. ముగ్గురు మహిళా అభ్యర్థుల మధ్య సాగిన ఈ పోటీ చీరాల మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీంతో మూడు పార్టీలకు చైర్మన్ అధికార కూటమి తరఫున తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, వైఎస్సార్ కాంగ్రెస్ తమ అభ్యర్థుల విజయంపై ఆశలు పెట్టుకున్నాయి. ఎన్నికల ప్రచారంలో ఆయా పార్టీలు చేసిన హామీలు, అభ్యర్థుల వ్యక్తిగత పరిచయాలు, స్థానిక సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఓటర్ల నిర్ణయంపై ఎంతవరకు ప్రభావం చూపాయన్నది ఫలితాల అనంతరం స్పష్టంకానుంది.

44 వార్డుల్లో ఎవరి ఆధిపత్యం?

మున్సిపాలిటీలోని 44 వార్డుల్లో ఏ పార్టీ అత్యధిక స్థానాలు సాధిస్తుంది? ఏయే వార్డుల్లో ఏ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారు? ఓటర్లు ఒకే పార్టీకి మద్దతు తెలిపారా? లేక వార్డులవారీగా భిన్నమైన తీర్పు ఇచ్చారా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఎన్నికల ప్రచారం సందర్భంగా అభ్యర్థులు, పార్టీ నాయకులు ఓటర్లను ఆకట్టుకునేందుకు విస్తృతంగా ప్రయత్నించారు. అయితే ఓటర్లు తమ నిర్ణయాన్ని ఇప్పటికే బ్యాలెట్ పత్రాల ద్వారా వెల్లడించారు. ఇప్పుడు ఆ తీర్పు ఎవరికి అనుకూలంగా ఉండనుందో తెలుసుకోవాలంటే ఓట్ల లెక్కింపు వరకు వేచి చూడాల్సిందే.

నేడు తేలనున్న రాజకీయ భవితవ్యం.. మొత్తంగా చీరాల మున్సిపల్ ఎన్నికలు మూడు ప్రధాన పార్టీలకు కీలకంగా మారాయి. 44 వార్డుల్లో ఏ పార్టీకి మెజారిటీ స్థానాలు దక్కుతాయి? చైర్మన్ పదవికి పోటీ పడుతున్న యరిచర్ల హనీ స్పందన, మేడిద దివ్య సుధాకర్, ఇస్తర్ల షైర్లిలలో విజయం ఎవరిని వరిస్తుంది? ఇద్దరు వైద్యులు, ఒక విద్యావంతురాలి మధ్య సాగిన ఈ పోటీలో మున్సిపల్ పీఠాన్ని అధిరోహించేది ఎవరు? అన్న ప్రశ్నలకు నవంబరు 3వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపుతో సమాధానం లభించనుంది. చీరాల మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు ఏ పార్టీకి అనుకూలంగా ఉండనుందో, రానున్న రోజుల్లో మున్సిపల్ పాలనపై ఎవరు ఆధిపత్యం సాధించనున్నారో తేలనుంది. ప్రజాస్వామ్యంలో ఓటరు తీర్పే అంతిమం కావడంతో చీరాల పట్టణం ఎన్నికల ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది.

రాప్తాడు ఉన్మాది ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల కీలక ప్రకటన.. కాలు కోల్పోనున్న హేమంత్?

రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై దాడికి పాల్పడి, పోలీసుల కాల్పుల్లో గాయపడిన నిందితుడు హేమంత్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు కీలక వివరాలు వెల్లడించారు. అతడి కుడి కాలును తొలగించే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం హేమంత్ అనంతపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ.. నిందితుడు హేమంత్ కుడి కాలుకు రక్త సరఫరా బాగా తగ్గిపోయిందని తెలిపారు. దీనివల్ల కాలులోని కొంత భాగాన్ని తొలగించాల్సి రావొచ్చని ఆమె పేర్కొన్నారు. రక్త ప్రసరణ ఎందుకు తగ్గిందో ఆపరేషన్ సమయంలోనే స్పష్టత వస్తుందని, ఒకవేళ రక్త సరఫరా పునరుద్ధరణ కాకపోతే కండరాలు పూర్తిగా దెబ్బతింటాయని వివరించారు. కాగా, బాలికపై దాడి అనంతరం పరారైన హేమంత్ కోసం 15 పోలీసు బృందాలు గాలించాయి. ఆత్మకూరు అటవీ ప్రాంతంలో అతడిని గుర్తించి అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా, నిందితుడు పోలీసులపై రాళ్లతో దాడికి పాల్పడ్డాడు. దీంతో పోలీసులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారు. ఈ ఘటనలో హేమంత్ రెండు కాళ్లకు బుల్లెట్ గాయాలయ్యాయి.

ఏపీ రెండు రకాల వైపరీత్యాలతో సతమతమవుతోంది.. తక్షణమే సాయం అందించండి: కేంద్రబృందంతో చంద్రబాబు

- అర్నబ్ తుపాను నష్టం అంచనా వేసేందుకు ఏపీలో పర్యటిస్తున్న కేంద్రబృందం
- కేంద్రబృందంతో సమావేశమైన సీఎం చంద్రబాబు
- అర్నబ్ తుపాను వల్ల ప్రాథమికంగా రూ.4,526 కోట్ల నష్టం వాటిల్లినట్టు చంద్రబాబు వెల్లడి
- రాష్ట్రానికి త్వరితగతిన సాయం అందించాలని కేంద్ర బృందానికి సీఎం విజ్ఞప్తి
- ఒకవైపు కరవు, మరోవైపు తుపానులతో ఏపీ ఇబ్బందులు పడుతోందని వెల్లడి



అర్నబ్ తుపాను కారణంగా రాష్ట్రానికి ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.4,526 కోట్ల మేర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. తుపాను నష్టాన్ని అంచనా వేసేందుకు రాష్ట్రంలో పర్యటిస్తున్న కేంద్ర బృందంతో సోమవారం ఆయన సమావేశమై పరిస్థితిని వివరించారు. ఈ కష్టకాలంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రాన్ని ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తుపాను సమాచారం అందిన వెంటనే స్పందించి, నష్టాన్ని అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీ), ఆధునిక టెక్నాలజీని సమర్థంగా ఉపయోగించుకోవడం వల్లే ప్రాణనష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగాం. తుపాను నష్టంపై ప్రాథమిక నివేదికను వెంటనే కేంద్రానికి పంపించాం" అని తెలిపారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఒక విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటోందని, ఒకవైపు రాయలసీమలో ఎల్ నినో వంటి తీవ్ర కరవు పరిస్థితులు నెలకొంటే, మరోవైపు కోస్తా ప్రాంతం వరుస తుపానులతో అతలాకుతలమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అర్నబ్ తుపాను మిగిల్చిన నష్టం నుంచి కోలుకోకముందే 'మురసు' రూపంలో మరో తుపాను ముప్పు పొంచి ఉందని గుర్తుచేశారు. తుపాను ప్రభావంతో వ్యవసాయ, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని సీఎం వివరించారు. ముఖ్యంగా కొబ్బరి, అరటి తోటలు పూర్తిగా నేలమట్టమయ్యాయని తెలిపారు. కరవును తట్టుకునేందుకు రాయలసీమ రైతులను ఉద్యాన పంటల వైపు ప్రోత్సహిస్తుంటే, ఇప్పుడు ఆ పంటలు కూడా తుపానుల బారిన పడటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆక్వా కల్చర్ రంగానికి కూడా భారీ నష్టం వాటిల్లిందని, మత్స్యకారుల పడవలు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు. విద్యుత్, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. గతంలో హుద్ హుద్, తిత్లీ, మొంథా వంటి తుపానులు కూడా రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీశాయని ప్రస్తావించారు. ప్రస్తుతం 7 వేల మంది సిబ్బందితో విద్యుత్ పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని, సహాయక చర్యలను ఆర్టీజీఎస్ ద్వారానే పర్యవేక్షిస్తున్నామని సీఎం వివరించారు. కేంద్ర బృందం త్వరితగతిన తమ సిఫార్సులను కేంద్రానికి అందించి, రాష్ట్రానికి నష్టపరిహారం అందేలా చూడాలని కోరారు. కేంద్రం అందించే సత్వర సాయం, ఈ కష్టకాలంలో రాష్ట్రానికి ఎంతో ఊరటనిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు.

మురసు తుపాను ఎఫెక్ట్: ఏపీలో పలు జిల్లాల్లో స్కూళ్లు, కాలేజీలకు సెలవు

- మురసు తుపాను హెచ్చరికలతో ఏపీ అప్రమత్తం
- పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటన
- నెల్లూరు--నర్సాపురం మధ్య ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం
- కృష్ణా, గుంటూరు సహా ఐదు జిల్లాలకు రెడ్ అలర్ట్
- గంటకు 110 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచన

బంగాళాఖాతంలో ఏర్పడిన 'మురసు' తుపాను తీవ్రరూపం దాల్చడంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందుజాగ్రత్త చర్యగా కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించింది. నవంబర్ 2వ తేదీన (సోమవారం) స్కూళ్లు, కాలేజీలను మూసివేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లు అధికారికంగా ఆదేశాలు జారీ చేశారు. బాపట్ల జిల్లాలో రేపు కూడా సెలవు ప్రకటించారు. భారత వాతావరణ శాఖ (×వీణ) అంచనాల ప్రకారం, 'మురసు' తీవ్ర తుపానుగా బలపడి, నవంబర్ 2 అర్ధరాత్రి నుంచి 3వ తేదీ తెల్లవారుజాము మధ్య నెల్లూరు--నర్సాపురం మధ్య, ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం ఉంది. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగానికి చేరవచ్చని హెచ్చరించింది. ఈ హెచ్చరికల నేపథ్యంలో కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, ఏలూరు జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా సెలవు వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేశారు. బాపట్ల జిల్లాలో నవంబర్ 2, 3 తేదీల్లో రెండు రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. తుపాను ప్రభావం ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న కృష్ణా, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు సూచించారు. ఈ సెలవులను తదుపరి ప్రభుత్వ సెలవు రోజుల్లో భర్తీ చేయనున్నట్లు విద్యాశాఖ వర్గాలు తెలిపాయి. తుపాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అధికార యంత్రాంగం సహాయక చర్యలకు సిద్ధంగా ఉంది.

కాకతీయ పల్నాడు
7
03 మంగళవారం నవంబరు 2026



మరో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

కాకతీయ న్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, నవంబర్ 2: రానున్న ఐదు రోజుల పాటు మాచర్ల పట్టణంలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో నగర వరద ముప్పుపై సంబంధిత హెచ్చరికలు వెలువడ్డాయి. భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాం తాలు జలమయమయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అవసరమైతే తప్ప ఎవరూ బయటకు వెళ్లరాదని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాల సమయంలో అనవసరంగా బయటకు వెళ్లకుండా ఉండాలని, వరద నీరు ప్రవహించే ప్రాంతాల్లో ప్రయాణాలు చేయవద్దని, వాయిదా వేసుకోవడం మంచిది అని అధికారులు సూచించారు. ప్రజలు వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, అధికారుల సూచనలు పాటించాలని కోరారు.

దాతృత్వంతో పాఠశాలకు నీటి వసతి

విద్యార్థుల త్రాగనీటి సౌకర్యార్థం సబ్‌మెర్సిబుల్ మోటారు, సామగ్రి అందజేత



కాకతీయ – శావల్యాపురం: పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు, ఇతర మౌళిక అవసరాలకు ఇబ్బందులు కలగకుండా దాతలు ముందుకు రావడం అభినందనీయమని చిన్నకంచెర్ల ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాదాల వెంకట రామకోటేశ్వరరావు అన్నారు. మండలంలోని వైకల్లు గ్రామానికి చెందిన మేక బాలకృష్ణ చిన్నకంచెర్ల ఎంపీయూపీ పాఠశాలకు నీటి వసతి కల్పించేందుకు సబ్‌మెర్సిబుల్ మోటారుతో పాటు అవసరమైన సామగ్రిని సోమవారం బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ పాఠశాల అవసరాన్ని గుర్తించి స్వచ్ఛందంగా సహకారం అందించిన బాలకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన అందించిన సహకారం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మేక బాలకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు.

హరీష్ దంపతులను కలిసిన ఎన్ఆర్ఐ విభాగం, టీడీపీ నాయకులు



కాకతీయ – వినుకొండ: ఎన్ఆర్ఐ విభాగం నాయకుడు నల్లదిమ్మ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు గొనుగుంట్ల హరీష్, సత్య దంపతులను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీష్ దంపతులు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవలో భాగస్వాములు కావాలని కోరారు. వినుకొండ అభివృద్ధికి వారి ఆలోచనలకు ఎన్ఆర్ఐ విభాగం పూర్తి మద్దతు అందిస్తుందని తెలిపారు. రానున్న సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు.

కూటమి ఐక్యతతో ముందుకు సాగాలి: ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు





కాకతీయ – నూజెండ్ల: కూటమి ఐక్యతే మన బలమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. నూజెండ్ల మండలంలోని త్రిపురాపురం, గొల్లపాలెం, ములకలూరు, పువ్వాడ, కొండలరాయుడుపాలెం గ్రామాల్లో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి వెంకట బాలప్రసాద్‌కు మద్దతుగా ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. మిత్రధర్మాన్ని పాటిస్తూ జనసేన పార్టీ గ్లాసు గుర్తుపై పోటీ చేస్తున్న అభ్యర్థికి మద్దతు తెలపాలని కోరారు. 2029లో మరోసారి చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలనే లక్ష్యంతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, నిశంకర శ్రీనివాసరావు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

మురుసు తుఫానుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కాకతీయ – వినుకొండ: మురుసు తుఫాను ప్రభావంతో నవంబర్ 2, 3, 4 తేదీల్లో వినుకొండ మండలంలో గంటకు 100--110 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు, భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని, ఆహారం, తాగునీరు, మందులు ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. తెగిపడిన విద్యుత్ తీగలను తాకవద్దని, వరద నీటిలో ప్రయాణించవద్దని హెచ్చరించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని కోరారు. అత్యవసర సహాయం కోసం 96429 76534 కంట్రోల్ రూమ్ నంబర్‌ను సంప్రదించాలని అధికారులు తెలిపారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించని రోడ్డు నిర్మాణం.. అధికారుల తీరుపై సీపీఎం నేతల ఆగ్రహం

వారంలోనే బీటలు వారిన తారు రోడ్డు.. ప్రశ్నిస్తే కేసుల బెదిరింపులు





కాకతీయ – శావల్యాపురం: మండలంలోని చిన్నకంచెర్ల నుంచి విఠంరాజుపల్లి వరకు నిర్మిస్తున్న తారు రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదని సీపీఎం నాయకులు ఆరోపించారు. సుమారు 7 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ. 3.40 కోట్లకు కాంట్రాక్ట్ తీసుకున్న పృథ్వీ కన్‌స్ట్రక్షన్స్ పనుల్లో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చిన్నకంచెర్ల నుంచి పిచికలపాలెం పొలిమేర వరకు వేసిన రోడ్డు వారం రోజులకే బీటలు వారిందని, కంకర చేతితో తడిమితే ఊడివస్తోందని, కొన్ని చోట్ల గడ్డి మొలిచిందని తెలిపారు. కల్వర్టుల స్థానంలో సిమెంట్ పైపులు వేసి పనులు చేస్తున్నారని విమర్శించారు. నాణ్యతపై ప్రశ్నించిన గ్రామస్తులను ఏఈ, కాంట్రాక్టర్ బెదిరించినట్లు ఆరోపించారు. రోడ్డు పక్కన గ్రావెల్ వేయకుండా పొలాల్లోని మట్టిని వినియోగించేందుకు ప్రయత్నించారని పేర్కొన్నారు. అధికారులు కాంట్రాక్టర్‌కు వత్తాసు పలుకుతూ రైతుల ప్రశ్నలను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ఉన్నతాధికారులు తక్షణమే రోడ్డు పనులను పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలతో తిరిగి నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా స్థాయిలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కె.వి.ఆర్. మోహన్‌చంద్, నాయకులు గణపర్తి వెంకటేశ్వర్లు, దుగ్గెంపూడి చిన్న వెంకయ్య, రైతులు పోట్ల శ్రీనివాసరావు, డి.వెంకటేశ్వర్లు, జాగర్లమూడి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులు ప్రభుత్వం ప్రకటించిన ధరలకే బియ్యం అమ్ముతారా లేక ప్రజలను దోచుకుంటారా...!?

అధికారుల తనిఖీలతో బియ్యం వ్యాపారుల్లో కలకలం.. దాడుల సమయంలో పరారైన వ్యాపారులు..?




చిలకలూరిపేట: నవంబర్ 3.కాకతీయ: అధిక ధరలకు బియ్యం విక్రయిస్తున్న వ్యాపారులపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దృష్టి సారించారు. వినియోగదారులకు న్యాయమైన ధరలకు బియ్యం అందించాల్సి ఉండగా, కొందరు వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు అధికారులు తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బియ్యం వ్యాపార కేంద్రాలపై విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించడంతో వ్యాపార వర్గాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. అధికారులు తనిఖీలకు వచ్చిన విషయం తెలుసుకున్న కొందరు వ్యాపారులు అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. ప్రజలకు నిత్యావసరమైన బియ్యాన్ని అధిక ధరలకు విక్రయిస్తూ వినియోగదారులపై అదనపు భారం మోపుతున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. బియ్యం నిల్వలు, విక్రయ ధరలు, కొనుగోలు రికార్డులు, వ్యాపార లావాదేవీలపై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అధికారుల తనిఖీలతో సరిపెట్టకుండా అధిక ధరలకు బియ్యం విక్రయిస్తున్న వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారాలు నిర్వహించే వారిపై నిరంతర నిఘా ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారుల దాడులతో పరారైన వ్యాపారులు ఎవరు..? అధిక ధరలకు బియ్యం విక్రయిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోనున్నారు..? అన్నది ఇప్పుడు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది.

మాచర్ల మున్సిపల్ రీపోలింగ్ ప్రశాంతం: 59 శాతం ఓటింగ్ నమోదు



మాచర్ల, కాకతీయ న్యూస్ నవంబర్ 02: మాచర్ల పట్టణంలోని 23,1 23,2వ వార్డు మున్సిపల్ ఎన్నికల రీపోలింగ్ సోమవారం అత్యంత ప్రశాంత వాతావరణంలో ముగిసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ వార్డులో మొత్తం 1,213 ఓట్లు ఉండగా, 727 ఓట్లు పోలయ్యాయి. దీనితో 23వ వార్డులో 59 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. స్థానిక ప్రజలు ఎటువంటి భయాందోళనలు లేకుండా ఓటు హక్కును వినియోగించుకోవడంతో అధికారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

విశాఖ ఓటింగ్ లెక్కల్లో మతలబేంటి?



- పోలింగ్ ముగిశాక ఆరు శాతం ఓట్లు ఎలా పెరిగాయి?
- 50.2 నుంచి 56.32 శాతానికి.. ఓటింగ్ లెక్కల్లో అంతుచిక్కని మార్పు!
- ఓటింగ్ గణాంకాలపై సీపీఐ సమరశంఖం
- కేంద్రాలవారీగా ఓట్ల లెక్కలు వెల్లడించాలి.. ఈశ్వరయ్య డిమాండ్
- ప్రకటించిన గణాంకాల్లో పరస్పర వైరుధ్యాలపై సీపీఐ నిలదీత.. సమగ్ర విచారణకు డిమాండ్

అమరావతి: విశాఖలో ఓటింగ్ శాతంపై రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాలు రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీశాయి. పోలింగ్ ముగిసిన తర్వాత ప్రకటించిన ఓటింగ్ శాతానికి, ఆ తర్వాత వెల్లడించిన గణాంకాలకు మధ్య భారీ వ్యత్యాసం కనిపించడంపై భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. తొలుత 50.2 శాతం పోలింగ్ నమోదైనట్లు ప్రకటించి, అనంతరం 51.47 శాతంగా పేర్కొని, మరుసటి రోజు ఉదయానికి 56.32 శాతానికి పెరిగినట్లు వెల్లడించడంపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ప్రశ్నల వర్షం కురిపించారు. పోలింగ్ ముగిసిన తర్వాత దాదాపు ఆరు శాతం ఓట్లు అదనంగా ఎలా నమోదయ్యాయని ఆయన ప్రశ్నించారు.లిలి ఈ ఓట్లు ఎప్పుడు పోలయ్యాయి? ఏయే పోలింగ్ కేంద్రాల్లో నమోదయ్యాయి? పోలింగ్ ముగిసిన సమయానికి ఉన్న లెక్కలకు, తదుపరి ప్రకటించిన గణాంకాలకు మధ్య వ్యత్యాసానికి కారణాలేమిటి? అంటూ ఎన్నికల సంఘాన్ని నిలదీశారు. ఒకే ఎన్నికకు సంబంధించి వేర్వేరు సమయాల్లో వేర్వేరు ఓటింగ్ శాతాలు ప్రకటించడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రకటించిన 51.47 శాతం గణాం కాలకు, ఆ తర్వాత వెల్లడైన 56.32 శాతానికి మధ్య ఉన్న తేడాను ఎన్నికల సంఘం వివరించాలని డిమాండ్ చేశారు.

ఆలస్యంగా వచ్చిన సమాచారం పేరుతో లెక్కలు మారాయా?

పోలింగ్ ముగిసిన తర్వాత కొన్ని గంటల వ్యవధిలోనే ఓటింగ్ శాతం గణనీయంగా పెరగడానికి కారణం ఏమిటో స్పష్టం చేయాలని ఈశ్వరయ్య కోరారు. పోలింగ్ కేంద్రాల నుంచి ఆలస్యంగా సమాచారం అందిందా? గణాంకాల సవరణ జరిగిందా? సాంకేతిక కారణాలున్నాయా? లేక మరేదైనా కారణమా? అన్నది అధికారికంగా వెల్లడించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు.

కేంద్రాలవారీగా లెక్కలు బయటపెట్టాలి!

కేవలం శాతం ప్రకటించి చేతులు దులుపుకోవడం కాకుండా, ప్రతి పోలింగ్ కేంద్రంలో నమోదైన ఓట్ల సంఖ్య, మొత్తం ఓటర్ల సంఖ్య, పోలింగ్ ముగింపు సమయం, మొదట పంపిన గణాంకాలు, అనంతరం చేసిన సవరణల వివరాలను బహిరంగంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో సంబంధిత రికార్డులను ధ్రువీకరించాలని కోరారు.

ఓటింగ్ గణాంకాలపై రాజకీయ పార్టీలు, ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయకుండా కౌంటింగ్ ప్రక్రియ ముందుకు సాగడం సరికాదని ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు నమ్మకం కలిగించాల్సిన బాధ్యత ఎన్నికల సంఘానిదేనని స్పష్టం చేశారు. అనుమానాలకు తావులేకుండా సమగ్ర విచారణ జరిపి, విశాఖ ఓటింగ్ శాతంలో వచ్చిన మార్పులకు సంబంధించిన వాస్తవాలను ప్రజల ముందుంచాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు.

వినుకొండలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధం



కాకతీయ – వినుకొండ: వినుకొండ పురపాలక సంఘం ఎన్నికల ఓట్ల లెక్కింపు మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కమిషనర్ శివరామ ప్రసాద్ తెలిపారు. మొత్తం 18 టేబుళ్లపై తొలుత పోస్టల్ బ్యాలెట్లను లెక్కించి, అనంతరం రెండు రౌండ్లలో 36 వార్డుల ఓట్ల లెక్కింపు చేపడతామని వెల్లడించారు. వార్డుల ఫలితాల అనంతరం చైర్మన్ అభ్యర్థుల ఓట్లను లెక్కిస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని, పెన్ను, పేపర్ మాత్రమే తీసుకెళ్లాలని స్పష్టం చేశారు.

మురుసు తుఫాను నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల పరిశీలించిన .. రెవెన్యూ డివిజనల్ అధికారి బాలకృష్ణ



కాకతీయ నూజెండ్ల మండలంలోని మురసు తుఫాను నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల పరిశీలన నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారి బాలకృష్ణ నూజెండ్ల తాసిల్దార్ మురసు తుఫాను ప్రభావంతో ముందస్తు చర్యల్లో భాగంగా నూజెండ్ల మండలం కమ్మవారిపాలెం ఎస్టీ కాలనీలోని లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. వర్షాల కారణంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తహసీల్దార్‌తో కలిసి పరిస్థితిని సమీక్షించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజల భద్రతకు అవసరమైన చర్యలపై దృష్టి సారించారు. మండలం లోని ఉప్పలపాడు గ్రామం వద్ద గుండ్లకమ్మ వాగును పరిశీలించారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మురుసు తుఫానుపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కాకతీయ – శావల్యాపురం: మురుసు తుఫాను ప్రభావంతో నవంబర్ 2 నుంచి 4వ తేదీ వరకు మండలంలో గంటకు 80 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తహశీల్దార్ అర్జున్ నాయక్ హెచ్చరించారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఆహారం, తాగునీరు, మందులు ముందుగానే సిద్ధం చేసుకోవాలని, విద్యుత్ తీగలను తాకవద్దని, వరద నీటిలో ప్రయాణించవద్దని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. అత్యవసర సహాయం కోసం 9182585314 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో సీతారామయ్య, వ్యవసాయ అధికారి సురేంద్రబాబు పాల్గొన్నారు.

మురుసు తుఫాను నేపథ్యంలో అధికారులు రైతులకు అవగాహన సదస్సులు



కాకతీయ వినుకొండ మురసు తుఫాను నేపథ్యంలో మండలంలోని నరగాయపాలెం, తిమ్మాయపాలెం గ్రామాలలో మండల వ్యవసాయ మరియు ఉద్యాన అధికారులు సోమవారం పర్యటించి రైతులకు ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. తుఫాను ముప్పు నుంచి పంటలను కాపాడుకోవడానికి రైతులు పాటించాల్సిన జాగ్రత్తలు: మిరప, కంది, పొగాకు పొలాలలో వర్షపు నీరు నిలవకుండా చేయాలి వరి పొలాల్లోనూ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలి.కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటను వాతావరణ పరిస్థితులను బట్టి వీలైనంత త్వరగా కోసుకోవాలి. ఎరువులు, విత్తనాలు, పురుగు మందులను తేమ తగలకుండా భద్రపరుచుకోవాలి. వాలిపోయిన మొక్కలను సరిచేసి మొదలు చుట్టూ మట్టిని ఎగదోయాలి. మొక్కలు పాలిపోతే లీటరు నీటికి 5 గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్, 5 గ్రాముల 19:19:19 కలిపి పిచికారి చేయాలి. ఇనుప లోపానికి 10 లీటర్ల నీటికి 50 గ్రాముల అన్నభేది, నిమ్మరసం కలిపి పిచికారి చేయాలి. బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్ల నివారణకు 10 లీటర్ల నీటికి 30 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్ మరియు 1 గ్రాము స్టెప్టోసైక్లిన్ కలిపి పిచికారి చేయాలి.వర్షాలు కురిసే సమయంలో ఎరువులు, పురుగుమందులు పిచికారి చేయకూడదు. నేల అదును చూసి గొర్రుతో అంతర కృషి చేయాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఉద్యాన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యువ సంచలనాన్ని నిరుత్సాహపరుస్తున్నారు: టీమిండియాపై శ్రీకాంత్ అసంతృప్తి



టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి అవకాశాలు కల్పించకపోవడంపై భారత మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని టీమ్ మేనేజ్‌మెంట్ వైఖరిని తప్పుబట్టాడు. న్యూజిలాండ్‌తో జరిగిన చివరి టీ20లో వైభవ్‌ను పక్కన పెట్టడాన్ని ప్రశ్నిస్తూ, యాజమాన్యంపై విమర్శలు గుప్పించాడు. "వైభవ్ సూర్యవంశీకి వరుసగా అవకాశాలు ఇవ్వండి. ముగ్గురు ఓపెనర్లకు ఓ స్పష్టత ఇవ్వండి. మీలో ఒకరు మూడు మ్యాచ్‌లు ఆడతారు, మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో మరొకరికి అవకాశం ఇస్తామని చెప్పండి. అలా కాకుండా వైభవ్‌ను బెంచ్‌పై కూర్చోబెట్టడం సరికాదు. ఐర్లాండ్‌తో జరిగిన ఆ రెండు మ్యాచ్‌ల్లోనే ఆడించాల్సింది. అక్కడే తప్పు చేశారు. ఆ తర్వాత భారత్‌కు వచ్చిన వెస్టిండీస్ జట్టుపై కూడా వైభవ్‌కు అవకాశం ఇవ్వలేదు. ఆ బౌలింగ్ దళంపై ఈ వయసులో నేను కూడా పరుగులు చేయగలను" అని ఘాటుగా వ్యాఖ్యానించాడు.యువ ఆటగాళ్లను ప్రోత్సహించాల్సింది పోయి నిరుత్సాహపరుస్తున్నారని శ్రీకాంత్ ఆవేదన వ్యక్తం చేశాడు.

బిల్లు ఎగ్గొట్టిన ప్రబుద్ధులు



ఎల్. ముత్యాలబాబు, చీరాల
కోటేశ్వరరావు, చెరుకుపల్లి
పాముల చిననారాయణ, కనిగిరి
షేక్ సుబాని, పొన్నూరు

దేశంలో పత్రికా స్వేచ్ఛ పతనం



న్యూఢిల్లీ: దేశంలో పత్రికా స్వేచ్ఛ ప్రస్తుత స్థితిగతులపై మీడియా సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. రిపోర్టర్స్ విత్‌ఔట్ బోర్డర్స్ విడుదల చేసిన 2026 ప్రపంచ పత్రికా స్వేచ్ఛ సూచికలో భారత్ 157వ స్థానానికి పడిపోయింది. ఈ నేపథ్యంలో ఆదివారం న్యూఢిల్లీలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పలువురు మీడియా సంఘాల ప్రతినిధులు, ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడు సీకే నాయక్, ఎడిటర్స్ గిల్డ్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి రాఘవన్ శ్రీనివాసన్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భారత్‌లో పత్రికా స్వేచ్ఛ పరిస్థితులు దిగజారాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. పాత్రికేయులపై దాడులు యాదృచ్ఛికం నుండి ఉద్దేశపూర్వకంగా మారాయని అంతర్జాతీయ ప్రెస్ క్లబ్‌ల సంఘం అధ్యక్షుడు అవ్వాద్ అన్నారు. నిజం బయటకు రాకుండా అడ్డుకోవడానికి జరుగుతున్న వ్యవస్థీకృత ప్రయత్నమిదని అన్నారు. పాత్రికేయులకు సంఘీభావం అవసరమైన తరుణంలో సమన్వయంతో కూడిన ప్రతిఘటన జర్నలిస్ట్ సంఘాల నుంచి లేదంటూ సీకే నాయక్ వాపోయారు.

టెంక లేని మామిడిపండు ఎప్పుడైనా తిన్నారా?



మామిడి పండు తింటే నోరంతా తీపి, చేతులంతా రసం, చివరికి మిగిలేది పెద్ద టెంక కదా. మరి టెంకే లేని మామిడి పండు ఉందా? ఉంది! దాని పేరే 'సింధు మామిడి'. ఇది పూర్తిగా మన ఇండియా సైంటిస్టుల మ్యాజిక్. మహారాష్ట్రలోని కొంకణ్ కృషి విద్యాపీఠ్‌లో శాస్త్రవేత్తలు టెంకె లేకుండా తయారు చేసిందే ఈ సింధు.

ఈ పండులో టెంక ఉండదు. ఉన్నా అది కాగితంలా పల్చగా, కేవలం ఆరు గ్రాముల బరువు మాత్రమే ఉంటుంది. టెంక లేదు కాబట్టి పండులో డెబ్భై నుంచి ఎనభై శాతం కమ్మటి గుజ్జే ఉంటుంది. పీచు అసలే ఉండదు. నోట్లో వేసుకుంటే వెన్నలా కరిగిపోతుంది. పండు సగటు బరువు రెండు వందల గ్రాములు. పసుపు రంగులో మెరిసిపోతూ ఉంటుంది. జూలై నెలలో పండుతుంది. గుత్తులు గుత్తులుగా కాస్తుంది. జ్యూస్, ఐస్‌క్రీం, మామిడి తాండ్ర చేయడానికి ఇది బెస్ట్. ఇప్పుడు బీహార్, మహారాష్ట్ర రైతులు దీన్ని పండిస్తున్నారు. విదేశాలకు కూడా పంపుతున్నారు. అందుబాటులో ఉన్న సమాచారం బట్టి చూస్తే మనదేశంలో కిలో రూ. 500 వరకు అమ్ముతున్నట్టు తెలుస్తోంది.

ముక్తి మార్గం... ఒక ఆధ్యాత్మిక ప్రయాణం



సాధారణంగా మనిషి తనను తాను శరీరం, పేరు, కులంతో గుర్తుంచుకుంటాడు. దీనివల్ల రాగద్వేషాలు, భయం, దుఃఖం కలుగుతాయి. ముక్తి అనేది కేవలం మరణానంతరం లభించేది కాదు, జీవించి ఉండగానే పొందే స్థితి (జీవన్ముక్తి). వైరాగ్యం-- లౌకిక విషయాల పట్ల మోహం తగ్గించుకోవడం. ఎల్లప్పుడూ సత్య మార్గంలో నడవడం. ఇతరులకు హాని చేయకుండా జీవించడం. సరైన దిశానిర్దేశం చేసే గురువును ఆశ్రయించడం. ముక్తి అంటే ఎక్కడికో వెళ్లడం కాదు, మనలోని దైవత్వాన్ని మనం గుర్తించడం. మన ప్రవృత్తికి ఏ మార్గం సరిపోతుందో దానిని ఎంచుకుని సాగడమే ముక్తికి అసలైన బాట.

ముక్తి లేదా మోక్షం అంటే పునర్జన్మ లేని స్థితిని పొందడం. దేహం ముసలిదవుతుంది, మనస్సు మారుతుంటుంది, కానీ వీటన్నింటినీ గమనిస్తున్న 'సాక్షి' ఒకరు ఉన్నారు. ఆ సాక్షి లేదా ఆ చైతన్యమే అసలైన దైవత్వం. దైవత్వానికి., మనకు మధ్య ఉన్న అతిపెద్ద అడ్డుగోడ 'అహం' 'నేను చేస్తున్నాను', 'ఇది నాది' అనే భావన తగ్గినప్పుడు, మనలోని అనంతమైన దైవశక్తి వెలుగులోకి వస్తుంది.

సముద్రంలోని అల నేను సముద్రాన్ని కాదని భావిస్తే అది అహంకారం, తాను సముద్రంలో భాగమే అని గుర్తిస్తే అది జ్ఞానం. గంగా, యమునా వంటి నదులు వేర్వేరుగా ప్రవహించినా, సముద్రంలో కలిసిన తర్వాత అవి సముద్రమే అయిపోతాయి. అలాగే జీవులన్నీ వేర్వేరుగా కనిపించినా, వాటి మూలం ఆ పరమాత్మే. మట్టితో చేసిన కుండ, ప్రమిద, బొమ్మలు.. పేర్లు వేరైనా వాటన్నింటిలో ఉన్న అసలు వస్తువు మట్టే. అలాగే జగత్తులోని రూపాలు వేరైనా, అంతటా ఉన్నది పరబ్రహ్మమే. 'నేను ఎవరు?' అనే ప్రశ్నతో మొదలై, దేహం అనిత్యమని, ఆత్మ శాశ్వతమని తెలుసుకోవడం. పరమాత్మపై పరిపూర్ణ మైన ప్రేమను, శరణాగతిని కలిగి ఉండటమే భక్తి మార్గం. కలియుగంలో ఇది అత్యంత సులభమైన మార్గంగా చెప్పబడింది.

'దైవత్వాన్ని గుర్తించడం' అనే మాట వినడానికి సరళంగా అనిపించినా, ఇది ఒక లోతైన ఆధ్యాత్మిక ప్రయాణం. దీనిని సాకారం చేసుకోవడానికి మన గ్రంథాలు కొన్ని ఆచరణాత్మక మార్గాలను సూచించాయి. అదేమంటే... రమణ మహర్షి బోధించినట్లుగా 'నేను ఎవరు?' అనే విచారణ చేయడం.

చెరువు నీరు ప్రశాంతంగా ఉన్నప్పుడే అందులో చంద్రుని ప్రతిబింబం స్పష్టంగా కనిపిస్తుంది. అలాగే మనస్సు ప్రశాంతంగా ఉన్నప్పుడే దైవత్వం ప్రతిఫలిస్తుంది. షరతులు లేని ప్రేమను పెంపొందించుకోవడం ద్వారా దైవానికి దగ్గరవ్వవచ్చు. 'తత్వమసి' అంటే 'దైవం నీవే'. తత్వమసి అనేది కేవలం చదవడానికి వాక్యం కాదు, అది ఒక అనుభూతి. 'నేను పరిమితమైన వాడిని' అనే అజ్ఞానం నుంచి 'నేను అనంతమైన వాడిని' అనే జ్ఞానం వైపు నడిపించే మహా మంత్రం ఇది. ఈ సత్యాన్ని గ్రహించిన మనిషి జీవన్ముక్తుడు అవుతాడు.

మనం దైవాన్ని గుడులలో, గోపురాలలో వెతుకుతాము, కానీ అసలైన దేవుడు మన హృదయస్థానంలో ఉంటాడు. ప్రతిరోజూ కొంత సమయం నిశ్శబ్దంగా కూర్చుని, ఆలోచనలను గమనిస్తూ ఉంటే, ఆ నిశ్శబ్దంలోనే దైవత్వం అనుభవంలోకి వస్తుంది. బాహ్య ప్రపంచపు సందడిని తగ్గించి, అంతరంగంలోకి ప్రయాణించడమే దీనికి మార్గం. 'అందరిలోనూ ఉన్నది ఒకే దైవం' అని గుర్తించడం. ఎదుటి వారిని చూసినప్పుడు వారి రూపం కంటే, వారిలో ఉన్న జీవాన్ని (దైవత్వాన్ని) గౌరవించడం నేర్చుకోవాలి. 'అద్వైతం' అంటే ఇదే. ఇది ఏదో ఒక రోజులో జరిగేది కాదు, ఇది నిరంతర ప్రక్రియ.



జిరాక్స్ మెషిన్

చిన్నారులూ.. జిరాక్స్ మెషిన్ మనందరికీ తెలుసు కదా! స్కూల్ ప్రాజెక్ట్ కోసమో, నోట్స్ కోసమో మనం తరచూ జిరాక్స్ తీయిస్తుంటాం. మరి మీరెపుడైనా ఆలోచించారా? ఈ జిరాక్స్ మెషిన్‌ను ఎవరు కనిపెట్టారు? దాని వెనుక ఉన్న కథ ఏమిటి అని?

1930లలో చెస్టర్ కార్ల్సన్ అనే అమెరికాకు చెందిన ఒక లాయర్ ఉండేవాడు. ఆయనకు ఆఫీసులో ఉన్న పెద్ద సమస్య ఏంటంటే... ఏదైనా పేపర్ కావాలంటే దాన్ని చూసి మళ్లీ చేత్తో రాయడం లేదంటే టైప్ చేయడం. దీనికి చాలా సమయం పట్టేది. ఈ సమస్య పరిష్కారం కోసం ఆయన చాలా ఆలోచించాడు. ఒక పేపర్‌ను ఉన్నది ఉన్నట్లుగా క్షణాల్లో కాపీ చేసే మెషిన్ ఉంటే ఎంత బాగుంటుంది అని ప్రయోగాలు చేయడం మొదలుపెట్టాడు.

కార్ల్సన్ సైన్స్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నవాడు కావడంతో రకరకాలుగా ప్రయోగాలు చేసి, 1938 అక్టోబర్ 22న ఆయన ప్రపంచంలోనే మొదటి ఫోటోకాపీని విజయవంతంగా తీశాడు. ఈ టెక్నాలజీకి గ్రీకు పదాల ఆధారంగా జిరోగ్రఫీ అని పేరు పెట్టారు. గ్రీకు భాషలో జిరోస్ అంటే 'పొడి', గ్రాఫియా అంటే 'రాత' అని అర్థం. అంటే సిరా లేకుండా రాసే పద్ధతి అన్నమాట. ఆ తర్వాత కాలక్రమంలో 'జిరాక్స్'గా మారిపోయింది. మరో విశేషం ఏమిటంటే మొదట్లో వచ్చిన జిరాక్స్ మిషన్ దాదాపు ఒక పెద్ద ఫ్రిజ్ అంత పరిమాణంలో ఉండేది!

దాతవ్యమితి యద్దానం దీయతే?నుపకారిణే
దేశే కాలే చ పాత్రే చ తద్దానం సాత్త్వికం స్మృతమ్
యత్తు ప్రత్యుపకారార్థం ఫలముద్దిశ్య వా పునః
దీయతే చ పరిక్లిష్టం తద్దానం రాజసం స్మృతమ్
అదేశకాలే యద్దానం అపాత్రేభ్యశ్చ దీయతే
అసత్కృతమవజ్ఞాతం తత్తామసముదాహృతమ్
(భగవద్గీత - 17వ అధ్యాయం...20, 21, 22)

దాన లక్షణాలు..

దీయతే ఇతిదానం.. అవతలి వ్యక్తికి ఉపయుక్తమయ్యేది ఇవ్వడం దానం అనిపించుకుంటుంది. దానాన్ని మూడు విధాలుగా చెబుతారు. అడిగినవారికి అడిగినది ఇచ్చేవాడు దాత. అడిగిన దానికన్నా ఎక్కువగా ఇచ్చేవాడు వదాన్యుడు. అడగకుండానే అనుగ్రహించేవాడు ఉదారుడు. అలాగే పుణ్యాన్నో మరే ప్రయోజనమో ఆశించి ఇచ్చినా.. ఇచ్చిన దానికి ప్రతిగా మరొకటి తీసుకున్నా అది వ్యాపారం అవుతుందే కాని దానం కాదు. ఇతరుల మెప్పు కోసం, గొప్ప కోసం ఇచ్చేది లేదా అపాత్రులకు ఇచ్చేది కూడా దానం అనిపించుకోదు. దాన లక్షణాలను భగవద్గీత.. సాత్విక, రాజస, తామస దానాలుగా చూపింది. నిష్కామంగా అంటే ప్రతిఫలాపేక్ష లేకుండా, సరైన స్థలంలో సరైన కాలంలో, వ్యక్తి పాత్రాపాత్రతలను గుర్తించి, ఇచ్చే దానం సాత్విక దానం. ఇష్టం ఉన్నా లేకున్నా ప్రతిఫలాన్ని ఆశించి, సముచితంగా చేసేదానం రాజస దానం. స్థలకాల, అర్హత నియమాలేవీ పాటించకుండా అవివేకంగా, అనుచితంగా.. నిర్లక్ష్యంగా ఇచ్చేది తామస దానం.

దానం ఎలా చేయాలో తైత్తరీయ ఉపనిషత్తు శిక్షావల్లిలో చక్కగా చెపుతుంది. శ్రద్ధయా దేయమ్.. శ్రద్ధతో (భక్తితో) ఇవ్వాలి, అశ్రద్ధయా అదేయమ్.. అశ్రద్ధగా ఇవ్వకూడదు, శ్రియా దేయమ్.. శక్తి మేరకు, సమృద్ధిగా ఇవ్వాలి.. హ్రియా దేయమ్.. వినయంతో ఇవ్వాలి, భియా దేయమ్.. బాధ్యతతో ఇవ్వాలి, సంవిదా దేయమ్, వివేకంతో, అర్హత చూసి ఇవ్వాలి.. శ్రద్ధ, వినయం, వివేకం కలగలిపిన భావనతో హృదయపూర్వకంగా ఇచ్చేదానమే ఉత్తమమైనది. హృదయం అనేది అంతఃకరణానికి సంబంధించినది. అంతఃకరణ శుద్ధిగా దానం చేయాలి. హృదయాన్ని ప్రతీకాత్మకంగా చెపితే 'హృ' అంటే తీసుకోవడం, 'ద' అంటే ఇవ్వడం, 'యం' అంటే యానం, నడక.. ఉదాత్తమైన భావనలను నలు మూలల నుంచి గ్రహించి, సమున్నత సమాజ నిర్మాణంలో సాధించిన విజ్ఞానాన్ని భిత్తికలుగా అందిస్తూ.. జ్ఞానమార్గాన్ని అర్హులకు అందించే జ్ఞానధనులందరూ దాతలే.

నిజానికి, అడగడం, ఇవ్వడం రెండూ అద్భుత సన్నివేశాలు. ఆ సందర్భంలో యాచించే వాడు ఎంత గొప్పవాడయినా చేయి చాస్తాడు, ఎదుటి వాని ఆధిక్యతను అంగీకరిస్తాడు. వాని చేయి కింద ఉంటుంది. ఇచ్చే వాడూ చేయి చాస్తాడు. తీసుకునే వాని గొప్పదనాన్ని గుర్తిస్తాడు. వాని చేయి పైన ఉంటుంది. ఈ ప్రక్రియలో ఇచ్చేవాడు, 'నేను', 'ఇస్తున్నాను' అనే అహంభావాన్ని తెలిసిగాని, తెలియకగాని ప్రదర్శిస్తాడు. ఆ అహంకారం తామస, రాజస, సాత్విక అహంకారాలుగా ప్రదర్శితమవుతుంది. తీసుకునే వానిపై ఆధిక్యతాభావన చూపితే అది తామస అహంకారం అవుతుంది. ఉన్నది పంచుకుంటున్నాననే భావనతో ఇస్తే అది రాజస అహంకారం. ఇవ్వడం వల్ల నా సంపద చరితార్థమవు తుందనే భావనతో ఇవ్వడం సాత్విక అహంకారం అవుతుంది. ఏ భావనా లేకుండా ఇవ్వడం దివ్యత్వమవుతుంది.

ఈ సన్నివేశాన్ని మరొక విధంగా చూస్తే.... అడగడం- అమాయకత, అభిలాష - ఇస్తాడా లేదా తెలియదు. ఇస్తే ఎంత ఇస్తాడనే అంచనా లేదు. ఇందులో ఆశ ఉంది, ఆశ్చర్యం ఉంది. ఇది బాల్యావస్థకు సంకేతం. తీసుకోవడం- విలువలకు ప్రాతిపదిక, అవసరానికి మించి ఆశించడం సమంజసం కాదు. ఇది యౌవనావస్థకు ప్రతీక. ఉన్నదానిని ఇతరులతో పంచుకుంటే... ఆప్యాయత, ఆదరణ, ఇతరుల ప్రేమను పొందగల అవకాశం ఉంది.



ఇది ప్రౌఢత్వానికి చిహ్నం. తనవద్ద ఉన్నది ఉదారంగా ఇవ్వడం.. వివేకం, సమైక్యత, వివేచనను పొందుతాం. ఇది వార్ధక్యాన్ని సూచిస్తుంది.

ఈ భావనలను యాజమాన్య నిర్వహణకు ప్రతీకగా చెప్పుకొంటే.. ఇవ్వడం తీసుకోవడం సమానమైన అవసరమైన ప్రక్రియలు, ప్రతీ యాజమాన్య విధానం ఇవ్వడం-తీసుకోవడం సమతుల్యతపై ఆధారపడి ఉంటుంది. ఇవ్వడమనేది అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించటం/ పంచుకోవడంగా చెప్పుకోవచ్చు. యాజమాన్యంలో ఇది నిర్వహణ, బృందంలో సమతుల్యతను సాధించడం, బృందాన్ని బలోపేతం చేయడంగా చెప్పవచ్చు. ఉద్యోగులకు అవసరమైన వనరులు, సమాజానికి సేవ, కృషి ఫలాలను పంచడం ఇవ్వడంగా భావిస్తాం.

తీసుకోవడం అంటే బాధ్యతాయుతంగా స్వీకరించడం. దాని విలువలను అవగాహన చేసుకోవడం, సమర్థంగా, వ్యర్థపరచ కుండా వినియోగించడం. ఇవ్వడం, తీసుకోవడం.. అవగాహన పెంచుకోవడం, విశ్లేషణ చేసుకోవడం.. తిరిగి సమాజానికి ఇవ్వడం.. ఈ ప్రక్రియ పునరావృతం కావడం జరుగుతుంది.

డిజిటల్ మత్తుకు బౌన్సర్లతో చెక్!

ఒకప్పుడు మద్యం, పొగతాగడాన్ని వ్యసనాలుగా భావించేవారు. ఆ తరువాత మత్తుమందులు (డ్రగ్స్) ఆ స్థానాన్ని ఆక్రమించాయి. ఇప్పుడు సెల్‌ఫోన్‌కు అందులోని సామాజిక మాధ్యమాలకు యువత బానిసలుగా మారుతున్నారు. చిన్న పిల్లలు మొదలు పెద్దల దాకా అందరికీ సెల్‌ఫోన్ తమ శరీరంలో ఒక అవయవంలా మారిపోయింది. కొద్దిసేపు ఫోన్ తమ వద్ద లేకపోతే పిచ్చి పట్టినట్టు వ్యవహరిస్తున్నారు. ఈ వ్యసనం ప్రాణాంతకంగా మారుతున్నదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా సెల్‌ఫోన్‌ను వ్యసనంగా మార్చుకొన్న వారిని కాపాడుకొనేందుకు, వారి నుంచి ఇతరులను కాపాడేందుకు అహ్మదాబాద్‌లో కొన్ని కుటుంబాలు బౌన్సర్లను నియమించుకున్నాయి.

తమ 16 ఏండ్ల కుమార్తెను 24ఁ7 నిఘా వేసేందుకు ఓ కుటుంబం రెండు షిఫ్టుల్లో నలుగురు బౌన్సర్లను నియమించింది. వీరి సేవలకు గాను నెలకు రూ.65 వేలు చెల్లిస్తున్నది. ఆ బాలిక సెల్‌ఫోన్‌కు, సోషల్ మీడియాకు బానిసగా మారిందని సైకియాట్రిస్ట్ డాక్టర్ మురుగేశ్ వైష్ణవ్ చెప్పారు. ఫొటోలు పంచుకొనే మాధ్యమానికి ఆమె బానిసగా మారిందని, అలా ఫొటోలు షేర్ చేసిన వారిని కలిసేందుకు ఏ సమయంలోనైనా వెళ్లిపోతుందని తెలిపారు. సెల్‌ఫోన్‌ను ఆమె నుంచి తొలగిస్తే హింసాత్మకంగా మారుతుందని అన్నారు. ఆమె రక్షణ కోసమే బౌన్సర్లను ఏర్పాటుచేసినట్టు తల్లిదండ్రులు చెప్పారు.

పెంపుడు కుక్కను కాపాడుకునేందుకు.. సూరత్‌లో తమ 17 ఏండ్ల కుమారుడి నుంచి పెంపుడు కుక్కను కాపాడుకొనేందుకు ఓ కుటుంబం బౌన్సర్లను నియమించుకుంది. ఆ కుక్కను కాపాడేందుకు తొమ్మిది నెలలపాటు ఎనిమిది మంది బౌన్సర్లను రెండు షిఫ్టుల్లో మోహరించామని ఫోర్స్-11 సెక్యూరిటీ కంపెనీ అధిపతి నిఖిల్ పాండే తెలిపారు. ఆ టీనేజర్ సెల్‌ఫోన్‌లో గేమ్స్‌కు బానిసగా మారాడు. తండ్రి తనను మందలించిన ప్రతిసారీ ఆ బాలుడు తన కోపాన్నంతా తమ పెంపుడు కుక్కపై చూపేవాడని పాండే చెప్పారు.

సెక్యూరిటీ ఏజెన్సీలకు క్యూ.. వ్యసనాలకు బానిసలైన యువతకు రక్షణ కల్పించే కొత్త బాధ్యతను ఇటీవల సెక్యూరిటీ ఏజెన్సీలకు



అందిస్తున్నారని సూరత్‌కు చెందిన యాసిన్ మాలిక్ చెప్పారు. మాదకద్రవ్యాలకు బానిసైన తమ కుమారుడికి వైద్య చికిత్స అందించిన అనంతరం అతనికి తోడుగా ఉండేందుకు తమ సంస్థను ఆశ్రయించారని తెలిపారు. ఆ యువకుడు ఒంటరిగా ఎక్కడికీ వెళ్లకుండా, మళ్లీ మత్తు మందుల జోలికి పోకుండా చూడటం తమకు అప్పగించిన బాధ్యత అని అన్నారు.

ఇందుకోసం ఒక బౌన్సర్‌కు రోజుకు రూ.1,500 చెల్లిస్తున్నారని చెప్పారు. సెల్‌ఫోన్ స్క్రీన్‌కు బానిసలైన పిల్లలు, యువత కేసులు కొవిడ్ అనంతర కాలంలో ఎక్కువయ్యాయని మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ వైష్ణవ్ చెప్పారు. చదువు కోసం సెల్‌ఫోన్‌ను పొందుతున్న విద్యార్థులు ఇతర అంశాలపైకి తమ దృష్టిని మరలిస్తున్నారని అన్నారు. డ్రగ్స్, మద్యం లాగా ఇది కూడా ఒక కొత్త రకం వ్యసనంగా మారిందని చెప్పారు.

పెళ్లి కాగానే వేరు కాపురం పెట్టాల్సిందే

ఒకప్పుడు ఒక ఇంటికి పిల్లను పంపించాలంటే అత్తగారు ఎలా ఉంటారో.. ఎలాంటి వారో అని తల్లిదండ్రులు అనుకునేవారు. అనేక మందిని విచారించి గాని పెళ్లి చేసేవారు కాదు. అత్త గయ్యాళి అయితే ఆ ఇంటిలోని మగ పిల్లలకు అస్సలు పెళ్లిళ్లు అయ్యేవి కావు. కొత్త కోడలు ఇంటికి రాగానే అత్తల పెత్తనం ఎక్కువగా ఉండేది. ఎక్కువగా మాట్లాడినా, మాట్లాడకున్నా తప్పు పట్టేవారు. దీన్ని ఆధారంగా తీసుకునే సినిమాలు కూడా వచ్చాయి. ఆ సమయంలో అత్త అంటే ఠక్కున గుర్తుకు వచ్చేది సూర్యకాంతం. కాలం మారింది. కోడళ్లపై అత్తల పెత్తనం తగ్గింది. అత్తలు కోడళ్ల మాట విని మూలన కూర్చోవాల్సిన పరిస్థితి వచ్చింది. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమయ్యాయి. అత్తామామలతో కలిసి ఉండలేమని, పెళ్లి కాగానే వేరు కాపురం పెట్టాలని యువతులు పెళ్లి చూపుల్లోనే తెగేసి చెబుతున్నారు.

పలమనేరు : గతంలో ఉమ్మడి కుటుంబాలు ఉండేవి. అత్తామామలు, అన్నదమ్ములు, కోడళ్లు, తోడి కోడళ్లు, ఆడ పడుచులు వారి మధ్య జరిగే గొడవ లు, ప్రేమాభిమానాలు సాధారణంగా అన్ని కుటుంబాల్లో కనిపించేవి. ఈ నేపథ్యంలో అత్త ఆధిపత్యం ప్రదర్శించడం ఎప్పటి నుంచో ఉంది. నేటి సమాజంలో ఉమ్మడి కుటుంబాలు కనుమరుగయ్యాయి. గ్రామాల్లో సైతం ఉమ్మడి కుటుంబాలు వెతికినా కనిపించడం లేదు. పదేళ్ల క్రితం వరకు గ్రామంలో నాలుగైదు కుటుంబాలు ఉమ్మడిగా ఉండేవి. ఇప్పుడు ఎక్కడోగాని ఒకటి రెండు కూడా లేవు. వేరు కాపురాలు సర్వసాధారణంగా మారాయి. వారి వారి కుటుంబమే ముఖ్యమనే స్వార్థం పెరిగింది.

పెళ్లి కాగానే కొత్త కాపురం పెట్టడం నేడు ట్రెండ్‌గా మారింది.



భార్యాభర్తలు ఉద్యోగాలు చేస్తుడడం, లేదా భర్త ఉద్యోగం చేసే చోటుకు భార్య వెళ్లి వస్తుండడంతో వేరు కాపురాలు తప్పడంలేదు. కొందరు అమ్మాయిలు పెళ్లి అయినా అత్తామామలతో కలిసి ఉండబోమని, పెళ్లి అయ్యాక తమ ఇంటికి అత్తమామలు పెద్దగా రాకూడదంటూ ముందే చెబుతున్నారు. కాదు కూడదంటే పెళ్లి వయసు దాటుతుందనే భయంతో అబ్బాయిల తల్లిదండ్రులు అన్ని షరతులకు ఓకే చెప్పాల్సి వస్తోంది. ముఖ్యంగా నేడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేసే యువతులు తమ పెళ్లికి సంబంధించిన ప్రొఫైల్‌లోనే అనేక షరతులు పెడుతున్నారు.

పెళ్లి అయిన తర్వాత అత్తామామలు ఉండకూడదని, తప్పనిసరిగా వేరుకాపురం పెట్టాలని డిమాండ్ చేస్తున్నారు. వేరు కాపురాలు పెట్టాక భార్యాభర్తల మధ్య మనస్పర్థలు రావడం, గొడవలు పడిన సందర్భాల్లో కనీసం వీరికి నచ్చజెప్పే పెద్దలు లేక కొందరి జీవితాలు తెగతెంపులకు దారితీస్తున్నాయి. ఏది ఏమైనా మనల్ని సక్రమ మార్గంలో నడిపించే పెద్దలు, నాటి బంధాలు, బాంధవ్యాలకు నేటి తరం యూత్ దూరం చేసుకుంటోందనే మాట పెద్దతరం వారిలో వినిపిస్తోంది.

Printed, Published & Owned by **Mandalapu Benarji Naddh** and Printed at Raghava Printers, N.T.R. journalist Colony, Near Dakshnya, J.K.C. College Road,GUNTUR,and Published at N.T.R. journalist Colony, Near Dakshnya, J.K.C. College Road,GUNTUR, Editor.: Mandalapu Benarji Naddh



కామేపల్లి, అడవిపాలెంలో జనసేన అభ్యర్థి నాగమణి విస్తృత ప్రచారం

సంతమాగులూరు(కాకతీయ ప్రతినిధి)నవంబర్ 02: సంతమాగులూరు మండలం కామేపల్లి ఎంపీటీసీ స్థానానికి జనసేన పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షేక్ నాగమణి ఎంపీటీసీ పరిధిలోని కామేపల్లి, అడవిపాలెం గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఎన్నికల గుర్తు గాజు గ్లాసుకు ఓటు వేసి తనకు మద్దతు తెలపాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే సమాజంలోని అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని వివరిస్తూ నాగమణి తనదైన శైలిలో ప్రచారం కొనసాగిస్తున్నారు. ఆమె ప్రచారంలో జనసైనికులు, మహిళలు, పార్టీ కార్యకర్తలు పాల్గొంటూ నాగమణికి మద్దతుగా ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహిస్తున్నారు.



జడ్పీటీసీ కూటమి అభ్యర్థి జాహ్నవి రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- బొల్లా, పువ్వాడి, బైరెడ్డి, దారపనేని





కనిగిరి (కాకతీయ) నవంబర్ 2: కనిగిరి నియోజకవర్గం పామూరు మండల జడ్పీటీసీ ఎన్నికలలో కూటమి అభ్యర్థి డా. బైరెడ్డి జాహ్నవి రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని శనివారం మోపాడు ఎంపీటీసీ పరిధిలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పామూరు మండల ఎంపీపీ అభ్యర్థి పువ్వాడి వెంకటేశ్వర్లు, మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలన్నీ అమలవుతున్నాయని, కూటమి ప్రభుత్వంతోనే ఈ రాష్ట్ర ప్రగతి జరుగుతుందని, శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సారధ్యంలో నియోజకవర్గం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. లక్ష్మీ నరసాపురం గ్రామ వైసీపీ నాయకులు పాణ్యం నాగేశ్వరరావుకు బైరెడ్డి టిడిపి కండువా పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మోపాడు ఎంపీటీసీ మోరు బోయిన గిడ్డయ్య యాదవ్, నరసింహారావు, అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి,దారపనేని సుబ్బారావు, గంజిగుంట్ల సుబ్బారెడ్డి అండ్ సన్స్, రాయవరపు మాల్యాద్రి చౌదరి, ఝాన్సీ, కామిరెడ్డి తిరుపతిరెడ్డి, చప్పిడి రామయ్య, కొండలరావు, గద్ద గూటి వేమయ్య, ఎల్ ఎన్ పురం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఇల్లూరి శ్రీనివాసులు రెడ్డి, గంగిరెడ్డి సుధాకర్ రెడ్డి, రత్నమ్మ, మద్ది శెట్టి రవి, గంజిగుంట్ల నారాయణ, రోశయ్య, నరేష్, ఏసోబు, మురళి, మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, మానం మల్లికార్జునరావు, మిరియం సుబ్బరాయుడు, మట్లి రాహుల్ యాదవ్, యరశింగ్ రాయుడు తదితరులు పాల్గొన్నారు.

వెల్లలచెరువులో టీడీపీ నేతల మధ్య సయోధ్య కరువేనా?





సంతమాగులూరు (కాకతీయ ప్రతినిధి)నవంబర్ 02: స్థానిక సంస్థల ఎన్నికల వేళ వెల్లలచెరువులో తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్య అంతర్గత విభేదాలు మరోసారి తెరపైకి వస్తున్నాయా? ఎన్నికల పొత్తులో భాగంగా ఒకే వేదికపై ఐక్యతను చాటిన నాయకులు, క్షేత్రస్థాయిలో మాత్రం ఎవరికి వారే అన్నట్లుగా ప్రచారం నిర్వహించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. వెల్లలచెరువు గ్రామానికి చెందిన ఆలూరి శ్రీనివాసరావు టీడీపీ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ కమిటీ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆయన భార్య ఆలూరి శ్రీవల్లి సంతమాగులూరు మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. మరోవైపు మాజీ జడ్పీటీసీ, మండల టీడీపీ అధ్యక్షుడిగా పనిచేసిన చింతా రామారావు తన అనుచరుడైన చింతా వెంకయ్యను ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలిపారు. చింతా వెంకయ్యకు చింతా రామారావుతో పాటు వెల్లలచెరువు వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు చింతా శ్రీధర్‌బాబు తదితరులు మద్దతుగా నిలుస్తూ ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే, జడ్పీటీసీ కూటమి అభ్యర్థి ఆలూరి శ్రీవల్లి తన స్వగ్రామమైన వెల్లలచెరువులో ఎంపీటీసీ అభ్యర్థి చింతా వెంకయ్య ప్రచారంలో పాల్గొనకపోవడం స్థానికంగా చర్చకు దారితీసింది. ఎన్నికల పొత్తులో భాగంగా జడ్పీటీసీ స్థానానికి ఆలూరి శ్రీవల్లికి, ఎంపీటీసీ స్థానానికి చింతా రామారావు వర్గానికి సహకరించేలా అంగీకారం కుదిరినట్లు తెలుస్తోంది.



గ్రామపంచాయతీ ఎన్నికల్లోనూ చింతా రామారావు తన అనుచరులకు అవకాశాలు కల్పించుకునేలా రాజకీయ సమీకరణాలు జరిగినట్లు సమాచారం. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో గ్రామ టీడీపీ నాయకుల మధ్య ఐక్యత కనిపించినప్పటికీ, ఎన్నికల ప్రచారంలో మాత్రం ఆ ఐక్యత ప్రతిబింబించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆలూరి శ్రీవల్లి, ఆమె భర్త శ్రీనివాసరావు మండలంలోని ఇతర గ్రామాల్లో ఎంపీటీసీ అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహిస్తుండగా, స్వగ్రామమైన వెల్లలచెరువులో మాత్రం తమ అనుచరులతో ప్రత్యేకంగా ప్రచారం సాగిస్తున్నారు. మరోవైపు చింతా రామారావు, చింతా శ్రీధర్‌బాబు తదితరులు చింతా వెంకయ్యకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

ఒకే పార్టీ.. రెండు వర్గాల ప్రచారం

ఒకే పార్టీకి చెందిన నాయకులు, ఒకే గ్రామంలో ఎన్నికల బరిలో ఉన్నప్పటికీ పరస్పరం కలిసి ప్రచారం నిర్వహించకపోవడం వెనుక స్థానిక రాజకీయ విభేదాలు ఉన్నాయనే చర్చ సాగుతోంది. ముఖ్యంగా జడ్పీటీసీ అభ్యర్థి తన సొంత గ్రామంలో ఎంపీటీసీ అభ్యర్థి ప్రచారంలో పాల్గొనకపోవడం పార్టీ శ్రేణుల్లోనూ చర్చనీయాంశంగా మారింది. ఇదే సమయంలో వైఎస్సార్‌సీపీ నుంచి ఎంపీటీసీ అభ్యర్థిగా కేసరి చెన్నారెడ్డి, జడ్పీటీసీ అభ్యర్థిగా సంతమాగులూరు గ్రామానికి చెందిన దివంగత గడ్డం వెంకటరెడ్డి భార్య గడ్డం సుజాత పోటీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో వెల్లలచెరువులో టీడీపీ నాయకుల మధ్య కనిపిస్తున్న విభేదాలు ఎన్నికల ఫలితాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది. కాగా వెల్లలచెరువు గ్రామంలోని టిడిపిలోని ఇరు వర్గాల నేతలు గ్రామంలో ఎవరికి వారు ప్రత్యేక ప్రచారాలు ఓట్ల సమీకరణలో ఇది ఎన్నికల వ్యూహమా లేక అంతర్గత విభేదామా అనేది తెలియాల్సి ఉంది. ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లోనే నాయకుల మధ్య సమన్వయం కొరవడితే, భవిష్యత్తులో గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఒకరికొకరు సహకరించుకుంటారా? పార్టీ ప్రయోజనాల కోసం రెండు వర్గాలు కలిసి పనిచేస్తాయా? లేక ఇదే విభేదాలు కొనసాగుతాయా? అన్న ప్రశ్నలు గ్రామ ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల ప్రచారం ముగిసేలోగా టీడీపీ నాయకులు విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా ముందుకు వస్తారా అనేది వేచి చూడాల్సిందే.

కొప్పరం ఎంపీటీసీ పోరులో హోరాహోరీ..

ఓగిబోయిన వీరయ్య సుడిగాలి ప్రచారం

సంతమాగులూరు(కాకతీయ ప్రతినిధి)నవంబర్ 02: సంతమాగులూరు మండలం కొప్పరం ఎంపీటీసీ ఎన్నికల పోరు రోజురోజుకూ ఆసక్తికరంగా మారుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పుట్టవారిపాలెం గ్రామానికి చెందిన ఓగిబోయిన వీరయ్య తన ప్రచారాన్ని ముమ్మరం చేశారు. సంతమాగులూరు జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం సుజాత కుమారుడు సుబ్బారెడ్డి, ఆయన అనుచరులతో కలిసి కొప్పరం ఎంపీటీసీ పరిధిలోని కొప్పరం, పత్తేపురం, నెహ్రూనగర్ కాలనీల్లో సుడిగాలి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని అభ్యర్థిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. పుట్టవారిపాలెం గ్రామానికి చెందిన సన్నెబోయిన గురుబ్రహ్మం కొప్పరం ఎంపీటీసీ అభ్యర్థిగా బరిలో నిలవడంతోపాటు ఎంపీపీ రేసులో ఉండగా, అదే గ్రామానికి చెందిన ఓగిబోయిన వీరయ్య వైసీపీ తరపున అయనకు ప్రత్యర్థిగా నిలవడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు నేతలు ఎంపీటీసీ స్థానం కోసం తలపడుతుండటంతో ఈ పోరు స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ఇరువురు అభ్యర్థులకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తుండటంతో విజయం ఎవరిని వరిస్తుందనేది అంచనాలకు అందడం లేదు. కొప్పరం గ్రామంలో ముస్లిం, గిరిజన, బీసీ సామాజిక వర్గాల ఓటర్లు గణనీయంగా ఉండటంతో సామాజిక సమీకరణాలు కూడా ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది. సంప్రదాయంగా కొప్పరం ప్రాంతంలో టీడీపీకి అనుకూలత ఉంటుందని, తమ అభ్యర్థి విజయం నల్లేరుపై నడకేనని కూటమి శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అయితే ఆ అంచనాలకు దీటుగా ఓగిబోయిన వీరయ్య ప్రచారంలో దూసుకుపోతుండటంతో పోటీ మరింత రసవత్తరంగా మారింది.ప్రస్తుత పరిస్థితుల్లో కొప్పరం ఎంపీటీసీ విజయం ఎవరిని వరిస్తుందో స్పష్టంగా చెప్పలేని పరిస్థితి నెలకొందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



పెద ఇర్లపాడులో జడ్పీటీసీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



పీసీపల్లి: పీసీపల్లి మండలంలోని పెద ఇర్లపాడు గ్రామంలో నిర్వహించిన జడ్పీటీసీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి స్థానిక ప్రజలను కలుసుకుంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. జడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో గ్రామంలోని పార్టీ శ్రేణులతో సమావేశమై ఎన్నికల ప్రచార సరళి, ప్రజలను



కలుసుకోవడం, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, గ్రామాల అభివృద్ధికి ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు.

ఈ ప్రచార కార్యక్రమంలో జడ్పీటీసీ అభ్యర్థిని పువ్వాడి అనూష ఎంపీపీ అభ్యర్థిని కసిరెడ్డి రజని గడ్డం బాలసుబ్బయ్య పువ్వాడి నాగరాజు వెంగళాయపల్లి మాజీ సర్పంచ్ కరణం తిరుపతయ్య కసిరెడ్డి ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు

ఎంపీటీసీ జెడ్పీటీసీ అభ్యర్థులతో సమావేశం..



దుగ్గిరాల . కాకతీయ రిపోర్టర్ అక్టోబర్ 2 .దుగ్గిరాల పంచాయతీ కార్యాలయం నందు సోమవారం జిల్లా పరిపాలన అధికారి ఉత్తర్వులు మేరకు. ఎంపీటీసీ జడ్పిటిసి అభ్యర్థులతో సమావేశం నిర్వహించారు .అభ్యర్థుల ఐడి కార్డులు ఎన్నికల ఖర్చులు నియమాలు లెక్కింపు డిస్ట్రిబ్యూటర్స్ ఏర్పాట్లపై అభ్యర్థులకు వివరించారు. సమావేశంలో ఆర్ఓ టివి నరసింహారెడ్డి డిప్యూటీ. ఆర్వో ఎంపీడీవో ఏ శ్రీనివాసరావు తాసిల్దార్ ఐ సునీత పంచాయతీ కార్యదర్శి తెనాలి మురళీకృష్ణ ఎంపీటీసీ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న తాసిల్దార్ కార్యాలయం



పెదకూరపాడు (కాకతీయ ప్రతినిధి) : పెదకూరపాడు మండల తాసిల్దార్ కార్యాలయ కొత్త భవనం అధికారులకు విధులకు చాలినంత లేకపోవడంతో పాత కార్యాలయం కూడా ఉపయోగిస్తున్నారు . పురాతన కాలంనాటి పాత కార్యాలయం కూలిపోవటానికి సిద్ధంగా ఉంది మరోపక్క పురాతన గోడలు కావడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని అధికారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎల్లవేళలా ప్రజలు ఈ పాత కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న అధికారుల వద్దకు మండలం నుండి అనేక పనుల నిమిత్తం వస్తూ ఉంటారు. ఉన్నత అధికారులు, పాలకులు స్పందించి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

ఎండిపోతున్న మిర్చి పంటలు



పెదకూరపాడు (కాకతీయ ప్రతినిధి) : ఇప్పటికే లక్షల్లో పెట్టుబడి పెట్టిన మిర్చి రైతులకు ఈ సంవత్సరం అచ్చి రావట్లేదని చెప్పాలి.ఎలోనిన్ ప్రభావంతో ఇప్పటివరకు పెదకూరపాడు నియోజకవర్గంలో సరైన వర్షం లేదు. ఇప్పటికే వడ్డీలు వడ్డీలు తెచ్చి లక్షల్లో పెట్టుబడులు పెట్టిన రైతులకు కన్నీరే వేదగా మిగిలింది. మొక్క ఇంకా సరైన ఎదుగుదల లేకపోవడం వాతావరణం అనుకూలించక పోవటం ప్రధాన కారణాలుగా రైతులు చెబుతున్నారు.అడప దడప వచ్చి పోయే వానకు ఒకరోజు రెండు రోజులు బాగున్న కాసే ఎండలకు వెంటనే చేలలో తడి లేక మొక్కలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వమే ఈ సంవత్సరం ఆదుకోవాలని రైతులంటున్నారు.

పెదకూరపాడు సర్పంచ్ పీఠం ఎవరికి దక్కిద్దో

పెదకూరపాడు (కాకతీయ ప్రతినిధి) : ఉమ్మడి రాష్ట్రాలలోనే పెద్ద నియోజకవర్గం పెదకూరపాడు. అందులో పెదకూరపాడు నియోజకవర్గ హెడ్ కోటర్ గ్రామం .గత పంచాయతీ ఎన్నికలలో అభ్యర్థుల మధ్య పోటీ జరుగుతా వచ్చింది. ఇటీవల పెదకూరపాడు నియోజకవర్గంలో ఉన్న 60 ఎంపీటీసీ లన్నీ కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకోవడంతో పెదకూరపాడు గ్రామానికి సర్పంచ్ ఎన్నికలుకు ప్రత్యేకత ఏర్పడింది. నియోజకవర్గ హెడ్ క్వార్టర్ ఏకాకుండా మేజర్ పంచాయతీ పెదకూరపాడు గ్రామ సర్పంచులు గా పూర్వం నుండి మహామహా మేధావులు నాయకులు



ఉద్దండులు సర్పంచ్ పీఠం అధిరోహించారు. అందుట్లో రాజధాని దగ్గరగా ఉన్న ప్రాంతంగా పెదకూరపాడు గ్రామానికి ప్రత్యేకత ఏర్పడింది. ప్రధాన పార్టీలు టిడిపి, వైసిపి మరియు మిగతా పార్టీలు నుండి ప్రధాన అభ్యర్థులు రిజర్వేషన్ బట్టి పోటీ చేసే ఆవశ్యకత ఏర్పడింది. పెదకూరపాడు సర్పంచ్ అంటే దరిదాపు ఇక్కడ గ్రామ ప్రజలు ఎమ్మెల్యే పదవితో సమానంగా చూస్తూ ఉంటారు. అత్యంత ప్రాధాన్యత గల పెదకూరపాడు సర్పంచ్ పీఠం ఏ పార్టీ కో, ఏ అభ్యర్థి కో దక్కుతుందోనని గ్రామ ప్రజలలో ఉత్కంఠ నెలకొంది.

6
3 మంగళవారం
నవంబరు
2026

కాకతీయ
కడప

పోస్టల్ బ్యాలెట్ నుఉపయోగించుకో నేందుకు నేడు చివరి రోజు

- ఎంపీడీవో కె ఆర్ ఎం ప్రసాద్

నందలూరు (కాకతీయ ప్రతినిధి) నవంబర్ 2 : మండలంలోనిఎంపీటీసీ, జడ్పీటిసి ఎన్నికల విధులకునియమితులైన ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకుఅవకాశంకల్పించినట్లు ఎంపీడీవో కే ఆర్ ఎం ప్రసాద్ తెలిపారు. ఈసందర్భంగాఆదివారంఆయనమాట్లాడుతూ నవంబర్ 2, 3 తేదీలలో ఉదయం 8 గంటలనుండిసాయంత్రం 6 గంటల వరకు మండల పరిషత్ అభివృద్ధికార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటువేసేందుకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఎన్నికలవిధుల్లోనియమితులైన ఉద్యోగు లందరూ నిర్దేశించిన తేదీలు సమయాలలో బ్యాలెట్ ద్వారాతమఓటుహక్కు వినియోగించుకోవాలనిఅధికారులు కోరారు.



ఫ్యానుగుర్తుకు ఓటేసి అత్యధికమెజారిటీతో గెలిపించండి

- మాజీ ఎంపీపీ మేడ భాస్కర్ రెడ్డి



నందలూరు (కాకతీయ ప్రతినిధి) నవంబర్ 2 : నందలూరు మండలం, నాగిరెడ్డి పల్లి MPTC-1 YSRCP అభ్యర్థి శ్రీమతి యాలమూరి సునంద, ZPTC అభ్యర్థి చిర్ల పెంచలమ్మగార్ల తరుపునసానంరెడ్డిమల్లికార్జున రెడ్డి , మాజీ వీఆర్ మేడా విజయభాస్కర్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోబ్బిల త్రినాథ్ , నందలూరు మండలం మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి భాస్కర్ యాదవ్,యువనాయకులు పల్లె గ్రీష్మంత్ రెడ్డి , గుణ యాదవ్ , నందలూరు మండల గ్రామ ప్రజలు, వైసీపీ కార్యకర్తలు పెద్ద సంఖ్య లో పాల్గొని గొల్ల పల్లి గ్రామం లో ఇంటి ఇంటికితిరిగియాలమూరి సునంద కి ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించవలసినదిగా కోరారు.

రాజంపేటమున్సిపల్,ఎన్నికలసందర్భంగా ఓటుహక్కువినియోగించుకున్న ఎంపి మేడా రఘునాథ రెడ్డి



నందలూరు (కాకతీయ ప్రతినిధి) నవంబర్ 2: రాజంపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా రాజ్యసభ సభ్యులు, మేడా రఘునాథ రెడ్డి ఆదివారంరాజంపేట పట్టణంలోనినూనేవారిపల్లి రోడ్డులో ఉన్న ఎంపీపీ ఎలిమెంటరీ పాఠశాల ఎన్నికల పోలింగ్ బూత్‌లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు మనహక్కు-ప్రజాస్వామ్యానికి పునాది అనిప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్యస్ఫూర్తితో తమ అమూల్యమైన ఓటుహక్కును వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు.

సర్పంచుల ఐక్యతకు కొత్త బలం..

అధికారుల నిర్లక్ష్యంపై సమరశంఖం!

- ములకలపల్లి సర్పంచుల సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.. అధ్యక్షుడిగా తుర్రం శ్రీను, కార్యదర్శిగా కల్లూరి కిషోర్

- కమలాపురం సర్పంచ్‌కు జరిగిన అవమానంపై ఆగ్రహం.. ప్రోటోకాల్ ఉల్లంఘించిన అధికారులపై చర్యలకు డిమాండ్

ములకలపల్లి(కాకతీయ జిల్లా ప్రతినిధి)నవంబర్ 02:
మండలంలోని గ్రామాల అభివృద్ధి, సర్పంచుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ములకలపల్లి మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గం కొలువుదీరింది. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు సోమవారం సమావేశమై 15 మందితో కూడిన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తిమ్మంపేట సర్పంచ్ తుర్రం శ్రీను, కార్యదర్శిగా ముత్యాలంపాడు సర్పంచ్ కల్లూరి కిషోర్ ఎన్నికయ్యారు. నూతన కమిటీ ఎన్నికతో మండలంలో సర్పంచుల ఐక్యతకు కొత్త బలం చేకూరినట్లయింది.నూతన కార్యవర్గం ఇదే..




నూతన కమిటీ అధ్యక్షుడిగా తుర్రం శ్రీను (తిమ్మంపేట), ఉపాధ్యక్షురాలిగా మడకం విజయ (రచ్చన్నగూడెం), కార్యదర్శిగా కల్లూరి కిషోర్ (ముత్యాలంపాడు), సహాయ కార్యదర్శిగా గంప సుజాత (మాదారం), కోశాధికారిగా వాడే రాము (గుట్టగూడెం) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
కార్యవర్గ సభ్యులుగా భూక్య ధర్మ (పూసుగూడెం), ఊకే ఆదిలక్ష్మి (వీకే రామవరం), వగ్గెల రాధ (కమలాపురం), రసపుత్ర తిరుపతమ్మ (రామచంద్రాపురం), సోడే చైతన్య (పాత గంగారం), కోర్సా ఆదిలక్ష్మి (మూకమామిడి), తానం పద్మ (చవిటిగూడెం), మడకం రవి (పొగలపల్లి), గడ్డం సుజాత (తాళ్లపాయి), కారం వెంకటేష్ (పాత గుండాలపాడు) ఎన్నికయ్యారు.సర్పంచుల హక్కుల కోసం సమష్టి పోరాటం
ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తుర్రం శ్రీను, కార్యదర్శి కల్లూరి కిషోర్ మాట్లాడుతూ.. మండలంలోని సర్పంచులందరినీ ఐక్యంగా ముందుకు నడిపిస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని స్పష్టం చేశారు. సర్పంచులకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం సంఘం తరపున నిరంతరం పోరాడతామని తెలిపారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం పనిచేస్తామని పేర్కొన్నారు.కమలాపురం సర్పంచ్‌కు అవమానంపై నూతన కమిటీ ఆగ్రహం ఇటీవల కమలాపురం గ్రామంలో సర్పంచ్ వగ్గెల రాధకు సమాచారం, ప్రాధాన్యత లేకుండా గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడంపై నూతన కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గ్రామానికి ప్రథమ పౌరురాలైన సర్పంచ్‌ను పక్కనపెట్టి ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తారని అధికారులను ప్రశ్నించింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధికి కనీస గౌరవం ఇవ్వకపోవడం, ప్రభుత్వ కార్యక్రమాల్లో
ప్రోటోకాల్ పాటించకపోవడం సమంజసం కాదని అభిప్రాయపడింది.ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే సహించేది లేదు!
సర్పంచ్‌కు తగిన గౌరవం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని నూతన అధ్యక్ష, కార్యదర్శులు స్పష్టం చేశారు. కమలాపురం ఘటనకు బాధ్యులైన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా, మండల స్థాయి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.
గ్రామస్థాయిలో ప్రజాస్వామ్య వ్యవస్థకు సర్పంచులే కీలకమని, వారిని విస్మరించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. సర్పంచుల గౌరవానికి భంగం కలిగితే సంఘం తరపున ఐక్యంగా స్పందిస్తామని హెచ్చరించారు.మొత్తంగా నూతన కమిటీ ఎన్నికతో ములకలపల్లి మండలంలో సర్పంచుల సంఘం మరింత క్రియాశీలకంగా వ్యవహరించేందుకు సిద్ధమైంది. గ్రామాల అభివృద్ధితో పాటు సర్పంచుల గౌరవం, హక్కుల పరిరక్షణే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతామని నూతన కార్యవర్గం స్పష్టం చేసింది.

కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయం

- రాజంపేట టీడీపీ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట (కాకతీయ ప్రతినిధి) నవంబర్ 2 : గ్రామాలు మరియు మండలాల సమగ్ర అభివృద్ధి కేవలం ఎన్డీఏ కూటమితోనే సాధ్యమని, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు. రాజంపేట మండలం పులపత్తూరు గ్రామపంచాయతీ పరిధిలో ఆయన సోమవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో కూటమి తరపున రాజంపేట మండల జడ్పీటీసీ అభ్యర్థి పోలి సుబ్బారెడ్డి, పులపత్తూరు ఎంపీటీసీ అభ్యర్థి శ్రీమతి కలికెట్టి సౌజన్యలను గెలిపించాలని కోరుతూ చమర్తి జగన్ మోహన్ రాజు ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామ స్థాయిలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి, మండల సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం ప్రజల్లో ఉండే అభ్యర్థులనే ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని గుర్తుచేశారు. పోలి సుబ్బారెడ్డికి, కలికెట్టి సౌజన్యకు



ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటు వేసి నిండు మనస్సుతో ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

కూటమిఅభ్యర్థులను గెలిపించండి

నందలూరు(కాకతీయ ప్రతినిధి) నవంబర్ 2 : మండలంలోని కూటమి ప్రభుత్వంటిడిపి,జనసేన, బిజెపి, కూటమి అభ్యర్థులనుగెలిపించాలని కూటమిఅభ్యర్థులు పత్రికాముఖంగా తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ



పథకాలు, ఉచిత బియ్యం, రైతులకు భరోసా, సోలార్ సబ్సిడీ కనెక్షన్లు,రాష్ట్రప్రభుత్వపథకాలు 1న తేదీకి అంతా ఎన్టీఆర్ భరోసా పెన్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, విద్యార్థినీ



విద్యార్థులకు ఫీజు నువ్వు రాయితీలు పంపిణీ,మారుమూలగ్రామాలలో సైతం సామాన్యునికి అర్థమయ్యేలా కూటమి ప్రభుత్వం గ్రామాలలో తిరిగి పథకాల గురించి వివరిస్తూ మోడీ సందేశాన్ని సామాన్య కార్యకర్త కూడా అర్థమయ్యే రీతిలో వివరించారు, కూటమి ప్రభుత్వంబలోపేతానికి కృషిచేసి కూటమి ప్రతి అభ్యర్థిని గెలిపించాలని ఈ సందర్భంగాకూటమి నాయకులు బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, టిడిపి రాజంపేట ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు, శ్రీశైలం దేవస్థానం చైర్మన్ పోతుకుంట రమేష్ నాయుడు, జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త యల్లటూరుశ్రీనివాసరాజు, బిజెపిజిల్లాపార్లమెంట్ నాయకుడు సాయి లోకేష్ బిజెపి రాష్ట్ర మోర్చా నాయకుడు హిమగిరి యాదవ్, కోరారు.

నాగిరెడ్డిపల్లి-2 లో ఎంపీటీసీగా ఆర్ముగం విశ్వనాథ్‌ను గెలిపించండి

నందలూరు (కాకతీయ ప్రతినిధి) నవంబర్ 2: మండలంలోనినాగిరెడ్డిపల్లె-2ఎంపీటీసీ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆర్ముగం విశ్వనాథ్ కు తమ అమూల్యమైన ఓటువేసిగెలిపించవలసిందిగా ఆయన కోరుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అనేక సేవా కార్యక్రమాలలో పాల్గొని నిత్యం ప్రజలకుఅందుబాటులో ఉండేనన్ను మనస్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ ఓటు మీద స్వస్తిక్ గాలి బుడగ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారనిమనస్ఫూర్తిగా కోరుకుంటున్నానుమీ అందరికీ నేను ఎల్లవేళలామీఅందుబాటులో ఉంటానని దయవుంచి మీ అందరి ఆశీర్వాదంతో నా గాలి బుడగ 5 వ గుర్తుపైన గాలి బుడగకు ఓటు వేసిగెలిపిస్తారనినాగిరెడ్డిపల్లె ప్రజలందరూ దయవుంచి ప్రతి ఒక్కరూ ఓటు వేస్తారని ఆశిస్తూ మీ ఆర్ముగన్ విశ్వనాథ్.




బ్రిక్స్ సస్టెనబుల్ లైఫ్‌స్టైల్ వీక్ వారోత్సవాలు...



రాజంపేట (కాకతీయ ప్రతినిధి నవంబర్ 2: ఆంధ్రప్రదేశ్ లోని అన్ని మేనేజ్‌మెంట్ పాఠశాల లు మరియు జూనియర్ ఎయిడెడ్,ప్రైవేట్ కళాశాలల్లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకుబ్రిక్స్ సస్టెనబుల్ లైఫ్‌స్టైల్ వీక్ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు కే.భారతి తెలిపారు.సోమవారం రాజంపేట మండలం కొత్త బోయినపల్లి పి యం.శ్రీ ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన కార్యక్రమంలో వారం రోజులపాటు ఆరోగ్యకర మైన జీవన శైలిని అవలంబించడం,విద్యుత్ పొదుపు, నీటి పొదుపు,స్థిర మైన ఆహార వ్యవస్థలు, ప్లాస్టిక్ నిషేధం,ఈ - వ్యర్థాల తగ్గింపు పై అవగా హన కార్య క్రమాలు చేపట్ట నున్నట్లు తెలిపారు.అనంతరం విద్యుత్ పొదుపు పై ప్రతిజ్ఞ చేయించి, స్విచ్-ఆఫ్ అవర్ లో భాగంగా సమయం ప్రకారం విద్యుత్ పరికరాలు ఆపడం గురించి అవగాహన, నినాదాలు, తరగతుల వారీగా విద్యుత్ పొదుపు ఛాలెంజ్, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించినారు. పాఠశాల ప్రాంగణంలో వివిధ మొక్కలను నాటారు.ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజయ్య,అమరావతి, డి.శ్రీనివాసులు ఆచారి, యం.సాయినాథ్, ప్రశాంత్,రామాంజనేయులు,సి.ఆర్.పి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అందరూ అప్రమత్తంగా ఉండాలి : సబ్ కలెక్టర్ భావన



రాజంపేట (కాకతీయ ప్రతినిధి) నవంబర్ 2: రాజంపేట డివిజన్లోని ప్రజలందరూ మురసు తుఫాను నుంచి జాగ్రత్త గా ఉండేందుకు అప్రమత్తంగా ఉండాలని రాజంపేట సబ్ కలెక్టర్ భావన తెలిపారు. రాజంపేట డివిజన్ పరిధిలోని మురసు తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సంబంధిత మండల స్థాయి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించేందుకు, వర్షాల వల్ల సంభవించే నష్టాల వివరాలను సేకరించేందుకు, అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చర్యలు చేపట్టేందుకు రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో 24 గంటల పాటు పనిచేసే ప్రత్యేక కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేశారు. రాజంపేట డివిజన్ పరిధిలో భారీ వర్షాలు, వరదలు, రహదారులు దెబ్బతినడం, చెరువులకు గండ్లు పడటం, ఇళ్లు దెబ్బతినడం లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ : 9441344273 కు వెంటనే సమాచారం అందించాలని కోరారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, అవసరమైన ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ, అధికార యంత్రాంగానికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తాసిల్దార్ ఎం.సుజాత.ఎంపీడీవో కేఆర్ఎం ప్రసాద్.





నందలూరు (కాకతీయ ప్రతినిధి)నవంబర్ 2: రానున్నమూడు రోజులు పాటు భారీ వర్షాలు కురిసేఅవకాశంఉన్నందున ప్రజలు అప్రమత్తంగాఉండాలని,మత్స్యకారులు చెరువులు, కుంటలు, కాలువలు, పరిసరాల్లో చేపలకు వెళ్ళరాదని, లోతట్టు ప్రాంతాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి తగినజాగ్రత్తలుతీసుకోవాలని, చెయ్యేరు నదీ పరివాహక ప్రాంత ప్రజలు పశువుల కాపరులు, గొర్ల కాపర్లు, నదితీరంవైపువెళ్ళరాదని, కరెంట్ పోళ్లు ,ట్రాన్స్ ఫార్మర్లు,కూలిపోవడానికి సిద్ధంగా గోడలు వగైరాల వరకుపిల్లలను పంపరాదనితెలియజేశారు. నదీప్రాంతకవైనా అత్యవసరపరిస్థితులు ఏర్పడినప్పుడు 701 301 4977 నందుసంప్రదించవలసిందిగా తాసిల్దార్ ఎం సుజాత ఎంపీడీవో కేఆర్ ఎం ప్రసాద్ తెలియజేశారు.

వేగంగావచ్చికారును ఢీకొన్న టిప్పర్

నందలూరు(కాకతీయ ప్రతినిధి) నవంబర్ 2 :కడప చెన్నై జాతీయ రహదారిలోనందలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ వద్ద ఆదివారం మధ్యాహ్నం కారు టిప్పర్ ఢీకొన్నాయి. స్థానికుల వివరాల మేరకు కడప నుంచి రాజంపేటకు వెళ్తున్న ఏపీ 39ఎన్ఆర్ 8726 కారువ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్ వద్ద ఢీ కొనడం జరిగింది. ఈ క్రమంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఏపీ 39 డబ్ల్యూ డి 6915 టిప్పర్ కారును ఢీ కొట్టింది కారువెనుకభాగందెబ్బతింది. అయితేప్రమాదంలోఎవరికిగాయాలుకాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తాసిల్దార్ ఎం.సుజాత.ఎంపీడీవో కేఆర్ఎం ప్రసాద్

నందలూరు (కాకతీయ ప్రతినిధి)నవంబర్ 2 : రానున్నమూడురోజులు పాటు భారీ వర్షాలు కురిసేఅవకాశంఉన్నందునప్రజలుఅప్రమత్తంగాఉండాలని,మత్స్యకారులు చెరువులు, కుంటలు, కాలువలు, పరిసరాల్లో చేపలకు వెళ్ళరాదని, లోతట్టు ప్రాంతాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండి తగినజాగ్రత్తలుతీసుకోవాలని, చెయ్యేరు నదీ పరివాహక ప్రాంత ప్రజలు పశువుల కాపరులు, గొర్ల కాపర్లు, నదితీరంవైపువెళ్ళరాదని, కరెంట్ పోళ్లు ,ట్రాన్స్ ఫార్మర్లు,కూలిపోవడానికి సిద్ధంగా గోడలు వగైరాల వరకుపిల్లలను పంపరాదనితెలియజేశారు. నదీప్రాంతకవైనా అత్యవసరపరిస్థితులు ఏర్పడినప్పుడు 701 301 4977 నందుసంప్రదించవలసిందిగా తాసిల్దార్ ఎం సుజాత ఎంపీడీవో కేఆర్ ఎం ప్రసాద్ తెలియజేశారు.

కావలి రూరల్ మండలంలో వైసీపీకి భారీ షాక్: టీడీపీ తీర్థం పుచ్చుకున్న 20 కుటుంబాలు..!

కావలి (కాకతీయ): కావలి నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కావలి రూరల్ మండలం పెద్దపట్టపుపాలెం పంచాయతీకి చెందిన 20 వైసిపి కుటుంబాలు ఆ పార్టీకి స్వస్తి చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరాయి. ?ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక



కార్యక్రమంలో కావలి నియోజకవర్గ శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఎమ్మెల్యే కామ కృష్ణారెడ్డి గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే తాము టీడీపీలో చేరినట్లు చేరిన కుటుంబాలు తెలిపాయి. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి నాయకత్వంలో పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాకతీయ గోదావరితీరమ్
7
3 మంగళవారం
నవంబరు
2026

కాలువలు, డ్రైన్లలో అడ్డంకుల తొలగింపు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

- తుపాను నష్టాలపై ప్రాథమిక అంచనా నివేదికను మూడు రోజుల్లో సమర్పించాలి

- క్షేత్రస్థాయి పరిశీలనలో నీటి వినియోగదారుల సంఘాల భాగస్వామ్యం తప్పనిసరి

- జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్

అమలాపురం (కాకతీయ జిల్లా ప్రతినిధి)

తుపాను, ఈదురు గాలుల ప్రభావంతో జిల్లాలోని ప్రధాన కాలువలు, డ్రైన్లలో పడిపోయిన చెట్లు, కొమ్మలు, పేరుకుపోయిన పూడిక, ఇతర వ్యర్థాలను యుద్ధప్రాతిపదికన తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా. ఆర్. మహేష్ కుమార్ ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం గోదావరి భవన్ లో ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులతో రాబోయే 15 నుంచి 20 రోజుల్లో కాలువలు, డ్రైన్లలో శుభ్రత పనులను పూర్తిస్థాయిలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన పనుల పురోగతి, తుపాను కారణంగా కాలువలు, డ్రైన్లు, హెడ్‌వర్క్స్‌కు జరిగిన నష్టాలు, చేపట్టాల్సిన మరమ్మతులు, పునరుద్ధరణ చర్యలపై సూపరింటెండింగ్ ఇంజనీర్లు (ఎస్.ఈ.), ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు (ఈ.ఈ.), డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తుపాను ప్రభావంతో కాలువలు, డ్రైన్లలో పడిపోయిన చెట్లు, పెద్ద కొమ్మలు, ఇతర వ్యర్థాల కారణంగా నీటి ప్రవాహానికి అంతరాయం కలిగే అవకాశం ఉందని, ముఖ్యంగా వ్యవసాయ అవసరాలకు సాగునీరు, మురుగునీటి పారుదలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. కాలువలు, డ్రైన్ల శుభ్రత పనులను కేవలం తాత్కాలిక చర్యలుగా కాకుండా పక్కా కార్యాచరణ ప్రణాళికతో పూర్తి చేయాలని ఆదేశించారు.

కాలువలు, డ్రైన్ల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక:


జిల్లాలోని ప్రతి ప్రధాన కాలువ, ఉపకాలువ, డ్రైన్ల వారీగా ఎక్కడెక్కడ అడ్డంకులు ఏర్పడ్డాయి, ఎంత మేరకు పూడిక పేరుకుపోయింది, ఎన్ని చెట్లు, కొమ్మలు తొలగించాల్సి ఉంది అనే వివరాలను చైనేజ్ ప్రకారం ఖచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ప్రాంతంలో చేపట్టాల్సిన పనులు, అవసరమైన యంత్రాలు, సిబ్బంది, పనుల పురోగతికి సంబంధించి స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలన్నారు.రాబోయే 15 నుంచి 20 రోజుల్లో అన్ని కాలువలు, డ్రైన్లలో పూడిక, చెట్లు, వ్యర్థాల తొలగింపు పనులు పూర్తి చేసేలా వారాల వారీ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. నిర్దేశించిన గడువులో పనులు పూర్తి చేసే బాధ్యత సంబంధిత ఇంజనీరింగ్ అధికారులదేనని స్పష్టం చేశారు.

తొలగించిన వ్యర్థాలను తిరిగి కాలువల్లో వేయకుండా చర్యలు:

కాలువలు, డ్రైన్ల నుంచి తొలగించిన చెట్లు, కొమ్మలు, పూడిక, ఇతర వ్యర్థాలను రోడ్లపై లేదా కాలువలు, డ్రైన్ల పక్కనే పేరుకుపోయేలా వదిలివేయకూడదని కలెక్టర్ ఆదేశించారు. అలా చేయడం వల్ల తిరిగి వర్షాలు కురిసినప్పుడు వ్యర్థాలు కాలువల్లోకి చేరి నీటి ప్రవాహానికి ఆటంకం కలిగించే ప్రమాదం ఉందన్నారు. సంబంధిత ఇతర శాఖలతో సమన్వయం చేసుకొని తొలగించిన వ్యర్థాలను నిర్ణీత ప్రదేశాలకు తరలించి శాశ్వతంగా తొలగించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.

తుపాను నష్టాలపై మూడు రోజుల్లో నివేదిక:

తుపాను ప్రభావంతో ఇరిగేషన్ శాఖ పరిధిలోని హెడ్‌వర్క్స్, కాలువలు, డ్రైన్లు, వాటికి



అనుసంధానంగా ఉన్న నిర్మాణాలు (స్ట్రక్చర్స్) ఏమైనా దెబ్బతిన్నాయా అనే అంశంపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. దెబ్బతిన్న నిర్మాణాల వివరాలు, నష్టం తీవ్రత, చేపట్టాల్సిన మరమ్మతులు, పునరుద్ధరణ పనులకు అవసరమైన అంచనాలతో కూడిన ప్రాథమిక నష్టం నివేదికను రాబోయే మూడు రోజుల్లో సమర్పించాలని స్పష్టం చేశారు.

నీటి వినియోగదారుల సంఘాల భాగస్వామ్యం తప్పనిసరి:

క్షేత్రస్థాయిలో కాలువలు, డ్రైన్లలో పూడిక, అడ్డంకులు, తుపాను నష్టాలను అంచనా వేసే సమయంలో నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, సభ్యులను తప్పనిసరిగా భాగస్వాములను చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. స్థానిక పరిస్థితులపై రైతులకు, నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధులకు పూర్తి అవగాహన ఉంటుందని, వారి భాగస్వామ్యంతో నష్టాల అంచనా మరింత పారదర్శకంగా, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉంటుందని పేర్కొన్నారు.

ప్రతి క్షేత్రస్థాయి పరిశీలనలో సంబంధిత నీటి వినియోగదారుల సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోవడంతో పాటు, వారు పరిశీలించిన వివరాలపై సంతకాలు కూడా పొందాలని ఆదేశించారు. నీటి సంఘాల భాగస్వామ్యం లేకుండా ఏకపక్షంగా నివేదికలు రూపొందించకూడదని స్పష్టం చేశారు.

నివేదికలపై ఈ నెల 7న మరోసారి సమీక్ష:


అధికారులు నిర్దేశించిన గడువులోగా క్షేత్రస్థాయి పరిశీలనలు పూర్తి చేసి, నష్టం అంచనాలు, శుభ్రత పనుల పురోగతి, తదుపరి చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అధికారులు సమర్పించే నివేదికల ఆధారంగా ఈ నెల 7వ తేదీన మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించి, తదుపరి కార్యాచరణను నిర్ణయిస్తామని వెల్లడించారు.

జిల్లాలో సాగునీటి సరఫరా, మురుగునీటి పారుదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే. వెంకటేశ్వరావు, డ్రైనేజీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. వి. కిషోర్, అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఖతార్ దేశంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఇద్దరు మహిళలను సురక్షితంగా స్వదేశానికి రప్పించిన మైగ్రేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్





అమలాపురం, (కాకతీయ జిల్లా ప్రతినిధి) :

విదేశాలకు ఉపాధి కోసం వెళ్లి వివిధ కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న భారతీయ మహిళలకు అండగా నిలుస్తూ, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ డాక్టర్ మహేష్ కుమార్ రావిరాల, ఐఏఎస్ గారి ఆదేశాల మేరకు అమలాపురం కలెక్టరేట్‌లోని మైగ్రేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్ మరో ఇద్దరు మహిళలను సురక్షితంగా భారతదేశానికి రప్పించేందుకు కృషి చేసింది.

వివరాల్లోకి వెళితే, పశ్చిమగోదావరి జిల్లా ఐ. భీమవరం గ్రామానికి చెందిన తాటిపాక హవీల కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఉపాధి నిమిత్తం ఖతార్ దేశానికి వెళ్లారు. అయితే అమె ఖతార్‌కు వెళ్లి రెండు సంవత్సరాలు పూర్తయినప్పటికీ, తిరిగి స్వదేశానికి పంపకుండా అక్కడ ఇబ్బందులకు గురిచేస్తున్నారని అమె సోదరుడు మైగ్రేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.

అదేవిధంగా, ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం పెద్ద ఎల్లమిల్లి గ్రామానికి చెందిన కోలుకుల నిర్మలకుమారి భర్త మరణించడంతో కుటుంబ పోషణ భారం ఆమెపై పడింది. కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఉపాధి కోసం ఖతార్ దేశానికి వెళ్లారు. అయితే అక్కడికి వెళ్లి రెండు సంవత్సరాలు గడిచినప్పటికీ ఆమెను స్వదేశానికి పంపకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె కుటుంబ సభ్యులు మైగ్రేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్‌కు ఫిర్యాదు చేశారు.

ఈ రెండు ఫిర్యాదులపై స్పందించిన మైగ్రేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్ అధికారులు, ఖతార్‌లోని భారత రాయబార కార్యాలయం (Indian Embassy, Qatar) మరియు ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు సొసైటీ (APNRTS) అధికారులకు ఈ విషయాన్ని ఈ-మెయిల్స్ ద్వారా తెలియజేశారు. బాధిత మహిళల పరిస్థితిని వివరించి, వారిని సురక్షితంగా స్వదేశానికి పంపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

మైగ్రేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్ చేసిన సమన్వయ ప్రయత్నాలకు స్పందించిన భారత రాయబార కార్యాలయం అధికారులు జోక్యం చేసుకుని, అవసరమైన చర్యలు చేపట్టడంతో తాటిపాక హవీల మరియు కోలుకుల నిర్మలకుమారిలు సురక్షితంగా భారతదేశానికి తిరిగి చేరుకున్నట్లు మైగ్రేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్ సమన్వయకర్త గోళ్ల రమేష్ తెలిపారు

ఈ సందర్భంగా మైగ్రేషన్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారివీర్ల సుబ్బారావు మాట్లాడుతూ, విదేశాలకు ఉపాధి కోసం వెళ్లే వారు చట్టబద్ధమైన మార్గాలను అనుసరించాలని, విదేశాల్లో ఏవైనా సమస్యలు ఎదురైతే భయపడకుండా సంబంధిత అధికారులను లేదా మైగ్రేషన్ మేనేజ్‌మెంట్ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు. విదేశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రవాస భారతీయులకు సహాయం అందించడంలో జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోడ్ కానిస్టేబుల్ కడియాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాప్తాడు సాహస బాలికలు గోపిక,లక్ష్మీని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణ

- అధైరపడవద్దండి అండగా మేము ఉంటాం



పెనుకొండ కాకతీయ ప్రతినిధి నవంబర్ 2 : అనంతపురం రూరల్ మండల పరిధిలోని రాప్తాడు జడ్పీహెచ్ఎన్ పాఠశాలలో ఇటీవల చోటుచేసుకున్న దారుణ ఘటనలో తీవ్రంగా గాయపడిన విద్యార్థినులు గోపిక,లక్ష్మి త్వరగా కోలుకోవాలని బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది బీసీవీ శివరామకృష్ణ



ఆకాంక్షించారు.పాఠశాలలో చదువుతున్న గోపికపై ఆమె సమీప బంధువైన హేమంత్ అనే వ్యక్తి దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన ఆమెను మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ దాడి సమయంలో తన స్నేహితురాలు గోపికను రక్షించేందుకు ప్రాణాలకు తెగించి ధైర్యసాహసాలు ప్రదర్శించిన లక్ష్మి కూడా తీవ్రంగా గాయపడి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.ఈ విషయం తెలుసుకున్న బీసీవీ శివరామకృష్ణ ఆసుపత్రికి వెళ్లి లక్ష్మిని పరామర్శించారు.ఆమె ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని,ధైర్యం చెప్పారు. తన స్నేహితురాలిని రక్షించేందుకు లక్ష్మి చూపిన తెగువ,మానవత్వం, సాహసాన్ని అభినందిస్తూ బహుజన చైతన్య వేదిక తరపున ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించారు.ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ,ఈ దారుణ ఘటనకు కారణమైన నిందితుడిని పోలీసులు పట్టుకోవడాన్ని అభినందించారు.అయితే ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా పాఠశాలల్లో విద్యార్థినుల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తన స్నేహితురాలిని కాపాడేందుకు లక్ష్మి చూపిన ధైర్యం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం విద్యార్థినులు భయాందోళనల మధ్య చదువుకునే పరిస్థితి ఉండకూడదు.పాఠశాలలు విద్యార్థులకు భద్రత కల్పించే కేంద్రాలుగా ఉండాలి ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం, విద్యాశాఖ సమన్వయంతో కఠినమైన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలి"అని శివరామకృష్ణ కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక బృంద సభ్యులు రామాంజనేయులు, కదిరప్ప, పెనుకొండ ఆండ్రస్,చల్లపల్లి తిప్పన్న తదితరులు పాల్గొన్నారు.

నేత్ర దానంతో రెండు కుటుంబాల్లో వెలుగులు నింపిన నేత్ర దాత



ధర్మవరం(కాకతీయ టౌన్ ప్రతినిధి) నవంబర్ 2 : పట్టణంలోని దుర్గ నగర్ చెందిన బత్తిని పెద్ద నరసింహులు భార్య బత్తిని అక్కమ్మ వయసు 68 అనారోగ్యం వలన మరణించగా యువర్స్ ఫౌండేషన్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వారి అంగీకారం మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డి వై కుళ్లాయప్ప కంటి రేట్రావైల్ వారి టెక్నీషియన్ రాఘవేంద్ర సహకారంతో కంటి కార్నియా సేకరించడం జరిగింది . నేత్రదానానికి సహకరించిన దాత కుమారులు బత్తిని శ్రీనివాసులు, బాల నరసింహులు గార్లకు యువర్స్ ఫౌండేషన్ వారు కృతజ్ఞతలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో యువర్స్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ శీలా నాగేంద్ర, సభ్యులు కేతా లోకేష్,వాసు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో సేవ్ ఎలక్ట్రిసిటీ అంశంపై బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు - 2026





అనంతపురం (కాకతీయ ఉమ్మడి జిల్లా ప్రతినిధి) నవంబర్ 02 : ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల (ఏ), అనంతపురంలోని ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు, మిషన్ లైఫ్ (పర్యావరణ పరిరక్షణకు జీవనశైలి) కార్యక్రమంలో భాగంగా"శక్తిని ఆదా చేయండి"(సేవ్ ఎలక్ట్రిసిటీ)"అనే అంశంపై బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు (బి.ఎస్.ఎల్.డబ్ల్యూ -2026) రెండో రోజు కార్యక్రమాలను 2 నవంబర్ 2026న విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, సిబ్బందిలో శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు డెస్క్ యోగా నిర్వహించారు. అదేవిధంగా, విద్యుత్ సంరక్షణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యుత్‌ను ఆదా చేయడం, అనవసర విద్యుత్ వినియోగాన్ని నివారించడం, దైనందిన జీవితంలో శక్తి - సమర్థవంతమైన పద్ధతులను అవలంబించడం వంటి అంశాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, ఎన్.సీ.సీ క్యాడెట్లు, విద్యార్థులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నత విద్యా కమిషనర్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. నవంబర్ 1 నుంచి 7వ తేదీ వరకు కొనసాగనున్న వారాంతపు ప్రచార కార్యక్రమంలో భాగంగా, నిర్దేశిత అంశాలపై వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు కళాశాల కట్టుబడి ఉంది. కళాశాల ప్రిన్సిపాల్ డా.పి. పద్మశ్రీ, ఈ ప్రచార కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, ఎన్.సీ.సీ క్యాడెట్లు, అధ్యాపకులు, విద్యార్థుల కృషిని అభినందించారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహనను బాధ్యతాయుతమైన జీవనశైలి ఆచరణల్లోకి మార్చాల్సిన అవసరాన్ని ఆమె నొక్కిచెప్పారు. విద్యార్థుల్లో పర్యావరణ అవగాహనను పెంపొందించి, వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా, గ్రహీత ప్రజలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు పునరుద్ఘాటించాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు డా. గోపాల్ నాయక్, డా. సుగప్ప, శ్రీనివాసులు, డా. బి. నాగభూషణ్, అధ్యాపకులు డా. శ్రీదేవి, శ్రీమతి నాగజ్యోతిర్మయి, శేఖర్, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు, ఎన్.సీ.సీ క్యాడెట్లు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న కూటమి బలపరిచిన అభ్యర్థులు





దుగ్గిరాల, కాకతీయ రిపోర్టర్. అక్టోబర్ 2 మండల గ్రామాల్లో. కూటమి బలపరిచిన నాయకులు. ప్రచారంలో దూసుకుపోతున్నారు . మండలంలోని కేఆర్ కొండూరు ,రేవేంద్రపా,డు వీర్లపాలెం పెనుమూలి, ఈమని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. రేవేంద్రపాడు గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి తో పాటు తెలుగు మహిళ నాయకులు పాల్గొని జడ్పీటిసి అభ్యర్థి తాళ్ల అశోక్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు .మండలంలోని 16 ఎంపీటీసీ స్థానాల్లో.కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు.



నియోజకవర్గం నాయకులు పాల్గొని. ఇంటింటికి.వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేస్తూ జోరుగా ప్రచారం. నిర్వహించారు . ప్రచారంలో టిటిడి బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకి దేవి ,రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్. నందం అబద్దయ్య అధికార ప్రతినిధి ఆకుల జై సత్య రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రాజెక్ట ఆరుద్ర భూలక్ష్మి దుర్గ మల్లేశ్వరి, వైష్ణవి ,అపర్ణ , కేసం నేని శ్రీ అనిత కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు...



8
3 మంగళవారం
నవంబరు
2026
అనంతపురం

కాకతీయ
అనంతపురం - శ్రీ సత్యసాయి

బ్యాలెట్ పేపర్లను పరిశీలించిన ఆర్డిఓ రామ భూపాల్ రెడ్డి

ధర్మవరం(కాకతీయ టౌన్ ప్రతినిధి) నవంబర్ 2 : పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో నవంబర్ 5వ తేదీన నిర్వహించబడే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు ఎన్నికల సంఘం ద్వారా వచ్చిన ఓటుకు సంబంధించిన బ్యాలెట్ పేపర్లు, తదితర వాటిని ఆర్డిఓ రామ భూపాల్ రెడ్డి, డిడిఓ శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకటేశు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చిన బ్యాలెట్ పేపర్లలో డ్యామేజ్ ఉన్న వాటిని తొలగించాలని తెలిపారు. మొత్తం 8 టేబుల్స్ లో ఒక సూపర్వైజర్ తో పాటు ఈ పరిశీలన కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లు లేకుండా ఎన్నికల కార్యక్రమం సజావుగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో నబి, కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



జై జగన్ నినాదాలతో హోరెత్తిన కేఎన్ పల్లి గ్రామం

- కేఎన్ పల్లిలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ



గుడిబండ, నవంబర్ 2 (కాకతీయ ప్రతినిధి): గుడిబండ మండలం కేఎన్ పల్లి గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభ జై జగన్ నినాదాలతో హోరెత్తింది. ఎంపీటీసీ అభ్యర్థి ఎం. రాజు, జడ్పీటీసీ అభ్యర్థి అశ్వత్ సతీమణి భాగ్యమ్మకు మద్దతుగా నిర్వహించిన ఈ సభలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, మాజీ సర్పంచ్ గుడిబండ జి.వి. కరుణాకర్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకుడు బీహెచ్ రాయుడు, కేఎన్ పల్లి మాజీ సర్పంచ్ నాగభూషణ్ తదితరులు హాజరయ్యారు.



ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలు, రైతులు, విద్యార్థులు, పేద ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేశారని కొనియాడారు. కరోనా కష్టకాలంలోనూ సంక్షేమ పథకాలను కొనసాగించి, ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత జగన్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. రైతులకు, మహిళా సంఘాలకు ఇచ్చిన మాట ప్రకారం ఆర్థిక సహాయం అందించారని తెలిపారు.

ప్రస్తుత చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని నాయకులు విమర్శించారు. ముఖ్యంగా వాలంటీర్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, వాలంటీర్లకు రూ.5 వేల నుంచి రూ.10 వేలకు గౌరవ వేతనం పెంచుతామని హామీ ఇచ్చి అమలు చేయలేదని బీహెచ్ రాయుడు విమర్శించారు. ఎన్నికల ముందు ఒకలా, అధికారంలోకి వచ్చిన తర్వాత మరోలా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా కేఎన్ పల్లి గ్రామానికి చెందిన మహిళలు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పెన్షన్లు, మహిళా సంక్షేమ పథకాల ద్వారా తమ కుటుంబాలకు ఎంతో మేలు జరిగిందని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను నిరాశకు గురిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని నాయకులు ఓటర్లను కోరారు. గ్రామగ్రామాన వైఎస్సార్‌సీపీ జెండా ఎగరాలని కార్యకర్తలు, మహిళలు నినాదాలు చేశారు.

ముదిగుబ్బలో మంత్రి సత్యకుమార్ యాదవ్ భారీ రోడ్ షో!

- జెడ్పీటీసీ అభ్యర్థి గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం

- మంత్రి రాకతో కిక్కిరిసిన బస్టాండ్ కూడలి.. భారీగా తరలివచ్చిన కూటమి శ్రేణులు

ముదిగుబ్బ, (కాకతీయ ప్రతినిధి)నవంబర్ 2 : శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండల కేంద్రంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ సోమవారం భారీ రోడ్ షో



నిర్వహించారు. ముదిగుబ్బ మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి గొడ్డుమర్రి ఆదినారాయణ యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేశారు.మంత్రి సత్యకుమార్ యాదవ్ ముదిగుబ్బకు చేరుకోవడంతో కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో ముదిగుబ్బ ప్రధాన రహదారిలోని బస్టాండ్ కూడలి జనసందోహంతో కిక్కిరిసిపోయింది. రోడ్ షో సందర్భంగా కూటమి శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.ఈ



కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో పాటు బీకే పార్థసారథి, బాసినేని రమేష్ బాబు, ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ తుమ్మల మనోహర్ నాయుడు, ముదిగుబ్బ ఎంపీటీసీ-1 అభ్యర్థి తుమ్మల నాయుడు, అన్నమనేని చరణ్, టీడీపీ సీనియర్ నాయకులు అన్నమనేని ప్రభాకర్ చౌదరి, టీడీపీ మండల క్లస్టర్-3 ఇన్‌చార్జి, రాష్ట్ర యాదవ సంఘం కార్యదర్శి చినగాని నరసింహ యాదవ్, మలకవేముల టీడీపీ గ్రామ కార్యదర్శి బండి మల్లికార్జున తదితర నాయకులు పాల్గొన్నారు.కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో ముదిగుబ్బలో ఎన్నికల ప్రచార సందడి నెలకొంది.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అభివృద్ధికి పట్టం కట్టండి

- పరిగి మండలంలో జోరుగా రోడ్‌షో నిర్వహించిన మంత్రి సవిత





పెనుకొండ /పరిగి కాకతీయ ప్రతినిధి నవంబర్ 2 : వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని,కనీన మౌలిక వసతులు కల్పించడంలో కూడా గత వైయస్సార్సీపి,ప్రభుత్వం విఫలమైందని బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత విమర్శించారు. అభివృద్ధి,సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని,స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. సోమవారం పరిగి మండలంలోని మోదా పంచాయతీ, శ్రీరంగరాజుపల్లి,పరిగి మండల కేంద్రం శిరేకోళం, ధనాపురం,నరసాపురం పైడేటి తదితర గ్రామాలఈ సందర్భంగా





వెనుకబడిన పరిగి ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తోందన్నారు.గ్రామాల్లో రహదారులు,తాగునీటి సమస్యలు పరిష్కారం కావాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిగి మండల వ్యాప్తంగా ఇప్పటికే సుమారు 80 శాతం అభివృద్ధి పనులను పూర్తి చేశామని మంత్రి తెలిపారు. మారుమూల గ్రామాల్లో సైతం సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశామన్నారు. మిగిలిన పనులను కూడా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయిన అనంతరం వేగవంతంగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో గ్రామాల్లో కనీసం మట్టెడు కూడా వేయలేదని, అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం

కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు మంత్రికి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా జడ్పీటీసీ అభ్యర్థి శానకోట వెంకటేష్‌తో పాటు ఎంపీటీసీ అభ్యర్థులు హొన్నంపల్లి నుంచి రాజగోపాల్,కోడిగినహళ్లి-1 నుంచి ఆనందకుమార్, కోడిగినహళ్లి-2 నుంచి చంద్రశేఖర్ (బీజేపీ), కోడిగినహళ్లి-3 నుంచి ఎం. ఆదినారాయణ,మోదా-1 నుంచి గీత కె.మోదా-2 నుంచి అన్నపూర్ణ, మోదా-3 నుంచి శాంతమ్మ, నరసాపురం నుంచి తిరుమలేష్,పరిగి-1 నుంచి పి. శ్రీనివాసులు,పరిగి-2 నుంచి సురేష్ (జనసేన), శ్రీరంగరాజుపల్లి-1 నుంచి శోభ ,శ్రీరంగరాజుపల్లి 2 నుంచి నంజమ్మ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మంత్రి ప్రజలను అభ్యర్థించారు.

రోడ్‌షోలో మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ,పారిశ్రామిక రంగాలను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. చేశారని విమర్శించారు. వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అధోగతి పాలవగా,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగం పుంజుకున్నాయని పేర్కొన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి జడ్పీటీసీ,ఎంపీటీసీ అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాల్లో మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని మంత్రి సవిత అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి,గ్రామాల సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.కూటమి అభ్యర్థులందరినీ అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ పరిగి మండల కన్వీనర్ గోవిందరెడ్డి,మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ,బీచి గానిపల్లి మాజీ సర్పంచ్ బాలాజీ,మారుతి నాయకులు కూటమి జెడ్పిటిసి ఎంపిటిసి అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

పోతుకుంట, రావులచెరువులో ఎన్డీఏ అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారంలో మంత్రి సత్యకుమార్ యాదవ్





ధర్మవరం(కాకతీయ టౌన్ ప్రతినిధి) నవంబర్ 2 : రూరల్ పరిధిలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో భాగంగా ధర్మవరం ఎమ్మెల్యే, మంత్రి సత్తి కుమార్ యాదవ్ పోతుకుంట, రావులచెరువు గ్రామములో తన ఎన్నికల ప్రచారాన్ని వారు కొనసాగించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెట్టాలంటే స్థానిక సంస్థల్లో కూటమికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.సైకిల్, కమలం గుర్తులపై ఓటేసి కూటమి అభ్యర్థులను గెలిపించండి అని తెలిపారు. ప్రతి గ్రామానికి రహదారి.. ప్రతి ఇంటికీ తాగునీరు.. ఇదే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని వారు స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని తెలిపారు. అభివృద్ధి మా అజెండా.. సంక్షేమం మా నిబద్ధత.. ప్రజల ఆశీర్వాదమే మా బలం అని తెలిపారు. గతంలో వైసిపి దౌర్జన్యాలు.. కబ్జాలు.. కమిషన్లు.. నేడు అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం అని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా ఓటేశారు.. వైసీపీకి ప్రజల తీర్పు అర్థమైంది అని తెలిపారు. దౌర్జన్యాల ధర్మవరం నుంచి అభివృద్ధి ధర్మవరం దిశగా.. ప్రజల ఆశీర్వాదం కోరుతున్నాం అని తెలిపారు. రౌడీయిజం, బెదిరింపులకు కూటమి ప్రభుత్వం భయపడదు అని తెలిపారు.ధర్మవరం రూరల్ మండల జడ్పీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న భీమినేని శ్వేత, పోతుకుంట ఎంపీటీసీ స్థానానికి భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తున్న అంగజాల రాజు, రావులచెరువు ఎంపీటీసీ స్థానానికి తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న బీదల ఈరాదేవిలకు మద్దతుగా మంత్రి ప్రజలను కలుసుకున్నారు. అభ్యర్థులకు కేటాయించిన సైకిల్, కమలం గుర్తులపై ఓటు వేసి తమ మద్దతు తెలియజేయాలని కోరారు. ధర్మవరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రశాంతమైన వాతావరణంలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయని తెలిపారు. ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల అనంతరం వైఎస్సార్‌సీపీ రాజకీయ పరిస్థితిపై తీవ్ర విమర్శలు చేస్తూ, ఆ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ఫలితాలపై ముందుగానే ఒక అంచనాకు వచ్చి, పులివెందులకు వెళ్లిపోయారని వ్యాఖ్యానించారు. ప్రజల తీర్పు ఎలా ఉండబోతోందో అర్థం కావడంతోనే ఆయన మొహం చాటేశారని విమర్శించారు.మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నించినట్లుగానే, ఈ నెల 5న జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ తప్పుడు ప్రచారాలు, అసత్య కథనాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని మంత్రి ఆరోపించారు. గతంలో ఏం చేశారో, భవిష్యత్తులో ఏం చేయబోతున్నారో ప్రజలకు వివరించకుండా కేవలం ఆరోపణలు, విమర్శలతోనే ప్రచారం సాగించడం సరికాదన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, తమ నిర్ణయాన్ని ఓటు ద్వారా వెల్లడిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

ధర్మవరం మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు : డి.ఎస్.పి

- కౌంటింగ్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా చర్యలపై అధికారుల పరిశీలన..

ధర్మవరం(కాకతీయ టౌన్ ప్రతినిధి) నవంబర్ 2 : జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, మంగళవారం ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు బి.ఎస్.ఆర్. బాయ్స్ హైస్కూల్‌లో నిర్వహించనున్న నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను ధర్మవరం సబ్ డివిజన్ డీఎస్పీ బి.వి జగన్నాథ రాజు, ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, ధర్మవరం వన్ టౌన్ సీఐ రెడ్డప్ప లు పరిశీలించారు.కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతర నిఘా ఏర్పాటు చేశారు.కౌంటింగ్‌కు సంబంధించిన అధికారిక సమాచారం మాత్రమే ప్రచురించాలని, ధృవీకరించని లేదా సంబంధంలేని సమాచారాన్ని ప్రచారం చేసి ప్రజల్లో అనవసర ఆందోళన కలిగించవద్దని డి.ఎస్.పి సూచించారు. తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ గారు హెచ్చరించారు.కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.





Printed, Published & Owned by Mandalapu Benarji Naddh and Printed at Raghava Printers, D.No. 28-6-390/1, MIG-90, A.P. Housing Bord Colony, Near Masque, ANANTAPUR, A.P and Published at D.No. 28-6-390/1, MIG-90, A.P. Housing Bord Colony, Near Masque, ANANTAPUR, A.P , Editor.: Mandalapu Benarji Naddh